నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
శనివారం
6-1-2024
పేజీలు8
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం

హుషారుగా మొదలైన రంజీ మ్యాచ్

- టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న బెంగాల్

2 లో





నిరుద్యోగులకు జాబ్ మేళా ఒక వరం

- ప్రతీ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలి-యువత విజయ తీరానికి చేరుకోవాలి-బీసీ సెల్ జోనల్ ఇన్చార్జ్ ధర్మాన కృష్ణ చైతన్య

నరసన్నపేట,జనవరి5,మేజర్న్యూస్:స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం లో భాగంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన ధ్యేయముగా నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 12 కంపెనీలు 632 ఉద్యోగాల నియామకాలకు ఇంటర్వ్యూలు నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై, ప్రారంభించిన బీసీ సెల్ జోనల్ ఇన్చార్జ్, యువ నాయకులు ధర్మాన కృష్ణ చైతన్య మాట్లాడుతూ వరుసగా 5 సారి నరసన్నపేటలో జాబ్ మేళా నిర్వహించిడం ఆనందదాయకమని అన్నారు.నిరుద్యోగ యువతీ యువకులకు ప్రభుత్వం నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా కార్యక్రమం ఒక వరమని,జాబ్ మేళా ను సద్వినియోగపరుచుకోవాలని రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇన్చార్జ్ నరసన్నపేట నియోజకవర్గం యువనాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. శుక్రవారం నరసన్నపేట పట్టణం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ వారు నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన చదువుకున్న ప్రతి ఒక్క యువతీ యువకులు ఉద్యోగం చేయడమే లక్ష్యంగా పెట్టుకోవాలని,అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకొని విజయతీరాలకు చేరాలని యువతకు విజ్ఞప్తి చేశారు . నరసన్నపేటలో గడిచిన ఐదేళ్లలో ఐదు మెగా జాబ్ మేళా కార్యక్రమాలు చేపట్టడం

చాలా ఆనందంగా ఉందన్నారు. ఇప్పటివరకు సుమారు 3000 మంది వరకు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. ఉద్యోగ అవకాశాలు, ఉన్న ఊర్లలో ఎప్పుడు రావని, యువతీ యువకులు కూడా కంపెనీ వారు ఎక్కడ ఉద్యోగం ఇస్తే అక్కడకు వెళ్లడానికి మిగతా 2లో

అధైర్యపడొద్దు...మీకు మేమున్నాం..

- బాధిత కుటుంబాలకు భువనేశ్వరి భరోసా
- ఒక్కో కుటుంబానికి రూ.3లక్షల ఆర్థికసాయం
- ముగిసిన ఉత్తరాంధ్ర నిజం గెలవాలి పర్యటన

విశాఖపట్నం, జనవరి 5, మేజర్న్యూస్ :పెద్దలను కోల్పోయి శోకసంద్రంలో మునిగిన కుటుంబాలకు అధైర్యపడొద్దు...మీకు మేమున్నామంటూ చంద్రబాబు

సతీమణి నారా భువనేశ్వరి భరోసా ఇచ్చారు. నిజం గెలవాలి ఉత్తరాంధ్ర పర్యటన 3వ రోజు విశాఖపట్నం, గాజువాకలో నిర్వహించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును జీర్ణించుకోలేక ఆకస్మికమరణానికి గురైన కార్యకర్తల కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించారు. నోవాటెల్ విడిది కేంద్రం నుండి ప్రారంభమైన భువనేశ్వరి మొదటగా విశాఖ సౌత్ నియోజకవర్గంలోని 47వ వార్డులో టీడీపీ కార్యకర్త జాగరపు చిన్న(47) కుటుంబాన్ని పరామర్శించారు. చిన్న 2023 అక్టోబర్ 3న గుండెపోటుతో మరణించారు. చిన్న భార్య గౌరి, కుమార్తెలు దేవి, నందిని, కుమారుడు కిరణ్ లను మిగతా 2లో

జిల్లాలో 1856 మందికి రూ 2.64 కోట్ల

ద్వైవార్షిక నగదు మంజూరు

జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

అనకాపల్లి, జనవరి 5, మేజర్ న్యూస్: ఆగస్టు-డిసెంబర్ నెలలకు సంబంధించి నవరత్నాలు-ద్వైవార్షిక నగదు మంజూరు కార్యక్రమం ద్వారా జిల్లాలో 1856 మందికి రూ.2.64 కోట్ల మేర లబ్ధి జరుగుతోందని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. వివిధ సంక్షేమ పథకాలకు అర్హత ఉండి నిర్ణీత సమయంలో దరఖాస్తు చేసుకోలేకపోవడం, బ్యాంకు ఖాతా వివరాలు సరిగా లేకపోవడం తదితర కారణాల వల్ల మిగిలిపోయిన వారికి నవరత్నాలు-ద్వై వార్షిక నగదు మంజూరు కార్యక్రమం ద్వారా లబ్ధి మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమచేసే కార్యక్రమాన్ని శుక్రవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి.. తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, ఇతర అధికారులు లబ్ధిదారులు ముఖ్యమంత్రి ప్రారంభించిన అనంతరం కలెక్టర్ రవి పట్టన్ శెట్టి ,ఎమ్మెల్యే ధర్మ శ్రీ తో కలిసి పథకాల లబ్ధిదారులకు మెగా చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో అత్యంత పారదర్శకత, జవాబుదారీతనంతో అర్హులందరికీ సంతృప్తికర స్థాయిలో పథకాలు అందించడం జరుగుతోందన్నారు. అర్హత ఉండి ఏ కారణంచేతనైనా లబ్ధి చేకూరకుండా ఉంటే వెంటనే గ్రామ, వార్డు సచివాలయాలను సంప్రదించి దరఖాస్తు చేసుకుంటే పరిశీలన చేసి ద్వై వార్షిక నగదు మంజూరు కార్యక్రమంలో లబ్ధి చేకూర్చడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమం సంవత్సరానికి రెండుసార్లు జూన్-జూలై, డిసెంబర్-జనవరి నెలలో రాష్ట్ర ప్రభుత్వం క్రమం తప్పకుండా ప్రతి ఏడాది నిర్వహిస్తుందన్నారు. వీటితో పాటు జిల్లాకు సంబంధించి 3419 మంది లబ్ధిదారులకు బియ్యం కార్డులు అందజేశారు. చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మిగతా 2లో

స్థిరమైన అభివృద్ధికి చిరునామా మాడుగుల

-రూ.10.30 కోట్లతో 8 గ్రామాల్లో అభివృద్ధి పనులను ప్రారంభించిన డిప్యూటీ సీఎం బూడి
- రూ.5.50 కోట్ల పనులకు శంకుస్థాపన

మాడుగుల,జనవరి,05 భవిష్యత్తు తరాల వారి స్వంత అవసరాలను తీర్చుకునే సామర్థ్యానికి రాజీ పడకుండా, ప్రస్తుత అవసరాలను తీర్చే విధంగా అభివృద్ధి పనులను చేపట్టామని వాటిని ప్రారంభించిన డిప్యూటీ సీఎం ముత్యాల నాయుడు అన్నారు. వడ్డాది - పాడేరు, ఆర్ అండ్ బి రోడ్డు పెట్రోల్ బంక్ నుండి తర్రా లక్ష్మీనారాయణ వారి కల్లాల వరకు వీరవల్లి, పోతనపూడి అగ్రహారం మీదుగా ?1.90 లక్షల రూపాయలతో నిర్మించిన తారు రోడ్డును

నవ రత్నాల్లో రెండు రత్నాలు వీరే..!

వారి వల్లే విశాఖలో వైసీపీ నాశనం
పార్టీ ఆశయాలు, విధానాలు ప్రజల్లోకి తీసుకెళతా
జనసేన నగర అధ్యక్షుడు వంశీకృష్ణ యాదవ్

విశాఖపట్నం, జనవరి 5, మేజర్న్యూస్ :నవరత్నాల్లో రెండు రత్నాలు విశాఖ తూర్పు లో ఉన్నాయని జనసేన నగర అధ్యక్షులు వంశీకృష్ణ యాదవ్ చెప్పారు.శుక్రవారం విశాఖ జనసేన పార్టీ నగర అధ్యక్షులు , ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ శివాజీపాలెం క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తూర్పు నియోజక వర్గంలో ఉన్న ఆ రెండు రత్నాలు మరెవరో కాదని, విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యన్నారాయణ, ఆయన ఆడిటర్ జీవీ అని ఆరోపించారు. వాళ్లిద్దరి కారణంగానే నగరంలో వైసీపీ దారుణంగా ఓడిపోనుందని జోస్యం చెప్పారు. ఇక మూడో జాతీయ రత్నం ఏయూ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రసాద రెడ్డి అని కుండ బద్దలు కొట్టారు. ఈయనకు రెండో సారి వీసీ పదవి ఇచ్చి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదన్నారు.ఈయన కారణంగా పార్టీకి ఎస్సీ, ఎస్టీ, బీసీలంతా దూరమయ్యారని చెప్పారు. సంక్రాంతి పండగ తరువాత వైసీపీ ఖాళీ చేస్తామన్నారు. వీరితో పాటు వైసీపీ లో మాజీ మంత్రి గంటా అనుచరుడు కాశీ చేరారని చెప్పారు. కాశీ గానీ, జీవీ గానీ ఎప్పుడైనా వైసీపీ జెండా మోసారా అని ప్రశ్నించారు. గంటా బినామీగా పేర్గాంచిన కాశీ ఎక్కడైనా పార్టీ ఆందోళనలకు ఎప్పుడైనా హాజరయ్యారా అని అడిగారు. కనీసం వైసీపీ ఆఫీసుకు వచ్చారా అని ప్రశ్నించారు. అలాంటి వారందరికీ పదవులు ఎలా ఇస్తున్నారని దుయ్యబట్టారు. వీరందరి వల్ల విశాఖలో బిల్డర్లు దారుణంగా ఏడ్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంవీవీ, జీ వి సెటిల్ మెంట్ సైట్లు తీసుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారన్న సంగతి అందరికీ తెలిసినా ఎవరూ ఏమీ చేయలేని పరిస్థితి ఉందని ఎన్నికల్లోనే ఆ బాధితుల విశ్వరూపం బయటపడుతుందన్నారు. రోజుల తరబడి అంగన్వాడీ, పారిశుధ్య కార్మికులు సమ్మె చేస్తుంటే ప్రభుత్వ స్పందన ఏమాత్రం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బూత్ స్థాయిమిగతా 2లో

జె ఎన్ ఫార్మసిటీ సందర్శించిన పంజాబ్ సీఎం

పరవాడ ,జనవరి 5, మేజర్ న్యూస్: విశాఖ జవాహర్లాల్ నెహ్రూ ఫార్మా సిటీ లిమిటెడ్ ను పంజాబ్ ముఖ్యమంత్రి భగవన్త మాన్ సందర్శించారు. శుక్రవారం ఫార్మసిటీకి విచ్చేసిన పంజాబ్ ముఖ్యమంత్రి కి స్థానిక ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ , శాఖ రామ్ కి ఫార్మసీటి ఎండి లాల్ కృష్ణ, ఫార్మా పరిశ్రమల ప్రతినిధులు శివరాం ప్రసాద్, జె సుబ్బారావు, వైసిఎ మిగతా 2లో

ఈపిడిసిఎల్ హెచ్‌టి వినియోగదారుల కోసం వర్చువల్ అకౌంట్ నంబర్లుఎస్ బి ఐ ద్వారా కేటాయింపు

ప్రారంభించిన సిఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి

విశాఖపట్నం, జనవరి 05, మేజర్న్యూస్:విద్యుత్ బిల్లుల చెల్లింపుల కోసం హెచ్ టి వినియోగదారుల కోసం వర్చువల్ అకౌంట్ నంబర్ల (%ఎూచీ%) కేటాయింపు ప్రక్రియ ను ఏపిఈపిడిసిఎల్ సిఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి శుక్రవారం సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎండి మాట్లాడుతూ హెచ్ టి వినియోగదారుల బిల్లు చెల్లింపు సౌలభ్యత కోసం వర్చువల్ అకౌంట్ నంబర్లను స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా ద్వారా కేటాయించామని పేర్కొన్నారు. ప్రతి ఒక్క హెచ్ టి వినియోగదారునికి వ్యక్తిగత గుర్తింపు కోసం ప్రత్యేకంగా 16-అంకెల వర్చువల్ అకౌంట్ నంబరు ను కేటాయించడం జరిగిందని తెలిపారు. వీరికి కేటాయించిన నంబర్లను వారి బ్యాంకు ఖాతాలకు అనుసంధానించుకోవడం ద్వారా బిల్లు చెల్లింపు లావాదేవీలను సులభంగా పూర్తి చేయవచ్చన్నారు. ఈ నంబరు ద్వారా విద్యుత్ బిల్లులను హెచ్ టి వినియోగదారులు ఈపిడిసిఎల్ కు నేరుగా చెల్లించే అవకాశాన్ని కల్పించామని, తద్వారా వారి ఖాతాకు తక్షణమేమిగతా 2లో

గ్రానైట్ ప్రసాద్-పాలకొండ

నియోజకవర్గం..?

భామిని, సీతంపేట మండలాల్లో ప్రచార జోరు..
ప్రసాద్ కార్యక్రమాలపై అధిష్టానం ఆరా..!

పార్వతీపురం డిసెంబర్ 5 మేజర్ న్యూస్... ఒకప్పుడు కొత్తూరు నేటి పాలకొండ నియోజకవర్గం తెలుగ ుదేశం పార్టీకి కంచుకోట. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సైతం ఏ పార్టీ గాలివీచిన కొత్తూరు నియోజకవర్గంలో తెలుగుదేశం జెండా ఎగిరేది.అంతటి చరిత్ర కలిగిన పాలకొండ నియోజ కవర్గ గత మూడు ఎన్నికల్లో టిడిపి పరాజయాన్ని మూటకట్టుకోక తప్ప లేదు. ఒకసారి కాంగ్రెస్ రెండు మార్లు వైఎస్ఆర్సిపి అధికారాన్ని కనీసం చేసుకున్నాయి. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిస్థితులు నేపథ్యంలో ప్రతి సీటు గెలుపు టిడిపికి చావో రేవో అన్న కోణంలో గతంలో వైభవాన్ని చాటి నేడు తీసుకొట్టుగా మారిన నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అధిష్టానం దృష్టి సారించింది.

సాక్షాత్తు ఆ బాధ్యతలను యువనేత పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తన భుజస్కందాలపై వేసుకో వడంతో మరింత ప్రతిష్టాత్మకంగా ఆయా నియోజకవర్గాల్లో గెలుపు అవకాశాలు మిగతా 2లో

నిర్మాణంలో 6 స్మార్ట్ టౌన్‌షిప్‌లు

-వుడా పార్కు వద్ద రూ. 220 కోట్లతో ఫైవ్ స్టార్ హొటల్
-'వైశాఖి' లో రూ.40 కోట్లతో గేమింగ్ జోన్‌స్కై సైక్లింగ్, జిప్ లైన్,
-గ్లాస్ స్కై బ్రిడ్జి వంటి అధునాతన ప్రాజెక్టులు -చీమలాపల్లిలో కన్వెన్షన్ సెంటర్
వీఎంఆర్‌డీఏ కమిషనర్ డాక్టర్ మల్లికార్జున

విశాఖపట్నం, జనవరి 5, మేజర్న్యూస్ :శర వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ మహానగరంలో మరో ఆరు స్మార్ట్ టౌన్‌షిప్‌ల నిర్మాణం వేగంగా జరుగుతోందని వీఎంఆర్‌డీఏ కమిషనర్ డాక్టర్ ఎ. మల్లికార్జున వెల్లడించారు. శుక్రవారం సిరిపురం చిల్డ్రెన్స్ ఏరినాలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ ఏడాది పలులే అవుట్లు, అదనపు ప్రాజెక్టులు చేపట్టామని వివరించారు. వీఎంఆర్‌డీఏ వేసిన23 లే అవుట్‌లలో 1.40 లక్షల మందికి పట్టాలు ఇచ్చామని, అక్కడహౌసింగ్ పనులు ప్రారంభించామన్నారు. వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలో 47 లే ఔట్లలో రూ.646 కోట్లతో చేపట్టిన పనులలో భాగంగా రూ.156 కోట్లతో చేపట్టిన వాటర్ ప్రాజెక్ట్ పనులు వచ్చే సెప్టెంబర్ నాటికి పూర్తి అవుతాయన్నారు. ఆరు స్మార్ట్ టౌన్ షిప్ ల నిర్మాణం జరుగుతుందని అందులో 1280 ప్లాట్లు వుండగా, ఇప్పటి వరకు 400 విక్రయాలు జరిగాయన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్లు రూ.57.8 కోట్ల వ్యయంతో విశాఖ, విజయనగరం, అనకాపల్లి జిల్లాల్లో పనులు జరుగుతున్నాయని చెప్పారు. సిరిపురం తమ కార్యాలయం ఎదురుగా నిర్మాణంలో ఉన్న మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ భవనం ఫిబ్రవరి నాటికి పూర్తి అవుతుందని, ఇక్కడ

1050 కార్లు, ద్విచక్ర వాహనాలు పార్కింగ్ వల్ల ట్రాఫిక్ సమస్య పరిష్కారం అవుతుందని చెప్పారు. ప్రజావసరాల నిమిత్తం చీమలాపల్లిలో కన్వేన్సన్ సెంటర్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. జీ - 20 సదస్సులో రూ.12 కోట్లతో పనులు చేసామన్నారు. కైలాస గిరి మీద పలు ప్రాజెక్టులు పూర్తి చేశామని గుర్తు చేశారు. పెరుగుతున్న ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు బీచ్ రోడ్డు తెన్నేటి పార్కు వద్ద పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. సీ హరియర్ మ్యూజియంలోనికి త్వరలోనే సందర్శకులకు అనుమతి ఇస్తామన్నారు. సీఆర్‌జెడ్ అనుమతుల తరువాత ఓషన్ డెక్ పేరిట సముద్రంలో 60 మీటర్ల దూరం వరకూ ఫ్లోటింగ్ బ్రిడ్జి నిర్మాణం చేస్తామని , కైలాస గిరి మీద సైన్స్ మ్యూజియం నిర్మాణం జరుగుతోందని, వీటితో పాటు పర్యాటకులను విశేషంగా ఆకట్టుకునే స్కై సైక్లింగ్, జిప్ లైన్, గ్లాస్ స్కై బ్రిడ్జి వంటి ప్రాజెక్టులను వచ్చే ఆరు నెలల్లో నిర్మాణం చేపడతామన్నారు. అలాగే రూ.18 కోట్లతో పీపీపీ విధానంలో రివాల్వింగ్ రెస్టారెంట్ నిర్మిస్తామని వెల్లడించారు. ఓల్డ్ సిటీలో యువత పర్యాటకుల కోసం దాదాపు నాలుగు ఎకరాల వైశాఖి జల ఉద్యాన వనంలో రూ.40 కోట్లతో గేమింగ్ జోన్ ఏర్పాటు చేస్తాముమిగతా 2లో

హుషారుగా మొదలైన రంజీ మ్యాచ్

- టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న బెంగాల్

విశాఖపట్నం, జనవరి 6, మేజర్‌న్యూస్ :నగరంలోని ఎసిఎ-విడిసిఎ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికగా శుక్రవారం ఆంధ్ర - బెంగాల్ జట్ల రంజీ ట్రోఫీ క్రికెట్ మ్యాచ్ ఉత్సాహభరితంగా సాగింది. తొలుత టాస్ గెలిచి బెంగాల్ జట్టు బ్యాటింగ్ తీసుకుంది. బెంగాల్ జట్టు 86 ఓవర్లలో నాలుగు వికెట్లు నష్టపోయి 289 పరుగులు చేశారు. ఇందులో ఓపెనర్ బ్యాట్స్మెన్ గా దిగిన సౌరవ్ పౌల్ 232 బంతుల్లో 10 ఫోర్లు తో 96 పరుగులు చేసి సెంచరీకి చేరువలో అవుట్ అయ్యాడు. వరుసగా శ్రేయాస్స్ ఘోష్, సుదీప్ కుమార్ గార్మి ఇద్దరు కూడా పదుల సంఖ్యలో స్కోర్ చేసి ఔట్ అయ్యారు. మిడిల్ ఆర్డర్లో దిగిన అనుష్టుప్ మజుందార్ సెంచరీ ఉత్సాహంతో మైదానంలో పరుగులు వర్షం కురిపించాడు. మజుందార్ 139 బంతుల్లో 15 ఫోర్లు,రెండు సిక్స్ లతో 125 పరుగులు చేసి సెంచరీ పూర్తి చేసి అవుట్ అయ్యాడు. తర్వాత దిగిన బెంగాల్ జట్టు కెప్టెన్ మనోజ్ తివారి 62 బంతుల్లో 15 పరుగులతో మరో బ్యాట్స్మెన్ మహమ్మద్ కైఫ్ నాట్ అవుట్ గా బరిలో కొనసాగారు. ఆంధ్ర జట్టు బౌలర్లు ఏ లలిత్ మోహన్ 28 ఓవర్లు వేసి అందులో 91 పరుగులు ఇచ్చి రెండు వికెట్లను కైవసం చేసుకున్నాడు. మరో బౌలర్ సోయబ్ మహమ్మద్ ఖాన్ 13 ఓవర్లలో 46 పరుగులు ఇచ్చి ఒక వికెట్ కైవసం చేసుకున్నాడు.

నిరుద్యోగులకు జాబ్ మేళా ఒక వరం

(మొదటి పేజీ తరువాయి)

ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు పోన్నాన దాలినాయుడు, నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ బురల్లి శంకర్, పోలాకి ఎంపీపీ ప్రతినిధి ముద్దాడ బైరాగి నాయుడు, జలుమూరు ఎంపీపీ వాన గోపి, నరసన్నపేట వైస్ ఎంపీపీ పాగోటి రాజారావు, మండల యువజన అధ్యక్షులు పాగోటి గోవిందరావు, పట్టణ యువజన అధ్యక్షులు దండి జయప్రకాష్, పట్టణ మహిళా అధ్యక్షురాలు సవర శైలజ, ఎంపీటీసీ నేతింటి ఈశ్వరరావు, వార్డ్ మెంబర్లు బంకుపల్లి లోకనాథం శర్మ, నేతింటి సింహాచలం తోపాటు, సీఈవో , స్కిల్ డెవలప్మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అధైర్యపడొద్దు...మీకు మేమున్నాం..

(మొదటి పేజీ తరువాయి)

భువనేశ్వరి పరామర్శించి ఓదార్చారు. కుటుంబ పెద్ద లేరని అధైర్య పడొద్దు..మీకు పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబానికి రూ.3లక్షల చెక్కు అందించి ఆర్థికసాయం చేశారు. అనంతరం 41వ వార్డులోని మలిశెట్టి రమణ(55) కుటుంబాన్ని పరామర్శించారు. రమణ 2023 అక్టోబర్ 9న గుండెపోటుతో మృతిచెందారు. వారి కుమారుడు రాజు, కోడలు సంతోషి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అన్నివేళలా అండగా నిలుస్తుందని ధైర్యం చెప్పారు. రూ.3లక్షల చెక్కు అందించి ఆర్థికసాయం అందించారు. అనంతరం విశాఖ నార్త్ నియోజకవర్గంలోని 45వ వార్డులో పంచిరెడ్డి కనకారావు(52) కుటుంబాన్ని పరామర్శించారు. కనకారావు 2023 సెప్టెంబర్ 13న గుండెపోటుతో మరణించారు. వారి భార్య పార్వతి, కుమార్తె ఉదయశ్రీ, కుమారుడు శ్యామ్ లను భువనేశ్వరి పరామర్శించి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తలు పార్టీ కుటుంబ సభ్యులని, వారికి పార్టీ అండగా నిలబడుతుందని ధైర్యం చెప్పారు. ఆ కుటుంబానికి రూ.3లక్షల చెక్కు అందించి ఆర్థికసాయం చేశారు.భోజన విరామం అనంతరం గాజువాక నియోజకవర్గంలోని బాధిత కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించారు. మొదటగా గాజువాక 65వ వార్డులోని కోరుకొండ వెంకటరమణ(61) కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. వెంకటరమణ భార్య మంగ, కుమారుడు శ్రీను, కుమార్తె లక్ష్మిలతో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి రూ.3లక్షల చెక్కు అందించి ఆర్థికసాయం చేశారు. అనంతరం గాజువాక 65వ వార్డులోని ఉప్పలపాటి సరోజిని కుటుంబాన్ని పరామర్శించారు. సరోజిని భర్త వెంకట అప్పల నరసింహరాజు, కుమారుడు శ్రీనివాసరాజు, కోడలు సునీత, కుమార్తె లక్ష్మిలతో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు రూ.3లక్షల చెక్కు అందించి ఆర్థికసాయం అందించారు. అనంతరం 69వ వార్డులోని పమిడిముక్కల రాధాకృష్ణమూర్తి కుటుంబాన్ని పరామర్శించారు. రాధాకృష్ణమూర్తి కుమారులు వెంకట్రావు, ప్రభాకర్, కోడళ్లు స్వరాజ్యలక్ష్మి, శశికళ లతో మాట్లాడి వారిని ఓదార్చారు. పార్టీ అన్నివిధాలా అండగా నిలబడుతుందని ధైర్యం చెప్పారు. వారి కుటుంబానికి రూ.3లక్షల ఆర్థిసాయం అందించారు. బాధిత కుటుంబాల పరామర్శ అనంతరం విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరకుని హైదరాబాద్ వెళ్లారు. విజయనగరం జిల్లాలో 3 కుటుంబాలు, శ్రీకాకుళం జిల్లాలో 6 కుటుంబాలు, విశాఖ జిల్లాలో 6 కుటుంబాలను పరామర్శించిన భువనేశ్వరి. అడుగడుగునా భువనేశ్వరికి బ్రహ్మరథం పట్టిన పార్టీ శ్రేణులు, ఉత్తరాంధ్ర ప్రజలు. ఉత్తరాంధ్ర పర్యటన విజయవంతంగా ముగించుకుని హైదరాబాద్ బయలుదేరిన భువనేశ్వరికి ఎయిర్‌పోర్టులో ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణ బాబు, గణబాబు, అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, గండి బాబ్జీ తదితరులు వీడ్కోలు పలికారు.

స్థిరమైన అభివృద్ధికి చిరునామా మాడుగుల

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి ప్రారంభించారు.

అభివృద్ధికి నిదర్శనంగా

?35 లక్షల రూపాయలతో గణేష్ కాలనీలో నిర్మించిన డ్రైనేజీలు, ?1.8 కోట్లతో హై స్కూల్ కాలనీలో ఏర్పాటు చేసిన సీసీ రోడ్లు డ్రైనేజీలను, పోతనపూడి గ్రామంలో ?68 లక్షల రూపాయలతో నిర్మించిన సచివాలయం, ఆర్బికే భవనాలను, ?1.90 కోట్ల రూపాయలతో వీరవల్లి పోతనపూడి మీదుగా బంగారు మెట్టుకు పక్కా రోడ్డును, ?10 లక్షలతో ఎమ్ .కోడూరులో ఆయుష్ ఆసుపత్రి సంబంధించిన నాడు నేడు అభివృద్ధి పనులు, ?2.55 కోట్లతో ఎల్బీ పట్నం నుండి కేఎల్బి పట్నం కేఎల్బీ పట్నం నుండి మాడుగుల వరకు రోడ్డు 70 లక్షలతో మాడుగుల పట్టణంలో దేవి ఆలయం నుంచి మోదమాంబ కాలనీ వరకు సిసి రోడ్డు డ్రైనేజీ ప్రారంభోత్సవం చేశారు. ?5 లక్షల రూపాయలతో ఎం. కోడూరు లో పశువైద్య శాల భవనాన్ని ప్రారంభించారు.

అతిథి దేవోభవ

అత్యంత సుందరంగా ?1.40 కోట్ల రూపాయలతో నిర్మించిన పంచాయతీరాజ్ అతిథి గృహాన్ని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ప్రారంభించారు.

కోల్డ్ స్టోరేజ్ ప్రారంభించిన ఎంపీ సత్యవతి

రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా ఉద్యానవన శాఖ సౌజన్యంలో శ్రీ మోదమంబా గొర్రెలు మేకలు రైతుల ఉత్పత్తిదారుల సంస్థ (%ఖీూ) ?%1.40 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన పంటల సేకరణ కేంద్రము-శీతాల గిడ్డంగులు కోల్డ్ స్టోరేజ్ కేంద్రాన్ని ఎంపి భీశెట్టి సత్యవతి ప్రారంభించారు.

15.50 కోట్ల రూపాయల పనులకు శంకుస్థాపన

మాడుగుల నుండి డి.గొటివాడ వెళ్ళే రోడ్డుకు ?6.50 కోట్లతో రూపాయలతో నూ, ఘాట్ రోడ్డు జంక్షన్ లో ?9 కోట్ల రూపాయలతో కింతలి రోడ్డుకు శంకుస్థాపన చేశారు.

అమ్మవారి సన్నిధిలో

ఎం.కోడూరులోని శ్రీ శ్రీ శ్రీ మోదమంబ అమ్మవారి గాలిగోపురం కలశ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయకమిటి వారు మంత్రిని ఘనంగా సన్మానించారు.

మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణస్వీకారం

మాడుగులలో నూతనంగా ఏర్పాటు చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సేనాపతి కొండలరావు డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, ఎంపీ సత్యవతి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రమణమ్మ, ఎంపీపీ రమధర్మాజ, జిల్లా వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు అనురాధ, మండల పార్టీ అధ్యక్షులు రాజారామ్ పలువురు ప్రజాప్రతినిధులు, మండల గ్రామ స్థాయి అధికారులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జిల్లాలో 1856 మందికి రూ 2.64 కోట్ల ద్వైవార్షిక నగదు మంజూరు

(మొదటి పేజీ తరువాయి)

సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ద్వైవార్షిక లబ్ధి కార్యక్రమం లబ్ధిదారుల వివరాలు

ఈ బీసీ నేస్తం 57 మందికి రూ.8,55,000 అమ్మ ఒడి 797 మంది లబ్ధిదారులకు రూ.1,12,89,596 చేదోడు 546 మందికి రూ. 54,60,000 కళ్యాణమస్తు క్రింద 70 మందికి రూ.46,05,000 మత్స్యకార భరోసాగా 171 మందికి రూ.17,10,000 నేతన్న నేస్తం ఒక లబ్ధిదారునికి రూ 24,000 వాహన మిత్ర లో 145 మందికి రూ. 14,50,000 మొత్తం 1856 మందికి వివిధ పథకాలలో రూ.2 కోట్ల 64లక్షల 28వేల 596లు మంజూరయ్యాయి.ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి మంజులవాణి, డి ఆర్ డి ఏ పి డి శచీ దేవి, బొడ్డేడ ప్రసాద్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

నవ రత్నాల్లో రెండు రత్నాలు వీరే..!

(మొదటి పేజీ తరువాయి)

నుంచి జన సేన పార్టీని పటిష్ఠం చేసే బాధ్యత తీసుకున్నానని, జనసేన నగర అధ్యక్షులుగా ముందు ముందు జరిగే కార్యక్రమాల్లో మీడియా సహాయ సహకారాలు అందజేయాలని కోరారు. రాబోవు రోజులలో పార్టీ ఆదేశాలు మేరకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో విశాఖ లో కొందరు నాయకులు విశాఖ సంపదను దోచుకున్నారని, వారికి రానున్న ఎన్నికల్లో తగిన విధంగా బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. ఆయా రత్నాల కారణంగానే ప్రభుత్వం నాశనం అవుతుందని , వారి వలనే అనేక మంది పార్టీ కి దూరమవుతున్నారన్నారు. నగర అధ్యక్షునిగా నియమించిన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, నాగబాబు, మనోహర్‌లకు ధన్యవాదాలు తెలిపారు. వారందరి కోరిక మేరకు నగరంలోని అన్ని వార్డుల్లో తిరిగి పార్టీ పటిష్టం చేస్తానన్నారు. అందరినీ కలుపుకుని పార్టీ ఆశయాలు, విధానాలు ప్రజల్లోకి తీసుకువెళతానన్నారు. టీడీపీ జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో పార్టీ పటిష్ఠం, అందాల విశాఖ నగరం అభివృద్ధికి పవన్ కంకణం కట్టుకున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో జనసేన పెద్దలు మూర్తి యాదవ్, రాజు గౌడ్ పాల్గొన్నారు...

ఈపిడిసిఎల్ హెచ్‌టి వినియోగదారుల కోసం వర్చువల్ అకౌంట్ నంబర్లుఎస్ బి ఐ ద్వారా కేటాయింపు

(మొదటి పేజీ తరువాయి)

జమ చేయబడుతుందన్నారు. ఈ నంబరు ద్వారా ఎప్పుడైనా, ఎక్కడినుంచైనా వారు బిల్లులు చెల్లించవచ్చన్నారు. హెచ్ టి వినియోగదారులకు కేటాయించిన వర్చువల్ అకౌంట్ నంబర్లను సంస్థ వద్ద నమోదు కాబడిన వారి ఇమెయిల్, వాట్సాప్, మొబైల్ నంబర్ల ద్వారా ఎస్ఎంఎస్ ద్వారా తెలియజేస్తామన్నారు. వినియోగదారులు వారికి కేటాయించిన నంబర్లను ఏపిఈపిడిసిఎల్ వెబ్ పోర్టల్‌లోని హెచ్ టి వినియోగదారుల వ్యక్తిగత ఖాతా ద్వారా కూడా తెలుసుకొనే అవకాశం కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ ఫైనాన్స్ డి.చంద్రం, సిజిఎం లు పి.శ్రీనివాస్, ఎం.రవీంద్ర, ఎస్ బి ఐ డిజిఎం పంకజ్ కుమార్, ఆర్ఎం ఐ.బాలసుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

జె ఎన్ ఫార్మసిటీ సందర్శించిన పంజాబ్ సీఎం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు , పరవాడ జడ్పీటీసీ పైల సన్యాసిరాజు తదితరులు స్వాగతం పలికి రాంకీ కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశమై ఫార్మా పరిశ్రమల ఏర్పాటు, అభివృద్ధి వంటి విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాంకీ ప్రతినిధి ఎర్రయ్య ,పలువురు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణంలో 6 స్మార్ట్ టౌన్‌షిప్‌లు

(మొదటి పేజీ తరువాయి)

అని చెప్పారు. వుడా పార్కు వద్ద రూ. 220 కోట్లతో ఫైవ్ స్టార్ హోటల్, ఇంకా మై సెంటర్ ప్రాజెక్టులు పి పి పి విధానంలో ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎన్ ఎ డి ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద మిగిలిన పనులు సాంకేతిక కారణాల కారణంగా కాస్త జాప్యం జరిగిందని, మిగిలిన పనులు వచ్చే 9 నెలల్లో పూర్తి చేస్తామన్నారు. వీఎంఆర్‌డీఏకు ఈ ఏడాది ఆదాయం రూ.161 కోట్లు రాగా, 215 కోట్లు ఖర్చు అయ్యిందన్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద వుడా దుకాణాలు రెంట్ ఎక్కువ అన్న నెపంతో వ్యాపారులు అనధికారికంగా ఫుట్ పాత్ మీద వ్యాపారాలు చేస్తున్నారు అని త్వరలోనే చర్యలు తీసుకుంటామన్నారు. విశాఖ ఉత్సవ్ జిల్లా యంత్రాంగం బిజీ కారణంగా చేయడం లేదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. బాలల సొసైటీ ముందుకు వస్తె బాలల థియేటర్ లో సినిమాలు ప్రదర్సిస్తామని అన్నారు. మీడియా సమావేశంలో వి ఎం ఆర్ డి ఎ అధికారులు రవీంద్ర, కార్యదర్శి కీర్తి, ఎస్ఈ భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు

గ్రానైట్ ప్రసాద్-పాలకొండ

నియోజకవర్గం..?

(మొదటి పేజీ తరువాయి)

మారాయి. ముఖ్యంగా నియోజకవర్గ ప్రజల్లో పార్టీ పట్ల అభి మానం, చంద్రబాబు నాయకత్వంపై నమ్మకం ఉన్నప్పటికీ ఎన్నికల్లో వెనుకబడటానికి కారణాలను విశ్లేషిస్తే నియోజకవర్గ బాధ్యులు పనితీరు కారణంగా తెలుస్తుంది. ముఖ్యంగా నియోజకవర్గంలోని ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని కార్యకర్తల మనోభావాలను అర్థం చేసుకోకుండా ఒకరు ఇద్దరు నిర్ణయాలు మేరకు ముందుకు పోతున్నందంతో పార్టీ చేతులకు పడుతుందని అధిష్టానం దృష్టికి వెళ్లినట్లు సమాచారం. చేపట్టిన కార్యక్రమాలు కూడా పార్టీ ఆదేశాలు మేరకు తప్ప చిత్తశుద్ధితో ఉన్నట్లు అనిపించడం లేదని తెలుస్తోంది. రాజకీయ కుటుంబ నేపథ్యం ఉన్నప్పటికీ కేవలం ఎన్నికల నాట మాత్రమే నియోజకవర్గంలో ఉండి తర్వాత ప్రజలకు అందుబాటులో ఉండరన్న అపోహను ప్రస్తుతం ఉన్న ఇన్చార్జ్ మోటగట్టుకుంటున్నారని పార్టీ శ్రేయోభిలాషులు కొందరు బాటంగానే పెదవిరుస్తుండడం గమనార్హం. ఆ కారణంగానే టికెట్ ఆశిస్తున్న ఆశావాహులు సంఖ్య నియోజకవర్గంలో పెరిగిందానికి ప్రధానమని పార్టీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. అయితే ఆ పార్టీ నుండి టికెట్ ఆశిస్తున్న వారిలో ఎవరిక ప్రసాద్ అలియాట్ గ్రానైట్ ప్రసాద్ పేరు ఇటీవల నియోజకవర్గంలో బాగా షికారు చేస్తుంది. విద్యావంతుడు చురుకైన స్వభావం కలిగిన వాడు అన్నిటికీ మించి సమకాలీన రాజకీయాలకు అనువైన నాయకుడు మాదిరి కార్యకర్తలకు అన్ని విధాల భరోసా ఇచ్చే సామర్థ్యం కలిగిన నాయకులుగా గుర్తింపు పొందుతున్నారు. అటువంటి నాయకత్వమే కదా నేటి రాజకీయాలకు అవసరమైన చర్చ పార్టీలో బాగా వినిపిస్తుంది.నిన్నటి నారా భువనేశ్వరి నిజం గెలవాలి యాత్ర సందర్భంగా పాలకొండ నియోజకవర్గం భామిని మండలం బెల్లిమడ గ్రామంలో కొంతమంది కార్యకర్తలు ప్రసాద్ నాయకత్వంపై నినాదాలు చేపట్టడం కనిపించింది.వాస్తవంగా సీతంపేట మండలానికి చెందిన ప్రసాద్కు భామిని వీరఘట్ట మండలంలో కుటుంబ బాంధవ్యాలు అధికంగా ఉన్నాయి అలాగే వివిధ ప్రధాన పార్టీలో జిల్లా స్థాయి పదవులు చేపట్టి అన్ని వర్గాలతో కలిసిమెలిసి ఉండి సత్సంబంధాలు నేర్పడంతో నియోజకవర్గంలో ప్రసాద్కు పరిచయం అవసరం లేని పరిస్థితి స్పష్టంగా ఉంది. ఆర్థికంగా అంగ బలం కలిగి ఉన్న నేతగా జనాకర్షణ వ్యక్తిగా ప్రసాద్ అందరికంటే ముందు వరుసలో ఉంటారు అనడంలో సందేహం లేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో మరి అధిష్టానం మరిన్ని సమాలోచనలు జరిపి పార్టీ స్వీయ సర్వేల నియమ నిబంధనల ప్రకారం చివర అంకంలో ఎవరి నుదుటిన కుంకుమ తిలకం దిద్ది బరిలో నిలబెడుతుందో వేచి చూడాల్సిందే.

కాపులు రాజ్యాధికారం సాధించే దిశగా ఎదగాలి

రాష్ట్ర కాపునాడు కన్వీనర్ గిద్దా శ్రీనివాసనాయుడు విశాఖపట్నం, జనవరి 5, మేజర్‌న్యూస్ :కాపులు రాజ్యాధికారం సాధించే దిశగా ఎదగాల్సిన అవసరం ఉందని రాష్ట్ర కాపునాడు కన్వీనర్ గిద్దా శ్రీనివాసనాయుడు తెలిపారు. కాపులు రాజ్యాధికారం, భవిష్యత్తు కార్యాచరణ పై ఈనెల 7వ తేదీన విజయవాడ, గాంధీనగర్ ఐలాపురం హోటల్లో కాపునాడు రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ లోని శుక్రవారం ఉదయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాపులను రాజ్యధికారం నుంచి దూరం చేస్తున్నారని, కాపులందరూ ఐక్యంగా ఉండి కాపు జాతి హక్కులను, ప్రయోజనాలను కాపాడుకోవడానికి పార్టీలకు అతీతంగా పనిచేయాలన్నారు. కొందరూ కాపుల ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. కుట్రపూరితమైన రాజకీయాలకు కాపులు ఎప్పుడు దూరంగా ఉంటారని, రానున్న ఎన్నికల్లో విశాఖలో ఆరు ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ సీటు కాపులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. విశాఖపట్నం కన్వీనర్ తలారి సురేష్ మాట్లాడుతూ కాపుల్లో ఐక్యత సాధించడమే లక్ష్యంగా, కాపులు రాజ్యాధికారం సాధించడమే ధ్యేయంగా కాపునాడు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం రాజకీయ పార్టీలు కాపులకు ఇవ్వాల్సిన సీట్లను ఇవ్వకుండా తమకన్నా తక్కువ శాతం ఉన్న కులాలకు ఎక్కువ సీట్లు ఇవ్వడం దారుణమన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో గతంలో ఎక్కువ సీట్లలో పోటీ చేసి గెలిచే సత్తా కాపులకే ఉందని కానీ ఇప్పుడు ఆ సంప్రదాయానినికి విరుద్ధంగా తక్కువ సీట్లతో సరిపెట్టడం దారుణమన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాజ్యాధికారం కోసం పార్టీ పెట్టి తక్కువ సీట్లకే టీడీపీని కొరడం తాము జీర్ణించుకోలేకపోతున్నామన్నారు. కనీసం 70 పైగా సీట్లను జనసేన కోరితే తమ సత్తా ఏంటో తెలిసేదన్నారు. ఈ సమావేశంలో విశాఖ జిల్లా మహిళా కన్వీనర్ మంగతయారు, యూత్ కన్వీనర్ సీతారాం, జేఏసీ కన్వీనర్ మద్దింశెట్టి సురేష్, ప్రొఫెసర్ ఎస్.సూరప్పడు, విద్యార్థి నాయకులు లగిశెట్టి తారకరాం తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 3,937 మందికి ద్వైవార్షిక సంక్షేమ ఫలాలు

ఎమ్మెల్సీలతో భాగస్వామ్యమైన జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున

విశాఖపట్టణం, జనవరి 05, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు అర్హత ఉండి కూడా సాంకేతిక కారణాల వల్ల గతంలో ఆర్థిక సాయం పొందలేకపోయిన లబ్ధిదారుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం మరొకసారి అవకాశం కల్పిస్తూ వివిధ పథకాలను మంజూరు చేసింది. దానిలో భాగంగా తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంబంధిత నిధులను విడుదల చేశారు. లబ్ధిదారుల ఖాతాల్లో ఆయా మొత్తాలను జమ చేశారు. అనంతరం లబ్ధిదారులను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. అర్హత ఉన్న ఏ ఒక్కరూ నష్టపోవడానికి వీలు లేదని.. పేదలకు అన్ని విధాలా రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. నవరత్నాలు - ద్వైవార్షిక నిధుల విడుదలలో భాగంగా వివిధ పథకాల కింద విశాఖపట్టణం జిల్లా నుంచి 3,937 మంది ఆర్థిక లబ్ధి పొందారు. జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి ఎమ్మెల్సీలు పండుల రవీంద్ర బాబు, వరుదు కళ్యాణి, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున, వివిధ విభాగాల అధికారులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు ఆన్‌లైన్ ద్వారా కార్యక్రమంలో భాగస్వామ్యమయ్యారు.

3,937 మందికి ఆర్థిక ప్రయోజనాలు

అర్హత ఉండి కూడా గతంలో ప్రయోజనాలు పొందలేని లబ్ధిదారులను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మరొకసారి అవకాశం కల్పించామని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున పేర్కొన్నారు. జూన్ నుంచి డిసెంబర్ మాసం వరకు ద్వైవార్షిక నిధుల మంజూరులో భాగంగా జిల్లా నుంచి 3,937 మంది లబ్ధి పొందారని తెలిపారు. ఈబీసీ నేస్తం కింద 132 మందికి రూ.19,80,000, అమ్మ ఒడి కింద 1,948 మందికి రూ.2,77,11,443, చేదోడు పథకం కింద 1,118 మందికి రూ.1,11,80,000, వైఎస్సార్ కళ్యాణ మస్తు, షాదీ తోఫా కింద 100 జంటలకు 67,95,000, కాపు నేస్తం కింద 74 మందికి రూ.11,10,000, మత్స్యకార భరోసా కింద 256 మందికి రూ.25,60,000, వాహన మిత్ర కింద 309 మందికి రూ.44,90,000 మేర ఆర్థిక ప్రయోజనాలు పొందారని వివరించారు. ఆయా నిధులను వారి ఖాతాల్లో నేరుగా జమ చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

వాటర్ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన

చేసిన డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య

జలుమూరు, జనవరి 5, మేజర్‌న్యూస్: జలుమూరు మండలం సైరిగాం గ్రామంలో జిల్లా పరిషత్ నిధులుతో రూ10 లక్షలరూపాయలుతో వాటర్ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్, నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, ఈ కార్యక్రమనికి జలుమూరు మండల ఎంపీపీ వాన గోపి వైస్ ఎంపీపీ తంగి మురళి కృష్ణ,మండల జేఏసీ కన్వీనర్ ధర్మాన జగన్,మండల సలహాదారుడు విఠల్,సైరిగాం సర్పంచ్ ధర్మాన రమణమూర్తి, ఎంపీటీసీ వెలమల ఆసిరినాయుడు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

విలేకరుల ఇళ్ల స్థలాల ప్రక్రియ వేగవంతం

- కలెక్టర్ రవి పట్టణన్ శెట్టి

అనకాపల్లి, జనవరి 5, మేజర్‌న్యూస్: జిల్లాలో అర్హులైన విలేకరులందరికి ఇళ్ల స్థలాలు మంజూరుచేసే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో జరిగిన జర్నలిస్టుల హౌసింగ్ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ననుసరించి అక్రిడేషన్,ఇతర అర్హతలు గల విలేకరులు ఎంత మంది ఇళ్ల స్థలాలకు దరఖాస్తు చేసుకున్నదీ వారిలో అర్హులైన వారికి ఎంత భూమి అవసరమున్నది లెక్క గట్టి వెంటనే తెలియజేయాలని, అదేవిధంగా సుమారుగా ఎంతమందికి ఇళ్ల స్థలాలు ఇవ్వవలసి వస్తున్నది దానికి అవసరమైన ప్రభుత్వ స్థలాలు ఏ ఏ ప్రాంతాల్లో ఉన్నది వెంటనే తెలియజేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఇప్పటికే పరిశీలించిన దరఖాస్తులు ఆరవ తేదీ వరకు వచ్చే దరఖాస్తులలో ఎంతమంది అర్హులు ఉంటారో సుమారుగా తెలియజేయాలని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కే.ఇంద్రావతి ని ఆదేశించారు. ఇళ్ల స్థలాల విషయంలో అర్హత గల విలేకరులందరినీ వీలైనంత తొందరగా గడువు లోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని కమిటీ సభ్యులైన జర్నలిస్టులను కోరారు. అలాగే ఎటువంటి అభ్యంతరాలు లేని అవసరమైన భూమిని గుర్తించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి, నర్సీపట్నం ఆర్డిఓ హెచ్. వి. జయరాం, కమిటీ సభ్యులు బి.లోవరాజు (సాక్షి జిల్లా బ్యూరో), పి.జోగినాయుడు నేటి దినపత్రిక సూర్య రిపోర్టర్, జె.సామి నాయుడు (సాక్షి టీవీ జిల్లా రిపోర్టర్), డిఐపిఆర్ఓ కే. ఇంద్రావతి, డిపిఆర్ఓ డి.సాయి బాబా, సమాచార ఇంజనీర్ ఏ.రామకృష్ణ పాల్గొన్నారు.

చంద్రబాబు ను కలిసిన దాడి వీరభద్రరావు రత్నాకర్

ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై సుదీర్ఘ చర్చ

అనకాపల్లి, జనవరి 5, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టి జాత

ప్లాస్టిక్ రహిత అనకాపల్లి కు కృషి చేద్దాం!

- బైరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు దిలీప్ చక్రవర్తి

అనకాపల్లి రూరల్, జనవరి 5, మేజర్ న్యూస్: అనకాపల్లి జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా మరల్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేద్దామని ప్రముఖ సంఘ సేవకులు,బైరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు దిలీప్ చక్రవర్తి అన్నారు. శుక్రవారం ఆయన నేటి దిన పత్రిక సూర్యతో మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువులు, కవర్లు ప్రమాదకరమని, డికంపోస్ అవ్వడానికి 30 నుంచి 50 సంవత్సరాలు పైగా పడుతుందన్నారు. ఓజోన్ పొర దెబ్బతిని వాతావరణ కాలుష్యాలు కారణం అవుతాయన్నారు. ప్రజా చైతన్యం ద్వారా ప్లాస్టిక్ కవర్లను స్వయంగా నిషేధించుకుని, ప్లాస్టిక్ రహిత జిల్లాగా అనకాపల్లి ను మార్చుకుందామన్నారు. పర్యావరణాన్ని, జీవ వైవిధ్యాన్ని, బయోడైవర్సిటీని, ప్రకృతిని కాపాడుకుందామని పిలుపునిచ్చారు

రేబాకలో వై ఏపీ నీడ్స్ జగన్.

అనకాపల్లి రూరల్, జనవరి 5, మేజర్ న్యూస్: మండలంలోని రేబాక గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్, ఆంధ్రప్రదేశ్ ఇన్లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు, మండల వైఎస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు పెద్ది శెట్టి గోవింద, మండల పార్టీ ఉపధ్యక్షుల నొట్ల వాసు, మండల పార్టీ కమిటీ ట్రేజరర్ మంత్రి సత్యన్నారాయణ పాల్గొని మా నమ్మకం నువ్వే జగనన్న బోర్డు ప్రారంభించి ఆ గ్రామంలో జరిగినటువంటి సంక్షేమ పథకాల ద్వారా ఏ పథకానికి ఎంత ఖర్చు పెట్టారని వివరాలను బోర్డుపై పొందుపరిచి గ్రామ ప్రజలతో జగనే మళ్లీ ఎందుకు ఆంధ్రప్రదేశ్ కి ముఖ్యమంత్రి అవ్వాలని వివరాలను ప్రతి ఒక్కరికి తెలియజేసారు. అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జగనన్న ఇచ్చే పథకాల అమలు తీరును అభినందించారు. అలాగే సాయంత్రం ఐదు గంటలకు వైఎస్ఆర్సిపి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మార్టూరు సన్యాసమ్మ, ఎంపీటీసీ మంత్రి సంతోషం, పీఏసీఎస్ చైర్మన్ భంటు ఏడు కొండలు, సచివాలయం కన్వీనర్లు కోన కిశోర్ కుమార్, ఇంటి లక్షణ రావు, గ్రామ పార్టి నాయుకులు మార్టూరు భాస్కర రావు, బొద్దపు కోటేశ్వరరావు, కోట సత్తిబాబు, కోట చిన్న, మంత్రి అప్పల నాయుడు, బిముని రమణ, కరణం కుమార్, ఈఓపీర్డి ధర్మారావు, ఎంఎల్ఓ మణింద్ర, వాలంటీర్లు, గ్రామ కార్యదర్శి, గృహసారథులు, గ్రామ ప్రజలు, గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వంజంగి మేఘాలకొండపై ఆంక్షలా....?!

రిసార్ట్స్ యజమానులకు రసీదు లేకుండా అక్రమ వసులకు ఆదేశాలు...?!
చీకటి ఓప్పదానికి ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి యజమానులకు బెదిరింపులు..?!

పాడేరు: జనవరి 05,మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ప్రముఖ పర్యాటక వంజంగి మేఘాలకొండపై అధికారులు ఆంక్షలు పేరిట ఇటు పర్యాటకులకు, అటు రిసర్ట్స్ యజమానులకు ఇబ్బందులు పెట్టుతున్నట్లు, రసీదు లేకుండా అక్రమ వసులకు ఆదేశాలు జారీ చేస్తూ బెదిరింపులకు చీకటి మార్గాలు తెర తీస్తూనట్టు ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి పై ఆలస్యంగా ఆరోపణలు వెలుగులోకి వచ్చింది. శుక్రవారం వంజంగి పర్యాటక ప్రాంతంలో రిసర్ట్స్ నడుపుతున్న నిరుద్యోగ యువకులు స్థానిక విలేకరుల లతో వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, అధికారులు బెదిరింపులు పై నోరు మెదిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పాడేరు మండల ఎంపీడీవో ఆదేశాలతో వంజంగి పంచాయితీ కార్యదర్శి తమ రిసార్ట్ కాటేజీలలో వ్యక్తిగతంగా వచ్చి బెదిరించడం, ఫోన్లా ద్వారా డబ్బులు చెల్లించక పొతే చర్యలు కఠినంగా ఉంటాదాని, మా ఆదేశాలుబేఖాతారు చేయడమో, వేరే వాళ్లకు చెప్పాడమో చేస్తే రిసర్ట్స్ సీజ్ చేస్తామని మెసేజ్లు ద్వారా బెదిరింపులు చేస్తూన్నారని,మీరు గ్రామపంచాయతీకి,ఎంపీడీవో కార్యాలయానికి నెలనెలా చెల్లింపులు చేయాలని లేని పక్షంలో తమ కాటేజులు రిసాట్లు మూసేయాలని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అప్పులు చేసి గత్యంతరం లేకే ఈ వ్యాపారం చేస్తూ కుటుంబం పోషణ చేస్తున్న ఇలా వేధింపులు చేయడం మానసికంగా కృంగి పోతున్నామని విలేకరుల ముందు ఆవేదనతో వాపోయారు. ఇప్పటివరకు ఎటువంటి నోటీసులు జారీ చేయకుండా జిల్లా అధికారులు ఆదేశాలు లేకుండాఇలా చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.గత ఏడాది కూడా అక్రమ వసూళ్లు చేశారని, ఎటువంటి రసీదులు కూడా తమకు ఇవ్వలేదని ఆరోపించారు.ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆదేశాలు వారి తీర్మానం ప్రకారం అన్ని విధాల అనుమతులు తీసుకొని మాత్రమే నిరుపేద నిరుద్యోగ గిరిజనులుగా తమ సొంత భూములలో తాము కాటేజీలు రిసర్ట్స్ నిర్మించుకొని అప్పులు చేసి నడిపిస్తున్నామని సంవత్సరానికి 4 నెలలు మాత్రమే అరకొర వ్యాపారం సాగుతుందని, ఎక్కడ లేని విధంగా వంజంగి మేఘాలకొండ రిసర్ట్స్,కాటేజీల పై మాత్రమే ఆంక్షలు విధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కాగా టోల్గేట్ పేరుతో దందాలు చేస్తున్నారని, గత ఏడాదిలో సుమారు రూ 20 లక్షల పైబడి టోల్గేట్ వసూలు జరిగినట్లు,ఈ ఏడాది సుమారు 30 లక్షలు పైబడి వసూలు జరిగి ఉంటుందని వాటికి ఎటువంటి ఆడిట్ లేకుండా అధికారులు దందాలు చేస్తున్నారని పబ్లిక్ గా పర్యటకులే ఆరోపణలుచేయడం కోసమేరుపు..? ఇప్పటికే పారిశుద్ధ్యం తొలగింపు చేయుటకు పది రోజులు మూతపడిందని, అంతకుముందు తుఫాను కారణంగా నెల రోజులు మూత పడిందని మూడు నెలలలో వారానికి రెండు రోజులు మాత్రమే వ్యాపారం ఉంటుందని ఇది గమనించి జిల్లా అధికారులు తమకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శుల బెదిరింపులను ఆపాలని లేనిపక్షంలో జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఇదే అంశం పై ఎం పి, ఎమ్మెల్యే దృష్టికి తీసుకోని వెళ్ళమని, సానుకూలంగా స్పందించి మాట్లాడుతామని భరోసా ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో వంజంగి రిసార్ట్స్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

రుసుల్ డేకార్ పరిశ్రమలో మృతి చెందిన
కుంటుంబానికి35 లక్షలు నష్టపరిహారం

అచుతాపురం జనవరి 5 మేజర్ న్యూస్...రుసుల్ డేకార్ పరిశ్రమలో మృతి చెందిన మనీషా కుటుంబానికి 35 లక్షలు నష్ట పరిహారం ఇవ్వడానికి పరిశ్రమ యాజమాన్యం అంగీకరించింది. ఈ చర్చల్లో పరిశ్రమ యాజమాన్యం, కుటుంబ సభ్యులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. రాము జి. దేవుడునాయుడు, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు రాజన. అప్పలనాయుడు ఋషుల్ డెకర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

గోవాడ శారదా నది వంతెన వద్ద చెరకు లారీ బోల్తా

-వంతెనపైన టైరు బండి మరమ్మతు, ట్రాఫిక్ జాం -ప్రధాన రహదారిలో వాహనదారుల ఇబ్బందులు- సీఐ ,ఎస్ఐ చొరవతో క్లియరెన్స

చోడవరం, జనవరి 5, మేజర్ న్యూస్- గోవాడ షుగర్ ఫ్యాక్టరీ కి చెరుకు లోడుతో వెళుతున్న లారీ గురువారం రాత్రి శారదా నది వంతెన వద్ద చెరకులోడుతో బోల్తా పడగా, వంతెన పైన చెరుకులోడుతో వెళ్తున్న టైరు బండి శుక్రవారం సాయంత్రం మరమ్మతుకు గురి అయింది. సమీపంలోనే రెండు చోట్ల చెరకు రోడ్డుకు అడ్డంగా ఉండటంతో సుమారు మూడు గంటల పాటు ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గురువారం రాత్రి చెరకు లారీ ప్రధాన రహదారి పైన బోల్తా పడగా, రోడ్డ. లారీని తొలగించి చెరకును వదిలేసారు. సాయంత్రం వరకు చెరకులోడు తొలగించకపోవడంతో పాటు, నది వంతెనపైన శుక్రవారం మధ్యాహ్న సమయంలో చెరకు లోడుతో వెళ్తున్న టైరు బండి మరమ్మతుకు గురైంది. దీంతో వంతెనపైన వాహనాల రాకపోకలు పూర్తిగా నెలచిపోయి ట్రాఫిక్కుకు తీవ్ర అంతరాయం కలిగింది. విషయం తెలుసుకున్న చోడవరం సీఐ, ఎస్సై అప్పలనాయుడు పోలీస్ సిబ్బంది, ఫ్యాక్టరీ సిబ్బంది హుటాహుటిన చేరుకొని వంతెనపైన అడ్డంగా ఉన్న చెరకును తొలగించే పనులు చేపట్టి ట్రాఫిక్ క్రమబద్ధీకరించడంతో మార్గం సుగ మంమయింది. సుమారు మూడు గంటలకు పైగా ట్రాఫిక్కు అంతరాయం కలగడంతో వాహనదారులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. షుగర్ ఫ్యాక్టరీ క్రషింగ్ సీజన్లో ట్రాఫిక్కుకు ఇబ్బంది కలగకుండా ఫ్యాక్టరీ అధికారులతో పాటు, పోలీస్ వారు తగిన చర్యలు చేపట్టాలని వాహనదారులతోపాటు స్థానికులు కోరుతున్నారు.

అంగన్వాడీ హెల్పర్స్ వర్కర్స్ సమస్యలు పరిష్కారం చేయాలి

ఎమ్ ఆర్ ఓ ఆఫీసు వద్ద ధర్నా
అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు

అచ్యుతాపురం జనవరి 5 మేజర్ న్యూస్..అంగనవాడి హెల్పర్స్ వర్కర్స్ సమస్యలు పరిష్కారం చేయాలంటూ 25వ రోజు అచ్చుతాపురం ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ధర్నా కార్యక్రమం నుంచి ర్యాలిగా అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని నిరసన కార్యక్రమం చేసి విగ్రహానికి మెమోరాండం ఇవ్వడం జరిగింది అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ చేస్తున్న పోరాటానికి రైతు సంఘం నాయకులు మద్దతు ఇవ్వడం జరిగింది రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె అప్పారావు కె నాగేశ్వరరావు ఆదారి కృష్ణ పి శ్రీను సిఐటియు మండల కన్వీనర్ కె సోమునాయుడు అంగనవాడి టీచర్స్ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి పి నారాయణమ్మ ఎన్ వరలక్ష్మి కే పద్మ జి జయలక్ష్మి కే సత్యవతి ఎం ముచ్చలమ్మ కె హేమ పి అంబికా పాల్గొన్నారు.

గడ్డితిని బ్రతకాలా..! అంగన్వాడీలు అగ్రహం

- గడ్డి నోట్లో పెట్టుకుని వినూత్న రీతిలో నిరసన

దేవరాపల్లి, జనవరి 5 (మేజర్ న్యూస్) : కనీస వేతనాలు అమలు చేయకుంటే గడ్డితిని బ్రతకాలా.. ! అంటూ దేవరాపల్లిలో అంగన్వాడీలు నోట్లో ఎండి గడ్డి పెట్టి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడారు అంగన్వాడీలను ప్రభుత్వం రోడ్డున పడేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక ప్రక్కన సమ్మె జరుగుతూ ఉంటే అంగన్వాడీలు సెంటర్లు తాళాలు బద్దలు గోట్టడం, నోటీసులు ఇవ్వడం వంటి బెదిరింపులకు పాల్పడటం రాజ్యాంగ విరుద్ధమని తెలిపారు.అంగన్వాడీలు రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న సమ్మె 25 రోజుకు చేరుకున్నా ప్రభుత్వం పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అనేక పర్యాయాలు ప్రభుత్వానికి గ్యాస్ ఆకుకూరలు, కాయగూరలు,పోపు దినుసులకు కోట్ల రూపాయలు మిగులుతాయని ప్రీస్కూల్ పిల్లలకు బోధించ వచ్చని యూనియన్లుగా అనేక పర్యాయాలు చెప్పినప్పటికీ టేక్ హోమ్ రేషన్ ప్రవేశ పెట్టారని. మరి దీనికి సంబంధించి ఎఫ్ ఆర్ ఎస్ యాప్ అదనంగా తెచ్చి తీవ్ర సమస్యలు తీసుకు వచ్చారని తెలిపారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని తెలంగాణ ప్రభుత్వం కన్నా వెయ్యి రూపాయలు పెంచుతామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం హామీని అమలు చేయాలని, నాలుగున్నర సంవత్సరాల నుండి అనేక సార్లు సంబంధిత అధికారులకు, మంత్రులకు, ప్రభుత్వానికి తెలియజేసిన ప్పటికీ నేటికి వేతనాలు పెంచ లేదన్నారు. ఇప్పటికే అంగన్వాడి సెంటర్లో తలుపులు బద్దలు కొట్టి గ్రామ సచివాలయం ఉద్యోగులతోను వంట చేసిపెట్టడం అన్యాయమన్నారు. అంగన్వాడి సెంటర్ లో ఒక టీచర్ ఆయా మాత్రమే ప్రజలందరికీ సర్వీసు అందిస్తున్నారని ఇప్పుడేమో అనేక రకాలుగా గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న అందర్నీ తీసుకొచ్చి అంగన్వాడి సెంటర్లో పెట్టడం ప్రభుత్వానికి చిన్నతనంగా లేదా అని ప్రశ్నించారు. వెంటనే అంగన్వాడీలు సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యాక్రమంలో జి. వరలక్ష్మి, అమ్మాజీ,సన్యాసమ్మ, కోమలి, గాయత్రి,రోజా రమణి, జయ, పద్మ, సిఐటియు నాయకులు బిటి దోర, డి. వెంకన్న రైతు సంఘం జిల్లా కోశాధికారి గండినాయన బాబు తదితరులు పాల్గొన్నారు.

మిరియాల సాగుపై కళాజాత ల ద్వారా అవగాహన

పాడేరు, జనవరి 5,మేజర్ న్యూస్ :ఏజెన్సీలో మిరియాల సాగు పై స్పెసెస్ బోర్డు ఆధ్వర్యంలో కాళాజాత కార్యక్రమాల ద్వారా గిరిజన రైతులకు అవగాహన కల్పిస్తున్నామని స్పెసెస్ బోర్డు సీనియర్ ఫీల్డు అధికారి బొడ్డు కళ్యాణి చెప్పారు. శుక్రవారం గుర్రగరువు,మొదపల్లి గ్రామాల్లో కళాజాత కార్యక్రమాలు నిర్వహించి మిరియాల సాగులో సస్యరక్షణ, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పరిశుభ్రతపై రైతులకు కళాజాత ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏజెన్సీలో మిరియాల సాగును మిరింత విస్తరణకు కృషి చేస్తున్నామన్నారు. మిరియాల రైతులకు రాయితీపై మిరియాలు వలిచే యంత్రాలను రైతులకు అందించడం జరుగుతోందన్నారు. నాణ్యమైన మిరియాలు ఉత్పతిపై గిరిజన రైతులను చైతన్యం చేస్తున్నామని చెప్పారు. కళాజాతల ద్వారా వివరిస్తున్న వ్యవసాయ పద్ధతులను గిరిజన రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు . ఈ కార్యక్రమంలో మోదాపల్లి సర్పంచ్ కుర్ర మంగమ్మ, పలువురు కాపీ రైతులు పాల్గొన్నారు.

అయోధ్య రాముని అక్షింతలు ఘనంగా ఊరేగింపు

అచ్యుతాపురం జనవరి 5 మేజర్ న్యూస్:శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రం అయోధ్యలో భవ్యమైన రామ మందిరం ప్రాణ ప్రతిష్ట సందర్భంగా అయోధ్య రాముని అక్షింతలు వితరణ కార్యక్రమం శ్రీకారం చుట్టారు. విశ్వవ్యాప్తంగా 2024 జనవరి 1 నుండి 15 వరకు జరిగే శ్రీరామ పూజిత అక్షింతలు వితరణ కార్యక్రమంలో భాగంగా "సమరసతా సేవా ఫౌండేషన్" జిల్లా సభ్యులు కర్రి వాసు మరియు మండల కో కన్వీనర్ కొణతాల వెంకటరావు గార్లు ఆధ్వర్యంలో శుక్రవారం నాగులపల్లి లో అంగరంగ వైభవంగా 150 కళశాలతో నాగులాపల్లి ప్రదాన వీధుల నుండి పాటిమీద రామాలయం వరకూ ఊరేగింపు జరిగింది. ఈ సందర్భంగా ఈ అక్షింతలు పూజామందిరము లో ఉంచుకొని ప్రతిరోజు "శ్రీరామ్ జయరామ్ జయ జయ రామ్" అను మంత్రము పఠిస్తూ పూజించాలని ఈ నెల 22 వ తేదీన జరుగు ప్రాణప్రతిష్ట కార్యక్రమం మీ సమీప రామాలయాలలో జరుగు సామూహిక పూజాకార్యక్రమాలు లో పాల్గొని టివీ లో ప్రత్యక్ష ప్రసారం తిలకించాలని సాయంత్రం ప్రతీ ఒక్కరు పూజా మందిరంలో రెండు, గుమ్మానికి ఇరువైపులా రెండు ,తులసి కోట దగ్గర ఒకటి మొత్తం 5 దీపాలు వెలిగించి అనంతరం ఇంటిల్లిపాదీ అక్షింతలు తలపై వేసుకోవాలని ధర్మ రక్షా సమితి సభ్యులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ కశింకోట ఖండ ప్రచారక్ "సమరసతా సేవా ఫౌండేషన్ "యలమంచిలి ఖండ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు, సంయోజక్ బి వి రమణ ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పార్టీ అధిష్టానం నిర్ణయాన్ని కట్టుబడి ఉంటాం

ట్రైకర్ చైర్మన్ శతక. బుల్లిబాబు

పాడేరు,జనవరి 05, మేజర్న్యూస్ :వైయస్సార్ సిపి పార్టీ అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటానని కార్యకర్తలు నాయకులు తన అనుచరులు నమ్మకంతో పార్టీకి కట్టుబడి ఉండాలని ట్రైకర్ చైర్మన్ శతకా బుల్లి బాబు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నిర్ణయాన్ని కట్టుబడి ఉంటామని పార్టీ స్థాపించిన నుండి జగనన్న వెంటే ఉన్నామని తమ మనోభావాలను కూడా గుర్తించాలని కోరారు.తన అనుచరులు కార్యకర్తలు విశ్వాసంతో పార్టీ కొరకు పనిచేయాలని కోరారు.పార్టీ అధిష్టానం పునరాలోచించి తమకు సముచిత స్థానం కల్పించాలని ఆకాంక్షించారు.కార్యకర్తలు మాట్లాడుతూ తమ నాయకుడు బుల్లిబాబుని గుర్తించి పార్టీ అధిష్టానం సర్వేల ఆధారంగా గెలుపొందే అభ్యర్థులకు పాడేరు అరకు అసెంబ్లీ పార్లమెంట్ లో స్థానం కల్పించాలని కోరారు.తమ నాయకుడు బుల్లిబాబు నిర్ణయాన్ని కట్టుబడి ఉంటామని జగనన్న మరోసారి సీఎం కావాలని జగనన్నకు అండగా ఉంటామని నినదించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు అనుచరులు పాల్గొన్నారు.

ఏపీ చరిత్ర సంఘం 46వ వార్షిక సమావేశం

విశాఖపట్నం,, జనవరి 5: డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల స్వర్ణత్సోవ వేడుకల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ చరిత్ర సంఘం 46వ వార్షిక సమావేశాన్ని నిర్వహించింది. చారిత్రాక కథనాల పరి శోధనకు ఈ ఈవెంట్ వేదికగా ఉపయోగపడుతోందని ఎల్బీ కళాశాల కార్యదర్శి కరస్పాండెంట్ డాక్టర్ జి.మధుకుమార్ తెలిపారు. ప్రముఖ విద్యావేత్తలు, చరిత్రకారులు, పండితులు, పరిశోధకులను ఒకేచోట చేర్చుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పోషకుల పదాలు, పరిశోధనా పత్రాల ప్రదర్శన వుంటుందని తెలి పారు. ఈ సమావేశంలో ఏపీహెచ్సీ జనరల్ సెక్రటరీ డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి, అడ్వాయిజర్ ఆచార్య కె.లంకపల్లి బుల్లయ్య కళాశాల దాతిమ్మారెడ్డి, సెక్రటరీ ఆచార్య ఎస్.మురళీ మోహన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు డాక్టర్ కె.మూర్తి, బి.ప్రసాదరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నారా భువనేశ్వరి అమ్మ కు
విశాఖ విమానాశ్రయంలో వీడ్కోలు

. బీమిలి జనవరి 5 మేజర్ న్యూస్..:నిజం గెలవాలి కార్యక్రమానికి ఉత్తరాంధ్ర పర్యటనకు విచ్చేసి నారా చంద్రబాబు నాయుడు గారిని అన్యాయంగా అరెస్టు చేయడం వల్ల దిగ్భ్రాంతికి గురై చనిపోయిన వారి కుటుంబాలను పరామర్శించి తిరిగి అమరావతికి పయనమైన నారా భువనేశ్వరి అమ్మ గారిని విశాఖ విమానాశ్రయంలో కలిసి వీడ్కోలు పలికిన భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు,వారితోపాటు ఉత్తరాంధ్ర ఇంచార్జ్ బుద్ధ వెంకన్న,రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్,విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పళ్ళ శ్రీనివాస్ రావు, ఎమ్మెల్సీ దువ్వరపు రామారావు,మాజీ శాసనసభ్యులు విశాఖ దక్షిణ నియోజకవర్గ ఇన్చార్జ్ గండి బాబ్జి, విజయ్, ఆదారి కిషోర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

నూతన పెన్షన్ పంపిణీ చేస్తున్న
వైస్ సర్పంచ్ బుద్ధరాజు రాజేష్

అచ్యుతాపురం జనవరి 5 మేజర్న్యూస్.. మండలంలో వెదురువాడ పంచాయితీలో యలమంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు ఆదేశాలతో శుక్రవారం పెరిగిన పెన్షన్ మాజీ ఎమ్ పి పి చేకూరి శ్రీనువాసరావు, వైస్ సర్పంచ్ బుద్ధరాజు రాజేష్ చేతులు మీదుగా వెదురువాడ పంచాయితీ ఎస్ సి కోలనిలో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్ వి రాహుల్, వార్డు సభ్యులు మైలపల్లి అమ్మోజి, గంగూలీ శ్రీను,రంగాల రాజు, వాలంటీర్లు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దుర్గా దేవి అమ్మవారి ఊరేగింపు

అచ్యుతాపురం జనవరి 5 మేజర్న్యూస్.. మండలంలో చోడపల్లి గ్రామంలో బావాని భక్తులు ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా దేవి అమ్మవారిని దీక్షలు పూర్తి చేసికొని ఇడుముళ్ళ కట్టి కోని అమ్మవారిని గురు భావాని కుక్కుర సత్యనారాయణ ఆధ్వర్యంలో పూర వీధుల్లో ఘనంగా ఊరేగించారు.అనంతరం శ్రీ చోడమాంబిక అమ్మవారి చెరువులో నిమజ్జనం చేశారు.

హెరిటేజ్ డైరీ పాడి
రైతులకు సంక్రాంతి బోనాస్ పంపిణీ

అచ్యుతాపురం జనవరి 5 మేజర్న్యూస్....హెరిటేజ్ డైరీ పాడి రైతులకు సంక్రాంతి బోనస్సు 3.65 (3 కోట్లు 65 లక్షలు) హెరిటేజ్ డైరీ జోనల్ మేనేజర్ వి దివాకర్ రావు విడుదల చేశారుఅచ్యుతాపురం హెరిటేజ్ డైరీ కి హెరిటేజ్ డైరీ జోనల్ మేనేజర్ వి. దివాకర్ రావు మేజర్.అచ్యుతాపురం ప్లాంట్ పరిశీలించి ఆయన అనకాపల్లి జిల్లా పాడి రైతులందరికీ సంక్రాంతి బోనస్ 6.65 కోట్లు,(6 కోట్ల 65 లక్షలు) విడుదల చేసినట్లు తెలిపారు అంతేకాకుండా ఆయన మాట్లాడుతూ పాడి రైతులందరికీ ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఏప్రిల్ 2023 నుండి సెప్టెంబర్ 2023 వరకు ఆరు నెలలు బోనస్ 6 కోట్లు 65 లక్షలు విడుదల చేసినట్లు తెలిపారు హెరిటేజ్ డైరీ రీజనల్ మేనేజర్ పి .నాగ అప్పారావు గారు మాట్లాడుతూ హెరిటేజ్ డైరీ ఎప్పుడు దు పాడి రైతులకు అండగా ఉంటుందని హెరిటేజ్ డైరీ లో పాలు సరఫరా చేస్తున్న ప్రతి పాడి రైతుకు హెరిటేజ్ డైరీ నుంచి తాడు రైతులకు రుణాలు సదుపాయం మరియు కృత్రిమ గర్భధారణ రాయితీ పైన రూపాయలు 50/లకే చెయ్యబడును అదేవిధంగా కృత్రిమ గర్భధారణ (ఆడ దూడ పోట్టేటందుకు) రాయితీ పైన 500 రూపాయలు లకు చెయ్యబడును హెరిటేజ్ డైరీ అన్ని విధాలుగా రైతు కష్టాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు అంతేకాకుండా హెరిటేజ్ డైరీ లో సభ్యత్వం ఉన్న పాడిరైతుకు యాక్సిడెంట్లో మరణించినట్లయితే రెండు లక్షల రూపాయలు అదేవిధంగా సహజం సహజంగా మరణిస్తే అయితే 50 వేల రూపాయలు అందిస్తున్నట్లు రీజనల్ మేనేజర్ పి నాగప్పారావు తెలిపారు ఈ కార్యక్రమంలో హెరిటేజ్ డైరీ మేనేజర్ కూంద్రపు శేషు అదే విధంగా మేనేజర్లు పాడి రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

నూతన పెన్షన్ దారులు జగన్ పోటోకు పాలాభిషేకం

అచ్యుతాపురం జనవరి 5 మేజర్న్యూస్.. మండలంలో చోడపల్లి సచివాలయం వద్ద నూతనంగా పెన్షన్ 3000 చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి గ్రామ సర్పంచ్ గండిపోయిన బాను వెంకట్ ఆధ్వర్యంలో జరిగిన పెన్షన్ పథకంలో లబ్దిదారులుతో కలిసి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్ పి పి వడిశల శ్రీనువాసరావు, మాజీ సర్పంచ్ కర్రి అప్పారావు, వాలంటీర్లు మరియు గ్రామ ప్రజలు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ కానుక
ప్రారంభించిన ఎమ్మెల్యే గొర్ల కిరణ్

లావేరు డిసెంబర్ 5 మేజర్ న్యూస్ స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈరోజు స్థానిక ఎమ్మెల్యే గొర్ల కిరణ్ పెన్షన్ కానుక ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 3000 రూపాయలు చేస్తానని చెప్పిన హామీలు ఈరోజు నెరవేర్చుకున్నారని తెలిపారు అదే విధంగా పెన్షన్ అవ్వ తాతలకు ఎంతో ముఖ్య పథకమని వివరించారు అదేవిధంగా రానున్న రోజుల్లో మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు రొక్కం బాలకృష్ణ జడ్పిటిసి మీసాల సీతమ్మ నాయుడు వైసీపీ కన్వీనర్ మీసాల శ్రీను తదితరులు పాల్గొన్నారు

అర్హులైన 258 మందికి కొత్తగా సంక్షేమ పథకాలు మంజూరు

- ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

రావికమతం, జనవరి 5, మేజర్‌న్యూస్: అర్హులై ఉండి వివిధ రకాల సాంకేతిక కారణాలతో నిలిచిపోయిన నియోజకవర్గంలో 258 మందికి సంక్షేమ పథకాలు మంజూరు అయ్యాయని ప్రభుత్వ విప్ చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ తెలిపారు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమ్మఒడి ఈబిసీ నేస్తం కాపు నేస్తం వాహన మిత్ర చేదోడు తదితర పథకాలకు దరఖాస్తు చేసి వివిధ సాంకేతిక కారణాల వలన నేటికీ మంజూరు కానీ వారి అభ్యంతరాలు సవరించి చోడవరం నియోజవర్గంలో 258 మందికి 37 లక్షల71 వేల 271 రూపాయలు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు వీటిని లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు నేరుగా బదిలీ చేయడం జరుగుతుందని ధర్మ శ్రీ తెలిపారు. తమ ప్రభుత్వంలో రాజకీయాలకు వర్గాలకు కులాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నామన్నారు ఇంకను అర్హులు ఎవరైనా సంక్షేమ పథకాలు మంజూరు కానీ వారు ఉన్నయెడల తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎంపీపీ పైలరాజు మండల పార్టీ అధ్యక్షులు ముక్కా మహాలక్ష్మి నాయుడు, మండల సచివాలయ కన్వీనర్ కంచిపాటి జగన్నాధ రావు రావికమతం జిల్లా పరిషత్ హై స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ కొసిరెడ్డి ప్రసాద్ శీలం శంకర్రావు తలారి ఆదిమూర్తి సర్పంచ్ కొనలోవరాజు మరుపాక సూపర్ సర్పంచ్ పండ్రూరి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

శ్రీమోదమాంబ ఆలయానికి 25వేల విరాళం అందజేసిన రాయపురెడ్డి కృష్ణ

వి మాడుగుల, జనవరి 5, మేజర్‌న్యూస్: మాడుగుల మండలం ఎం.కోడూరు గ్రామంలో వెలసిన శ్రీశ్రీ మోదకొండ అమ్మవారి ఆలయం వద్ద నూతనంగా నిర్మించిన గాలిగోపురానికి మాడుగుల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త రాయపరెడ్డి కృష్ణ 25వేల రూపాయలు విరాళాన్ని గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావుకు చెక్కు రూపంలో అందజేశారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ కృష్ణకు కండువా వేసి మెమోంటోను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల మండల నాయకులు శివాజీ, అప్పన్న ప్రసాద్, ఎం.కోడూరు గ్రామజనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

సీఎం జగన్ ఫ్లెక్సీకి పాలాభిషేకం

గొలుగొండ, జనవరి 5, మేజర్‌న్యూస్: సిఎం జగన్ ఇచ్చిన మాట నిలబట్టుకున్నారని సిహెచ్.నాగాపురం సర్పంచ్ యలమంచిలి రఘురామచంద్రరావు అన్నారు. శుక్రవారం గ్రామంలో లబ్ధిదారులతో కలిసి సిఎం జగన్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాదయాత్రలో పింఛన్‌ను 3వేలకు పెంచుకుంటూ పోతానని హామీ ఇచ్చారన్నారు. ఆ హామీ నేడు అమలు చేసి 3వేలు పింఛన్ అందించారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు..!

మాకవరపాలెం, జనవరి 5, మేజర్‌న్యూస్: జాతీయ పశువ్యాధి నియంత్రణలో భాగంగా చేపట్టిన పశువులకు టీకాలు వేసే కార్యక్రమాన్ని మండలంలోని బూరుగుపాలెం గ్రామంలో ఎంపిపి రుత్తల సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ పాడి రైతులు తప్పనిసరిగా తమ పశువులకు టీకాలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి అధికార ప్రతినిధి భీమిరెడ్డి గోవిందరావు, నాయకులు కరక లక్ష్మణ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నాటు సారా తో వ్యక్తి అరెస్టు



రావికమతం, జనవరి 5, మేజర్‌న్యూస్: మండలంలో పిల్లవానిపాలెం గ్రామానికి చెందిన వ్యక్తి 20 లీటర్ల నాటు సారా తో పట్టు బడ్డారని రావికమ తం ఎస్సై ఉ మామహేశ్వరరావు తెలిపారు. నాటు సారా నిర్మూలన లో భాగంగా తమ సిబ్బంది నిత్యం స్టేషన్ పరిధిలో గాలింపు చర్యలు చేపడుతున్నారన్నారు పిల్లవాని పాలెంలో జోరుగా నాటు సారా అమ్మకాలు కొనసాగుతున్నట్టు అందిన సమాచారం మేరకు శుక్రవారం తమ సిబ్బందితో క్రమంలో తనిఖీలు చేపట్టగా బుదిరెడ్ల శివ వద్ద 20 లీటర్ల నాట్ సారా కనుగొన్నమన్నారు ఈ మేరకు అతని నుంచి సారా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని తెలిపారు.

విధులు బహిష్కరించి పారిశుద్ధ్య కార్మికులు నిరసన

గొలుగొండ, జనవరి 5, మేజర్‌న్యూస్: గొలుగొండ మండలం ఏజెన్సీ లక్ష్మీపురంలో పారిశుద్ధ్య కార్మికులు శుక్రవారం నుంచి విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా వారు సచివాలయం వద్ద నిరసన తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తమకు ఇస్తున్న రూ.6వేల జీతాన్ని రూ.18వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు విధుల్లోకి చేరేది లేదని స్పష్టం చేశారు.

10.30 కోట్ల రూపాయలతో 8 గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రారంభం

15.50 కోట్ల రూపాయల పనులకు శంకుస్థాపన

వి మాడుగుల, జనవరి 5, మేజర్‌న్యూస్: భవిష్యత్తు తరాల వారి సొంత అవసరాలను తీర్చుకునే సామర్థ్యానికి రాజీ పడకుండా, ప్రస్తుత అవసరాలను తీర్చే విధంగా అభివృద్ధి పనులను చేపట్టామని, వాటిని ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. వడ్డాది – పాడేరు, ఆర్ అండ్ బి రోడ్డు పెట్రోల్ బంక్ నుండి తర్రా లక్ష్మీనారాయణ వారి కల్లాల వరకు వీరవల్లి, పోతనపూడి అగ్రహారం మీదుగా 1.90 లక్షల రూపాయలతో నిర్మించిన తారు రోడ్డును మంత్రి ప్రారంభించారు. 35 లక్షల రూపాయలతో గణేష్ కాలనీలో నిర్మించిన డ్రైనేజీలు, 1.8 కోట్లతో హై స్కూల్ కాలనీలో ఏర్పాటు చేసిన సీసీ రోడ్లు డ్రైనేజీలను, పోతనపూడి గ్రామంలో 68 లక్షల రూపాయలతో నిర్మించిన సచివాలయం, ఆర్బికే భవనాలను, 1.90 కోట్ల రూపాయలతో వీరవల్లి పోతనపూడి మీదుగా బంగారు మెట్టుకు పక్కా రోడ్డును, 10లక్షలతో ఎం.కోడూరులో ఆయుష్ ఆసుపత్రి సంబంధించిన నాడు నేడు అభివృద్ధి పనులు, 2.55 కోట్లతో ఎల్బీ పట్నం నుండి కేఎల్బి పట్నం కెఎల్‌బి.పట్నం నుండి మాడుగుల వరకు రోడ్డు 70 లక్షలతో మాడుగుల పట్టణంలో దేవి ఆలయం నుంచి మోదమాంబ కాలనీ వరకు సిసి రోడ్డు డ్రైనేజీ ప్రారంభోత్సవం చేశారు. ౯ 5 లక్షల రూపాయలతో ఎం.కోడూరులో పశువైద్య శాల భవనాన్ని ప్రారంభించారు. అలాగే అత్యంత సుందరంగా 1.40 కోట్ల రూపాయలతో నిర్మించిన పంచాయతీరాజ్ అతిథి గృహాన్ని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ప్రారంభించారు. రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఉద్యానవన శాఖ సౌజన్యంలో శ్రీమోదమంబా గొర్రెలు మేకలు రైతుల ఉత్పత్తిదారుల సంస్థ 1.40 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన పంటల సేకరణ కేంద్రము–శీతాల గిడ్డంగులు కోల్డ్ స్టోరేజ్ కేంద్రాన్ని ఎంపి భీశెట్టి సత్యవతి ప్రారంభించారు. 15.50 కోట్ల రూపాయల పనులకు శంకుస్థాపన మాడుగుల నుండి డి.గొటివాడ వళ్ళ రోడ్డుకు ౯6.50 కోట్లతో రూపాయలతో నూ, ఘాట్ రోడ్డు జంక్షన్ లో 9కోట్ల రూపాయలతో కింతలి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఎం.కోడూరులోని శ్రీ శ్రీ శ్రీ మోదమంబ అమ్మవారి గాలిగోపురం కలశ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయకమిటి వారు మంత్రిని ఘనంగా సన్మానించారు.

మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణస్వీకారం:

మాడుగులలో నూతనంగా ఏర్పాటు చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సేనాపతి కొండలరావు డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, ఎంపీ సత్యవతి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రమణమ్మ, ఎంఎ ౯పీ పెదబాబు, జిల్లా వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు అనురాధ, మండల పార్టీ అధ్యక్షులు రాజారామ్ పలువురు ప్రజాప్రతినిధులు, మండల గ్రామ స్థాయి అధికారులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం రవాణా చేస్తున్న వ్యక్తిని పట్టుకున్న ఎస్ఐ

బుచ్చయ్యపేట, జనవరి 5, మేజర్‌న్యూస్: మండలంలో వడ్డాది గ్రామంలో గురువారం రాత్రి ఎస్.ఐ డి.ఈశ్వరరావు మరియు వారి సిబ్బంది తో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు భాగంగా అక్రమంగా ఎక్కువ మోతాదులో మద్యం తరలిస్తున్న వ్యక్తిని పట్టుకున్నారు. ఆ వ్యక్తి నుంచి 93 మద్యం సీసాలు, 6 బీరు సీసాలు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. అనంతరం పట్టుబడ్డ వ్యక్తి పై కేసు నమోదు చేసి శుక్రవారం రిమాండ్ కు తరలించారు. ఇలాంటి పెద్ద ఎత్తులో మద్యం రవాణా చేస్తున్న వ్యక్తుల పై కఠిన చర్యలు తప్పవని ఎస్.ఐ డి.ఈశ్వరరావు హెచ్చరించారు. అలాగే బుచ్చయ్యపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని వారిపై కేసు నమోదు చేశారు. నూతనంగా వచ్చిన బుచ్చయ్యపేట ఎస్సై దూకుడు ప్రదర్శిస్తున్నారు.

పెన్షన్ కానుక ప్రారంభించిన ఎమ్మెల్యే గొర్ల కిరణ్

లావేరు, జనవరి 5, మేజర్‌న్యూస్: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈరోజు స్థానిక ఎమ్మెల్యే గొర్ల కిరణ్ పెన్షన్ కానుక ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 3000 రూపాయలు చేస్తానని చెప్పిన హామీలు ఈరోజు నెరవేర్చుకున్నారని తెలిపారు అదే విధంగా పెన్షన్ అవ్వ తాతలకు ఎంతో ముఖ్య పథకమని వివరించారు అదేవిధంగా రానున్న రోజుల్లో మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు రొక్కం బాలకృష్ణ జడ్పిటిసి మీసాల సీతమ్మ నాయుడు వైసీపీ కన్వీనర్ మీసాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్ర లబ్ధిదారులకు గుడ్లు పాలు పంపిణీ

రావికమతం, జనవరి 5, మేజర్‌న్యూస్: ఎట్టకేలకు అంగన్వాడి కేంద్రాలు తెరచి లబ్ధిదారులకు పాలు గుడ్లు పంపిణీ శుక్రవారం నుంచి ప్రారంభించారు. అంగన్వాడి సిబ్బంది గత 25 రోజులుగా నిరవధిక సమ్మెలో పాల్గొనడంతో అంగన్వాడి కేంద్ర లబ్ధిదారులు అయిన గర్భిణీలు, బాలింతలు కిషోర్ బాలికలు మూడేళ్ల లోపు బాల బాలికలకు పోషకాహారం పంపిణీ నిలిచిపోయిన విషయం తెలిసిందే. శుక్రవారంనాడు రావికమతం సచివాలయ పోలీస్ ఎం వనజ రావికమతంలో అంగన్వాడి కేంద్రం తెరిచి లబ్ధిదారులకు సమాచారం అందజేసి గుడ్లు పాలు పంపిణీ చేశారు.

పుత్తడిగైరంపేటలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రారంభం

గొలుగొండ, జనవరి 5, మేజర్‌న్యూస్: జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలని గొలుగొండ జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు అన్నారు. శుక్రవారం గొలుగొండ మండలం పుత్తడిగైరంపేట గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి వైయ–స్.జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామాలలో ప్రతి ఒక్కరి ఆరోగ్య విషయాలను క్షుణ్ణంగా తెలుసుకొని అనారోగ్య కారణాలతో బాధపడుతున్న వారికి సరైన వైద్య సదుపాయం అందించేందుకు గాను ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గజ్జలపు మణికుమారి, మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, స్థానిక సర్పంచ్ పత్తి రమణ, గొలుగొండ వైద్యాధికారి డాక్టర్ శ్యామ్‌కుమార్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఆదిమ జాతి గిరిజన గ్రామాల్లో సకల సౌకర్యాలు

అరకులోయ, జనవరి 5, మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయమహా అభియాన్ పథకం ద్వారా ఆదిమ జాతి గిరిజన గ్రామాల్లో సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్టు కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ డిప్యూటీ సెక్రటరీ మనోజ్ కుమార్ సింగ్ తెలిపారు. అరకులోయ మండలంలోని పాత, కొత్త భలుగుడ గ్రామాల్లో ఆయన శుక్రవారం పర్యటించారు. పి వి టి జి గ్రామాలను సందర్శించిన ఆయన ఆ గ్రామాల స్థితిగతులను క్షుణంగా పరిశీలించి, పాఠశాల విద్యార్థుల విద్యాభ్యాసంపై ఆరా తీశారు. ఈసందర్భంగా కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ డిప్యూటీ సెక్రటరీ మనోజ్ కుమార్ సింగ్ మాట్లాడుతూ పి వి టి జి గ్రామాల్లో అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రధానమంత్రి జన్మన్ పథకంతో పివిటిజీ గ్రామాలు అభివృద్ధి చెందనున్నట్టు ఆయన చెప్పారు. ఆదిమ జాతి గిరిజనులకు ఉచితంగా ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు ఆయుష్మాన్ కార్డులు అందజేస్తామన్నారు. పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ మాట్లాడుతూ ఐటీడీఏ పరిధిలోని 1597 ఆదిమ జాతి గిరిజన గ్రామాలలో సమగ్ర సర్వే జరుగుతుందన్నారు. అధికారుల నిర్వహిస్తున్న సర్వేకు పివిటిజీలు సహకరించి తమ పేర్లను నమోదు చేయించుకోవాలని ఆయన సూచించారు. పివి టీజీ గ్రామాల్లో తాగునీటి సదుపాయం విద్యుత్ సౌకర్యం రహదారుల నిర్మాణం తదితర సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ గ్రామాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 25 లక్షల రూపాయలతో ఆరోగ్య సమస్యలు పరిష్కరించనున్నట్టు ఆయన తెలిపారు. ఈ నెల 15వ తేదీన ఆదిమ జాతి గిరిజనులతో ప్రధానమంత్రి వర్చువల్ ఇంటరాక్ట్ అవుతారన్నారు. అంతకుముందు కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ డిప్యూటీ సెక్రటరీ పద్మాపురం ఉద్యానవన కేంద్రంలో మొక్కలు నాటారు. గిరిజన మ్యూజియంలో సందర్శించి ఆదివాసీల కళాఖండాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వివిఎస్.ప్రభాకర్, ఎం.వెంకటేశ్వరరావు, టిసిఆర్ అండ్ టి ఏం జి. చినబాబు, పిడి బి.బాబు, ఈ ఈ లావణ్య కుమార్, ఆర్డబ్ల్యూఎస్. ఈ ఈ. లీలా కృష్ణ, ఐసిడిఎస్ పిడి. సూర్యలక్ష్మి, స్థానిక ఎంపీడీవో సిహెచ్. వెంకటేష్, తహసీల్దార్ ఏ. వేణుగోపాల్, సి డి ఎం రవితేజ, స్థానిక సీడీపీఓ శారద, పద్మాపురం ఉద్యానవన కేంద్రం మేనేజర్ ఎల్. బొంజుబాబు తదితరులు పాల్గొన్నారు.

సి ఎల్ సి చర్చ్ సంస్థ ప్రతినిధులు విద్యార్థులకు స్టీల్ కంచాలు పంపిణీ

బుచ్చయ్యపేట, జనవరి 5, మేజర్‌న్యూస్: మండలంలో రాజాం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు సి ఎల్ సి చర్చ్ సంస్థ ప్రతినిధులు శుక్రవారం స్టిల్ కంచాలు, గ్లాసులు పంపిణీ చేశారు. అనంతరం సంస్థ అధినేత మహంతి మాట్లాడుతూ... పేద విద్యార్థులకు మరియు పేద ప్రజలకు మా సంస్థ నుంచి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామని తెలిపారు. అందులో భాగంగానే ఈరోజు రాజాం గ్రామంలో విద్యార్థులకు స్థానిక సర్పంచ్ మరిసా నాని కోరిక మేరకు విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ మా దృష్టికి తీసుకురావడంతో మేము ఈ కార్యక్రమం చేసామని అన్నారు. అనంతరం ఆయనతోపాటు ఫారిన్ కంట్రీ నుంచి విచ్చేసిన సంస్థ ప్రతినిధులను విద్యార్థులకు మరియు ఆ ప్రాంత ప్రజాప్రతినిధులకు పరిచయం చేశారు. అనంతరం వారిని గ్రామ సర్పంచ్ మరియు గ్రామ నాయకులు సాలువాతో సత్కరించారు. అనంతరం విశాఖ డైరీ డైరెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎన్నో త్రాగునీరు చేతి బోరు లు వేయించిన ఘనత ఒక సిఎల్సి చర్చి అధినేత మహంతి కే దక్కుతుందని అన్నారు. అదేవిధంగా పేద విద్యార్థులకు ఇలాంటి మంచి కార్యక్రమం చేయడం ఎంతో శుభదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మరిసా నాని, వైస్ ఎంపీపీ గొంపా చిన్నబాబు, రాష్ట్ర రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి కొల్లిమల్లి అచ్చంనాయుడు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

పంచాయితీలకు నేరుగా కేంద్ర ప్రభుత్వ మే నిధులు ఇవ్వాలి

- కవ్వగుంట సర్పంచ్ దాసరి సూర్య కుమారి

రావికమతం, జనవరి 5, మేజర్‌న్యూస్: గ్రామ పంచాయితీల అభివృద్ధికి గతంలో మాదిరిగా కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని కవ్వగుంట సర్పంచ్ దాసరి సూర్యకుమారి డిమాండ్ చేశారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లో భాగంగా శుక్రవారం కవ్వగుంట గ్రామంలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు బహిరంగ సమావేశం ఏర్పాటు చేశారు. దీనిలో పాల్గొన్న సర్పంచ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు పై ప్రజలకు అవగాహన కల్పించడం సమంజసమే నన్నారు. అయితే గతంలో గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం నేరుగా నిధులు మంజూరు చేసేదన్నారు ప్రస్తుత ప్రధానమంత్రి రెండవసారి అధికారం చేపట్టాక ఈ పద్ధతి నిలిపివేయడంతో గ్రామ పంచాయతీల అభివృద్ధి నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు దీనిని తిరిగి పునరుద్దించాలని ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వానికి పంపాలని అధికారులు ఆమె కోరారు. బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ గల్లా రాజేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉజ్వల –2 పథకంలో నేటికీ వంట గ్యాస్ కనెక్షన్ లేని వారు ఉచితంగా కనెక్షన్ పొందవచ్చునని తెలిపారు ఈ కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ఆయా శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.

అయోధ్య రాముని అక్షింతలు ఊరేగింపు

అచ్చుతాపురం, జనవరి 5, మేజర్‌న్యూస్: శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రం అయోధ్యలో భవ్యమైన రామ మందిరం ప్రాణ ప్రతిష్ట సందర్భంగా అయోధ్య రాముని అక్షింతలు వితరణ కార్యక్రమం శ్రీకారం చుట్టారు. విశ్వవ్యాప్తంగా 2024 జనవరి 1 నుండి 15 వరకు జరిగే శ్రీరామ పూజిత అక్షింతలు వితరణ కార్యక్రమంలో భాగంగా "సమరసతా సేవా ఫౌండేషన్" జిల్లా సభ్యులు కర్రి వాసు మరియు మండల కో కన్వీనర్ కొణతాల వెంకటరావు గార్లు ఆధ్వర్యంలో శుక్రవారం నాగులపల్లి లో అంగరంగ వైభవంగా 150 కళశాలతో నాగులాపల్లి ప్రదాన వీధుల నుండి పాటిమీద రామాలయం వరకూ ఊరేగింపు జరిగింది. ఈ సందర్భంగా ఈ అక్షింతలు పూజామందిరము లో ఉంచుకొని ప్రతిరోజు "శ్రీరామ్ జయరామ్ జయ జయ రామ్" అను మంత్రము పఠిస్తూ పూజించాలని ఈ నెల 22 వ తేదీన జరుగు ప్రాణప్రతిష్ట కార్యక్రమం మీ సమీప రామాలయాలలో జరుగు సామూహిక పూజాకార్యక్రమాలు లో పాల్గొని టివీ లో ప్రత్యక్ష ప్రసారం తిలకించాలని సాయంత్రం ప్రతీ ఒక్కరు పూజా మందిరంలో రెండు, గుమ్మానికి ఇరువైపులా రెండు ,తులసి కోట దగ్గర ఒకటి మొత్తం 5 దీపాలు వెలిగించి అనంతరం ఇంటిల్లిపాదీ అక్షింతలు తలపై వేసుకోవాలని ధర్మ రక్షా సమితి సభ్యులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ కశింకోట ఖండ ప్రచారక్ "సమరసతా సేవా ఫౌండేషన్ "యలమంచిలి ఖండ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు, సంయోజక్ బి వి రమణ ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పాడి రైతులుగా లికుంటువ్యాధి పై అప్రమత్తంగా ఉండాలి

- టీకా కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ రామారావు

- కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి డాక్టర్ సురేష్ కుమార్

గరుగుబిల్లి, జనవరి 5, మేజర్‌న్యూస్: పాడి రైతులు పశువు లకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించ డంతోపాటు ఈవ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని మండ ల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు అన్నారు.జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం లో భాగంగా మండల పశుసంవ ర్ధకశాఖ ఆధ్వర్యంలో నిర్వహిం చిన గాలికుంటు వ్యాధిటీకాల కార్యక్రమమును మండల పరిధిలోని మరుపెంట గ్రామం లో ఎంపీపీ రామారావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గాలికుం టువ్యాధి నివారణకు టీకాలు ఒక్కటే మార్గమని పేర్కొన్నారు. గరుగుబిల్లి ఏరియా పశువైద్య శాల సహా య సంచాలకులు డాక్టర్ బి గణపతిరావు మాట్లా డుతూ గాలికుం టు వ్యాధి నివా రణకు సంబంధించి పశు వులకు టీకాలు వేయడంఎంతో ఉపయోగమని పేర్కొన్నా రు. అదేవిధంగా వ్యాధిసోకిన పాడిపశువుల్లో తగ్గేపాల ఉత్ప త్తిని శాశ్వతంగా నివా రించవ చ్చునారు.మండల పశుసం వర్ధకశాఖఅధికారి డాక్టర్ ఎస్ సురేష్ కుమార్ మాట్లాడుతూ జాతీయ పశువ్యాధి నియంత్ర ణ పథకంలో భాగంగా పశువు లకుటీ కాలు వేయడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకో వాలని కోరారు.ఈకార్యక్రమం లోజూనియర్ వెటర్నరీ అధికారి శ్రీరాములునాయుడు, వెంకటి, పైడిరాజు, గణేష్ పాల్గొన్నారు.

జీ తెలుగు డ్రామా జూనియర్స్ సీజన్ 7 ఆడిషన్స్ ప్రారంభం

విశాఖపట్నం, 04 డిసెంబర్ 2023: జీ తెలుగు ప్రతిష్టాత్మక కార్యక్రమం డ్రామా జూనియర్స్ సరికొత్త సీజన్తో %టఎ% ముందుకు వచ్చేస్తోందని మీడియా ప్రతినిధి తెలిపారు ఈసారి తెలుగు రాష్ట్రాల్లోని పిల్లలతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన పిల్లలకు అవకాశం కల్పిస్తోందని . చిన్న పిల్లల్లో నటనా ప్రతిభను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో డ్రామా జూనియర్స్ సీజన్ 7 ప్రారంభించేందుకు సన్నాహాలు ప్రారంభించిందన్నారు . ఇప్పటికే విజయవంతంగా 6 సీజన్ల ను పూర్తి చేసుకున్న డ్రామా జూనియర్స్ మరో సీజన్తో తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోందని 3 నుంచి 13 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఇదే సువర్ణావకాశమన్నారు పిల్లల్లోని ప్రతిభను గుర్తించి వారి భవిష్యత్తుకు బాటలు వేసేందుకు జీ తెలుగు మీకు అవకాశం అందిస్తోందని . పిల్లలకు డ్యాన్స్, పాటలు పాడటం, నటన, మ్యాజిక్ ట్రిక్స్, మార్షల్ ఆర్ట్స్ తో పాటు మరేదైనా టాలెంట్ ఉన్నా ఇదే చక్కని అవకాశమన్నారు ప్రపంచవ్యాప్తంగా వివిధ నేపథ్యాలు, జీవనశైలిలో ఎదుగుతున్న ప్రతిభావంతమైన పిల్లలను గుర్తించే లక్ష్యంతో జీ తెలుగు ఛానల్ ఈ అవకాశాన్ని అందిస్తోందన్నారు జీ తెలుగు పాపులర్ షో డ్రామా జూనియర్స్ సీజన్ 7 ఆడిషన్స్ తో మునుపెన్నడూ లేని విధంగా బిగ్ స్టేజ్ పై మెరిసే ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలంటే మీరు చేయాల్సిందేంటంటే.. పిల్లల్లోని టాలెంట్ని ప్రతిబింబించేలా 2 నిమిషాల నిడివి గల వీడియోను %ణతీఖిఖిజీబఅఅశీతీయా7ూబఎఱ్అశీఅం. ౨పవ5.ఎశీఎ% లో పోస్ట్ చేయాలి. లేదా 9100054301 నెం.కు వాట్సాప్ చేయాలి అన్నారు. %ఎతీఖిఖియిబఅఅశీతీంఖుంశీఅ7ఏస్త్రఖిఅశ్రీ.ఎశీఎ% కూడా పంపించవచన్నారు

పెన్షన్ పెంచిన సీఎం జగన్ నే గెలిపించాలి

పెన్షన్ పంపిణీలో ఎంపీపీ గేదెల

లక్కవరపుకోట,జనవరి5(మేజర్‌న్యూస్)ఏపీ సీఎం వై ఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం అవ్వాతాతలకు 3000 వేలు పెన్షన్ పెంచి ఇస్తున్నారని ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు అన్నారు శుక్రవారం లక్కవరపుకోట మండలం లక్కవరపుకోట గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ మాట్లాడుతూ ఏదైతే గౌరవ ముఖ్యమంత్రివర్యులు సుదీర్ఘ పాదయాత్రలో చెప్పిన విధంగా అవ్వ తాతలకు పెన్షన్ దశలవారీగా పెంచు కుంటూ పోతామని చెప్పిన విధంగా అవ్వ తాతల కళ్ళల్లో ఆనందాలు చూడడానికి పెన్షన్ పెంచడం జరిగింది.అని మాట నిలబెట్టుకునే గొప్ప నాయకుడు అయినా వై ఎస్ జగన్ ని వచ్చే ఎన్నికల్లో ఓటు వేసి గెలిపిం చాలని కోరారు.ఈకార్యక్రమంలో ఎక్స్ సర్పంచ్ జెడికె రాజు, పాల్గొనడం జరిగింది.సచివాలయ సిబ్బంది ప్రసాద్ సత్యవేణి తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య సేవలు-ఎమ్మెల్యే

బాడంగి,జనవరి5(మేజర్‌న్యూస్):మండలంలోని ముగడ గ్రామ సచివాలయ పరిధిలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్ -2 క్యాంప్ ను శుక్రవారం బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పల నాయుడు సందర్శించి,వైద్యులతో మాట్లాడి అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ మోహన్ రెడ్డి వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తూ ప్రజలకు మరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. విద్యా,వైద్య రంగాలకు సంబంధించి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ కనబరచడటమే కాకుండా ఏటా వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని,పెరిగిన జనాభా,వైద్య అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామంలో వైయస్సార్ హెల్త్ సెంటర్లను నిర్మించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలన్నదే లక్ష్యమన్నారు.జగనన్న ఆరోగ్య సురక్ష మొదటి విడత విజయవంతం కావడం.ప్రజల నుంచి మంచి స్పందన లభించడంతో రెండో విడతను ప్రారంభించారన్నారు ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు తాజా మాజీ ప్రజాప్రతినిధులుతదితరులు పాల్గొన్నారు.

ఆర్ ఓ ప్లాంట్ పశ్నిచేయక త్రాగు నీటికి ఇబ్బంది

లక్కవరపుకోట,జనవరి5(మేజర్‌న్యూస్)మండల కేంద్రం లోని జడ్పీ ఉన్నత పాఠశాలలో నాడు నేడు పదకము ద్వారా ఏర్పాటు చేసిన రక్షిత మంచినీటి ప్లాంట్ పని చేయని కారణముగా విద్యార్థులు స్కూల్ బయట బోరింగుల వద్ద నీరు తాగుతూ ఇబ్బంధీ పడుతున్నారు ఆర్ ఓ ప్లాంట్ చెడి పోయి చాలా రోజులు అయినా బాగుచేయించే చర్యలు తీసుకోక పోవడము వలనే విద్యార్థులు మంచినీటి కోసం ఇబ్బంది పడుతున్నారని తెలుస్తుంది అయితే దీనిపై ఎచ్ ఎం వేణుగోపాల రావు ని వివరన అడుగగా సీపీఎం సెంట్రల్ ప్రొక్యూర్ మెంట్ టీం కి పిర్యాదు చేయగా ఒకసారి వచ్చి రిపేర్ చేస్తే వచ్చి బాగు చేసారని మళ్లి రిపేర్ వచ్చింది అని సొంత నిధులతో బాగు చేయించే ప్రయత్నం చేసిన ఫలితం లేక మళ్లి సెంట్రల్ ప్రొక్యూర్ మెంట్ టీం కి పిర్యాదు చేశామని సమస్య పరిష్కరించే దిశగా గట్టి ప్రయత్నం చేస్తున్నట్లు ఎచ్ ఎం తెలిపారు పిల్లలకు అవసర మెయిన్ మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు ఎచ్ ఎం తెలిపారు.

అంగన్వాడీల పోరాటానికి టీడీపీ అండగా ఉంటుంది

మాజీమంత్రి సుజయ

బొబ్బిలి,జనవరి5(మేజర్‌న్యూస్):అంగన్వాడీల పోరాటానికి టీడీపీ అండగా ఉంటుందని మాజీ మంత్రి సుజయకృష్ణ రంగారావు అన్నారు. అంగన్వాడీల పోరాటానికి శుక్రవారం మాజీమంత్రి, టీడీపీ నాయకు లు మద్దతు ప్రకటించారు. అంగన్వాడీల నిరసన శిబిరాన్ని టీడీ పీ నాయకులతో కలిసి మాజీ మంత్రి సుజయకృష్ణ రంగారా వు సందర్శించి మద్దతు ప్రక టించారు. ఈసందర్భంగా ఆ యన మాట్లాడుతూ వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో లబ్ది కోసం హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు అమలు చేయకపోవడం అన్యాయమన్నారు. ఎన్నికల హామీను అమలు చేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై ఉందన్నారు. ఐదేళ్ల సమయం లో అంగన్వాడీలు సమస్యను పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. తాడేపల్లి ప్యాలస్ నుంచి బయటకు రాని సీఎం ఎన్నికల్లో బయటకు రావడం తప్పనిసరి పరిస్థితుల్లో అంగన్వాడీలు బయటకు వచ్చారన్నారు. ఇసుక అక్రమ తవ్వకాలు,జగనన్న కాలనీ పేరుతో ముఖ్యమంత్రి, మంత్రులు జేబులు నింపుకొంటున్నారని విమర్శించారు. సీఎం జగన్మోహన్ రెడ్డిక పరివాలని చేతకదాని ఆరోపించారు. దోపిడీని ఆపితే అంగన్వాడీల సమస్యలను పరిష్కరించవచ్చునన్నారు. ప్రజలు, ఉద్యోగులు, కార్మికులు, రైతుల్లో అసంతృప్తి వచ్చిందన్నారు. అంగన్వాడీలు, మున్సిపల్, సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు సహకరించకుండా ఐదేళ్లు పాలన చేశారా అని ప్రశ్నించారు. అంగన్వాడీలను తొలగించే హక్కు ఎవరికి లేదన్నారు. అంగన్వాడీలకు టీడీపీ అండగా ఉంటుందని చెప్పారు. ఒక్కసారి మోసపోవడం సహజం, రెండోసారి మోసపోకుండా వైసీపీకు బుద్ధి చెప్పాలని కోరారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయంసాధించి అంగన్వాడీల సమస్య లను టీడీపీ ప్రభుత్వం పరిష్కరి స్తుందని చెప్పారు.మూడు నెలల్లో టీడీపీ ప్రభుత్వం అధికారం లోకి వస్తే అంగన్వాడీల సమ స్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అంగన్వాడీల సమస్యలను సిఐటియు జిల్లా అ ధ్యక్షులు పి.శంకరరావు వివరించారు. ఆయనతో టీడీపీ సీనియర్ నాయకులు రౌతు రామమూర్తి, టీడీపీ పట్టణ, మండల అధ్యక్షులు రాంబార్కి శరత్, వి.సత్యనారాయణ, కౌన్సిలర్లు, సర్పంచులు, కార్యక ర్తలు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఉన్నవారికి తప్పని డోలి మోతలు

శృంగవరపుకోట,జనవరి5(మేజర్‌న్యూస్)మండలంలోని గిరిశిఖర గ్రామాలలో ఉన్న గిరిజనులకు ఏ చిన్న అనారోగ్యం చేసిన రహదారి సౌకర్యాలు లేక డోలి మోతలు తప్పడం లేదని గిరిజన సంఘం నాయకుడు జె. గౌరీస్ అన్నారు. మండలంలోని మూల బొడ్డవర పంచాయతీ, చిట్టంపాడు గ్రామానికి చెందిన మాదల గంగమ్మకు మరియు ఆమె చంటి బిడ్డకు తీవ్ర అనారోగ్యం కావడంతో భర్త గంగులు తోటి గిరిజనుల సహాయంతో భార్య గంగమ్మను తన చంటి బిడ్డను డోలి లో మూసుకుంటూ వైద్యం కోసం పట్టణంలోని ఏరియా ఆసుపత్రికి తీసుకొచ్చారన్నారు.రోడ్డు సౌకర్యం లేని చిట్టెంపాడు గ్రామ పరిస్థితి ఇలా ఉంటే ఇక దారపర్తి పంచాయతీలో గల గిరిజన గ్రామాల గిరిజనుల దుస్థితి ఏరకంగా ఉంటుందో అధికారులు ప్రజాప్రతినిధులు అర్థం చేసుకోవాలని అన్నారు.గతంలో ఎన్నో సందర్భాల్లో ఈ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు రోడ్డు వేస్తానని అన్నారని కళ్ళు కాయలు కాసేలా చూసినా ఫలితం లేకుండా పోయిందని.ఇప్పటికైనా ఈ నియోజకవర్గ అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి చీట్టింపాడు గ్రామానికి దారి మార్గం ఏర్పాటు చేసి డోలి కష్టాలు తీర్చాలని ఆదివాసి గిరిజన సంఘంగా డిమాండ్ చేస్తున్నామన్నారు.

ఎస్ఎస్ఎ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్స్ ను తక్షణమే పరిష్కరించాలి

ఎపిటిఎఫ్ జె సి రాజు

బొబ్బిలి,జనవరి5(మేజర్‌న్యూస్):సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యల పరిశీలించి తక్షణమే వారి న్యాయమైన డిమాండ్స్ ను పరిష్కరించాలని ఎపిటిఎఫ్ (257) జిల్లా నాయకులు జె సి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్ర వారం ఎన్ జి హెూం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఒప్పంద, పొరుగుసేవల కు చెందిన అన్ని కేడర్ల వారిని రెగ్యులర్ చేసేంతవరకు వారికి అర్హత గల మిని మం టైం స్కేల్ ను తక్షణమే ప్రభుత్వం అమలు చేసి ప్రభుత్వం తమ చిత్త శుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కార దిశగా ఆలోచించకుండా రాష్ట్ర సమగ్ర శిక్ష అధికారులు కేజీబీవీ టీచర్లను ఉద్యోగాలనుండి తొలగిస్తామని చెప్పటం బాధ్యతా రహితం అన్నారు.అధికారులు రాజకీయ నాయకులుగా మాట్లాడటం సమంజసం కాదన్నారు. ఎస్ పిడి కూడా ఒక ఉద్యోగేనన్న విషయాన్ని మరచి న్యాయమైన డిమాండ్స్ పరిష్కారం కోసం ఎస్ఎస్ఎ ఉద్యోగులు, కేజీబివి ఉపాధ్యాయులు చేస్తున్న సమ్మెను నీరుకార్చేందుకు ఉద్యోగంలో నుండి తొలగిస్తామనటం అన్యాయం అని దీన్ని ఎపిటిఎఫ్ తీవ్రంగా ఖండిస్తున్నదను అన్నారు. లికేజీబివి టీచర్లకు మినిమం టైం స్కేల్ ఇచ్చేం దుకు నాలుగు పర్యాయాలు ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చినా వాటిని ఎందుకు అమలు చేయలేదని ఆయన ప్రశించారు. ఆ ఉత్తర్వులను అమలు చేసి ఉంటే ఈ రోజు వారు సమ్మెలోకి వెళ్లేవారు కాదు కదా అన్నారు ఎస్ఎస్ఎ ఉద్యోగులకు 3 నెలల నుండి జీతాలు ఎందుకు ఇవ్వటం లేదని ఇచ్చేది తక్కువైనా అదికూడా సకాలంలో ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తుంది ప్రభుత్వం కాదా... కడుపు మండిన ఉద్యోగి ఎన్నిసార్లు విన్నవించినా ప్రభుత్వ%శీ% సమస్య పరిష్కరించలేనప్పుడు మరోదారిలేక సమ్మె చేస్తున్నారని అన్నారు. ఎపిటిఎఫ్ లోనాయకులు సిహెచ్ ప్రవీణ్ మాట్లాడుతూ ఉద్యోగుల సమ్మెకు ప్రభుత్వమే దీనికి భాధ్యత వహించాలన్నారు.విద్యార్థుల ఉన్నత భవిష్యత్ కోరే ప్రభుత్వం ఎస్ఎస్ఎ ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరిచాలని డిమాండ్ చేశారు.వీరితో పాటు ఎపిటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

గాలి కుంటు వ్యాధి నివారణ కోసం టీకాలు

తెర్లాం,జనవరి5(మేజర్‌న్యూస్)పశువులకు మేకలకు గొర్రెలకు గాలి కుంటు వ్యాధి రాకుండ ముందు జాగ్రత్తు ల కోసం విచిన్నయ్య పేట సచివాలయం వెటర్నరీ సిబ్బంది టీకాలు వేసే కార్య క్రమం నిర్వహించారు.శుక్రవారం వి.చిన్నయ్య పేట చుక్కవలస పాముల గల పాడి పశువుల కు వ్యాక్సిన్ వేసారు. మండల పశువైద్య అధికారి డాక్టర్ జె. నరేంద్ర ఆదేశాల మేరకు వి. హెచ్ ఏ రామినాయుడు ఆధ్వర్యంలో పశువైద్య సిబ్బంది భారతి సింహాచలం రవి రాధలు పశువుల కు కాలి సంచులు నోటి సంచలు రాకుండా ముందు జాగ్రత్తలు కోసం టీకాలు వేయించుకునే కార్య క్రమ%శీ% చేపట్టారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కుమిలి ద్వాదశ దేవాలయంలో సుదర్శన యాగం

పూసపాటిరేగ:మండలంలో కుములే ద్వాదశ దేవాలయంలో వేంచేసియున్న దేవతామూర్తుల సన్నిధిలో కాళికాదేవి ఆలయ ప్రాంగణంలో సుదర్శన యాగం ఆలయ కార్య నిర్వహణ అధికారి లక్ష్మీ బుద్ధ నగేష్ సమక్షంలో శుక్రవారం జరిగింది. మార్గశిర బహుళ శుక్రవారం చెప్తా నక్షత్రం కూడా కలిసి నిర్వహించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, కష్టాలను తొలగించడంతోపాటు ఆలయ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న కళ్యాణ మండపం పనులు కూడా శర వేగంగా పూర్తి కావాలన్న ఆకాంక్షతో ఈ సుదర్శన యాగాన్ని నిర్వహించినట్లు ఈవో లక్ష్మీ బుద్ధ నగేష్ తెలిపారు. ఈ యాగ కార్యక్రమానికి భారీ ఎత్తున భక్తుల తరలివచ్చారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు కూడా అందజేశారు.

సరికొత్త వైద్య విప్లవం 'జగనన్న ఆరోగ్య సురక్ష'

రామభద్రపురం,జనవరి5(మేజర్‌న్యూస్)రాష్ట్రంలో ప్రతి కుటుంబం,ప్రతి పౌరుడి ఆరోగ్య భాద్యతను జగనన్న ప్రభుత్వం భుజాన వేసుకుందాని బొబ్బిలి ఎమ్మెల్యే శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు తెలిపారు.శుక్రవారం రామభద్రపురం సచివాలయం-1 పరిధిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష 2వ విడత కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.అనంతరం అక్కడి వైద్య సిబ్బంది ప్రజలకు అందించే సేవలును ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలందరికీ ఆరోగ్యం హక్కుగా అందాలన్న లక్ష్యంతో గ్రామాల్లోనే ప్రత్యేక వైద్య శిబిరాలు వైసీపీ ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు.ప్రభుత్వం ఉచితంగాఅందిస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.బితః కార్యక్రమంలో ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, జడ్పీటీసీ, అప్పికొండ సరస్వతి, బ్రహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రాయలు,వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్హత ఉంటే చాలు..అందరికీ సంక్షేమ పథకాలు

పార్వతీపురం,జనవరి5(మేజర్‌న్యూస్):అర్హత ఉంటే చాలని..ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూరాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుంచి అర్హులైవుండి వివిధ కారణాల వలన సంక్షేమ పథకాల వర్తించని లభిదారులకు నవరత్నాలు ద్వైవార్షిక నగదు జమ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. బటన్ నొక్కి అర్హులైన లబ్దిదారుల ఖాతాలను నేరుగా నగదును జమ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో జనం చెంతకే సంక్షేమం.. అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఇప్పటికే నాలుగున్నరేళ్లలో డీబీటీ రూపంలో లబ్దిదారుల ఖాతాలకు నేరుగా జమ చేశామన్నారు. ఇలా ప్రతి ఏడాది రెండు పర్యాయాలు.. జనవరి నుంచి జూన్ వరకూ అందించిన సంక్షేమ పథకాలకు సంబంధించి ఏ కారణం చేతనైనా లబ్ది చేకూరని వారికి జూన్, జూలైలో.. జూలై నుంచి డిసెంబర్ వరకు అందించిన సంక్షేమ పథకాల్లో లబ్ది జరగని వారికి డిసెంబర్, జనవరిలో అందిస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని జీవన ప్రమాణాలను పెంపొందించుకోవాలని కోరారు.జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని అర్హులై ఉండి కొన్ని సాంకేతిక కారణాల వలన సంక్షేమ పథకాలు అందని 777 మంది లబ్ధిదారులకు కోటి 16లక్షల16వేల 682 రూపాయల నగదు లబ్ది చేకూరింది.ఇందులో జగనన్న అమ్మ వడి పథకం క్రింద 390 మంది లబ్ధిదారులకు రూ.55లక్షలా 96వేల 682వందలు, జగనన్న చేదోడు క్రింద 304 మందికి రూ.30లక్షలా 40వేలు, వై ఎస్ ఆర్ కళ్యాణ మస్తు క్రింద 41 మందికి 23 లక్షలా 75వేలు, వైఎస్ అర్ వాహన మిత్ర క్రింద 22 మందికి 3లక్షల 5వేలు, వై ఎస్ ఆర్ ఈ బి సి నేస్తం క్రింద 19 మందికి 2లక్షల 85 వేలు వై ఎస్ ఆర్ కాపు నేస్తం క్రింద ఒకరికి 10 వేల రూపాయల నగదు లబ్ది పొందారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీస్వరి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.రామ చంద్ర రావు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమ్మె...

పాలకొండ,(మేజర్‌న్యూస్)25 రోజుల అంగన్వాడీల సమ్మె సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పాలకొండ ప్రాజెక్ట్ కమిటీ ఆధ్వర్యంలో డివిజనల్ కేంద్రంలో పాలకొండ తాహసిల్దార్ కార్యాలయం ఎదురుగా ధర్నా, కోలాటం తదితర రూపాల్లో నిరసన తెలియజేశారు. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్ .హిమప్రభ మాట్లాడుతూ ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ అమలు చేయాలని, కనీస వేతనములు అమలు చేయాలని, వేతనాలు పెంచేందుకు తగు చర్యలు తీసుకోవాలని ,రాష్ట్ర కేంద్రంలో ఈరోజు 24 గంటలు దీక్షలు ప్రారంభం అవుతున్నాయని ,జిల్లా కేంద్రాల్లో రేపట్నుంచి అధ్యక్షులు ప్రారంభమవుతాయని అన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు మాట్లాడుతూ ఐదో తేదీ నుండి డ్యూటీ లోకి రాకపోతే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ద్వారా ఆదేశాలు జారీ చేయడానికి తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి తక్షణమే జోక్యం చేసుకొని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. టిడిపి పార్లమెంటరీ నాయకులు కర్నేన అప్పలనాయుడు అంగన్వాడీ శిబిరం దగ్గరకు వచ్చి మద్దతు తెలిపారు. ప్రాజెక్టు కమిటీ అధ్యక్షులు జి. జెస్సీబాయి, ప్రతినిధులు జి .శారద, ఆర్. భవాని, ఎం. శ్యామల, శ్రీదేవి సుగుణ ,లలిత, నిర్మల ,గంగమ్మ, కుమారి తదితరులు కార్యక్రమానికి నాయకత్వం వహించారు.

కార్మికుల పోరు దండాల నిరసన

పాలకొండ (మేజర్‌న్యూస్)మున్సిపల్ కార్మికుల 11వ రోజు సమ్మె సందర్భంగా పాలకొండ మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో పోరు దండాలు నిరసన కార్యక్రమం ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్(సిఐటియు) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మె శిబిరం వద్దకు మద్దతుగా టిడిపి పట్టణ అధ్యక్షులు గంట సంతోష్ కుమార్ ప్రతినిధి బృందం అడపా బాబ్జి నాయుడు, అంపోలు కౌన్సిల్ ప్రతినిధులు మద్దతిస్తూ మాట్లాడారు. మున్సిపల్ కార్మిక న్యాయమైన పోరాటానికి భాగ స్వాములు అవుతామని, టిడిపి కౌన్సిలర్ బృందం డిమాండ్లు తక్షణమే పరిష్కారం చేయాలని కోరుతూ పాలకవర్గం తీర్మానం చేసే ప్రభుత్వంపై తీసుకురావాలని ,కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామని మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ప్రజల ఆరోగ్యాల దృష్ట్యా ప్రభుత్వం తక్షణమే మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయుటకు పాలకవర్గాలు ఒత్తిడి తేవాలని, అన్నారు .సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు మాట్లాడుతూ జగనన్న ఇచ్చిన హామీలు మున్సిపల్ కార్మికులకు తక్షణమే అమలు చేయాలని, జనవరి 6వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్యాలయాలు ముట్టడి జరగబోతున్నదని, పాలకొండ మున్సీ పల్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు .కార్యక్రమంలో పడాల భాస్కరరావు, చింతల సంజీవి ,పడాల వేణు, వై. హరిబాబు ,టి .వెంకటరమణ, పి. సూరిబాబు, జి .నారాయణరావు, టి. ఈశ్వర్ కుమారు ,పి. సాయి, ఎన్ .రామారావు, రామకృష్ణ సురేష్ తదితరులు నాయకత్వం వహించారు.

పెట్రోల్ బంక్ పరిశీలన..

కురుపాం,జనవరి5(మేజర్‌న్యూస్) కురుపాం మండల కేంద్రంలో ఐటి.డి.ఏ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న పెట్రోల్ బంక్ ను వేగ పరిశీలించిన ఐటిడి.ఏ పిఓ విష్ణు చరణ్ ఈ సందర్భ ముగా పిఓ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో డివిజనల్ జిసిసి. మేనేజర్ మహేంద్ర కుమార్ అధికారులు పాల్గొన్నారు.

వాతావరణ సమతుల్యత అత్యంత ఆవశ్యకం..

వరాహ సంస్థ సభ్యులు ఎం ఎస్ ఎస్ మూర్తి..

పార్వతీపురం,జనవరి5(మేజర్‌న్యూస్)పెరుగుతున్న కాలుష్యం వాతావరణ అసమానతలు మూలంగా పరిస్థితులు తారుమారు గాకుండా సమతుల్యత కోసం సభ్యునిగా అందరము సానుకూల దృక్పథంతో ఆలోచించి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఆసన్నమైందని వరాహ సంస్థ న్యూఢిల్లీ సంబంధిత రీజినల్ కోఆర్డినేటర్ ఎంఎస్ఎస్ మూర్తి స్పష్టం చేశారు. శుక్రవారం ఐ ఆర్ పి డబ్ల్యు ఏ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కార్బన్ క్రెడిట్ అంశంపై చర్చ గోష్టి చేపట్టారు. ముఖ్యఅతిథిగా హాజరైన మూర్తి మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు వాతావరణ సతుర్యతలు వాతావరణ కాలుష్య నివారణకు ఆక్సిజన్ ఉత్పత్తి పెంచడానికి తీసుకోవాల్సిన చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా ఆక్సిజన్ ఉత్పత్తి పెరుగుదలకు పంట మొక్కలు సాగు అవసరమని అందులో మామిడి జీడి సపోటా పనస మొక్కల పెంపకం మరింత ముఖ్యమని అన్నారు. రైతులు ఆ దిశగా ఆలోచించి తమ బాధ్యతను నెరవేర్చాలని కోరారు. ఐఆర్పీడబ్ల్యూజే సంస్థ డైరెక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ వరాహ సంస్థ రైతుల ఆర్థిక లబ్ధి ప్రయోజనాల నిమిత్తం జీడి మామిడి సపోటా పనస తదితర మొక్కలను 40 శాతం సబ్సిడీ ధరపై అందిస్తుందని రైతులంతా సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా లబ్ధి పొందాలని కోరారు మొక్కల పెంపకం ద్వారా వాతావరణ కాలుష్యం నివారించడం సమతుల్యత పాటించడం జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ రంగ నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగార్థులకు..''అభిలాష''ణీ యం

ఉన్నతికి గ్రంథాలయాలు తోడ్పాటు

జిల్లా వ్యాప్తంగా అందుబాటులోకి.. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

పార్వతీపురం,జనవరి5(మేజర్‌న్యూస్)ఉన్నత విద్య ఐఐటి, జిప్మర్, నీట్ విదేశాలలో స్టాండర్డ్ కోర్సులు ఉద్యోగం ఏపీపీఎస్సీ నుండి యూపీఎస్సీ వరకు పోటీ ఏదైనా దీటుగా నిలదొక్కుకొని ఎంచుకున్న లక్ష్యాలను సాధించ డానికి''అభిలాష''గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా కలక్టర్ నిశాంత్ కుమార్ అభిప్రాయపడ్డారు. అక్షరాస్యతలో అట్టడుగు స్థానాల్లో ఉన్న మన్యం జిల్లాలో అగ్ర భాగానికి చేర్చాలంటే అన్ని ప్రాంతాల్లో విద్యాధికులు, ఉద్యోగాలు పెరగాలని చదువుతోనే అన్ని వనరులు సమకూరుతాయని అన్నారు. శుక్రవారం కలెక్టర్ సమావేశ మందిరంలో ఐటీడీఏ పార్వతీపురం ప్రాజెక్ట్ అధికారి సి విష్ణు చరణ్ తో కలిసి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 200 సచివాలయాల పరిధిలో అభిలాష గ్రంథాలయాలను నిర్వహించడానికి పథక రచన చేసినట్లు స్పష్టం చేశారు. వివో ఐటిడిఏ పార్వతీపురం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం పక్కాగా అమలవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సచివాలయ పరిధిలో వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు వీటి నిర్వహణ బాధ్యతలను తీసుకుంటారని తెలిపారు. అన్ని విభాగాలలో పార్వతిపురం మన్యం జిల్లా చూపించిన ప్రతిభ ఆధారంగా నా బాధ్యత 5 కోట్ల రూపాయల నిధులను వివిధ అభివృద్ధి పనుల కోసం మంజూరు చేసినట్లు అందులో భాగంగా ప్రత్యేకించి విద్య ఉద్యోగ రంగాల అభివృద్ధికి రెండు కోట్లు కేటాయించాలన్న నిబంధన మేరకు ఈ కార్యక్రమాన్ని అమలులోకి తీసుకొస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి సచివాలయ గ్రంథాలయంలో విద్యా ఉద్యోగ అవసరాల మేరకు 66 రకాల జనరల్ నాలెడ్జ్ సబ్జెక్టుల వారి పుస్తకాలను రెండు సెట్ల మేర అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అవసరమైన వ్యక్తులు తమ ఆధార్ కార్డు వివరాలను సంబంధిత సచివాలయంలో పొందుపరిచి వలంటీర్ల అవగాహనతో పుస్తకాలను పొంది మరలా గ్రంథాలయాలకు అప్పజెప్పాలని అన్నారు.

దయాద్రులు వితరణకు అవకాశం...

జిల్లాకు చెందిన ఐఏఎస్లు ఐపీఎస్లు విద్యాధికులు జిల్లా అభివృద్ధి ఆకాంక్షకులు అవకాశం ఉండి సంబంధిత గ్రంథాలయాలకు పుస్తకాల రూపంలో ఏమైనా తోడ్పాటు అందించదల్చితే జిల్లా కలెక్టర్ కార్యాలయం అందుబాటులో ఉంటుందని వారి వితరణను సానుకూలంగా స్వీకరించడం జరుగుతుందని అందుకు ప్రత్యేక యాప్ను కూడా పొందుపరుస్తున్నట్లు తెలిపారు.

జగన్మోహన్ రెడ్డిని దీవించండి ఒక్కసారి అవకాశం ఇవ్వండి-రాజన్న

సాలూరు,జనవరి5(మేజర్‌న్యూస్)రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని డిప్యూటీ సీఎం పి రాజన్న దొర అన్నారు శ

మాదకద్రవ్యాల రహిత జిల్లాగా అనకాపల్లి

గంజాయి అక్రమ రవాణా అరికట్టేందుకు పటిష్టమైన ఏర్పాట్లు.
రాష్ట్ర, కేంద్ర శాఖల సమన్వయంతో అడ్డుకట్ట వేయాలి.
- జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ.

అనకాపల్లి రూరల్, జనవరి 5, మేజర్ న్యూస్: అనకాపల్లి జిల్లా కలక్టర్ రవి పట్టన్ శెట్టి ఆధ్వర్యంలో కలక్టర్ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన డిస్ట్రిక్ట్ లెవల్ కమిటీ ఆఫ్ నార్కో కోఆర్డినేషన్ సెంటర్ మీటింగుకు పోలీస్, సెబ్, ఆర్.టి.సి, రైల్వే, వైద్య ఆరోగ్య శాఖ, అటవీ శాఖ, కోస్ట్ గార్డ్, మెరైన్, జీఆర్పీ, మత్స్య శాఖ తదితర ప్రభుత్వ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలక్టర్ రవి పట్టన్ శెట్టి మాట్లాడుతూ రానున్న సాధారణ ఎన్నికల సందర్భంగా సంబంధిత శాఖల సమన్వయంతో డబ్బు, మద్యం, ఉచిత కానుకలు, మాదక ద్రవ్యాలు కట్టడికి ఎన్ఫోర్మెంట్ చేయాలని తెలిపారు. నార్కాడ్ కమిటీ ఆధ్వర్యంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి మాదక ద్రవ్యాల నివారణకు పోలీసు శాఖతో కలిసి కృషి చేయాలని అన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర శాఖల సమన్వయంతో పని చేసి మాదకద్రవ్యాల సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవడం ద్వారా అడ్డుకట్ట వేయాలన్నారు. రానున్న ఎన్నికలు నేపథ్యంలో మరింత సమర్థవంతంగా పనిచేసి గంజాయి రవాణా అని అరికట్టే విధంగా చర్యలు వివిధ శాఖలతో సమన్వయంతో చేపడుతున్నామన్నారు. జిల్లా పోలీసులు, మహిళ సంరక్షణ కార్యదర్శులు, స్కూల్స్, కాలేజీలలో విద్యార్థులు మాదక ద్రవ్యాల వలన జరిగే అనర్థాలు, శారీరకంగా, మానసికంగా జరిగే దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించడం, నషముక్త్ భారత్ కార్యక్రమాలు ద్వారా ర్యాలీలు, మానవహారాలు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నామన్నారు. గంజాయి రవాణాను అరికట్టడంలో భాగంగా అనకాపల్లి జిల్లా పరిధిలో ప్రధానమైన రవాణా మార్గాలు గుర్తించి నాలుగు శాశ్వత చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి వాహన తనిఖీలు నిరంతరం జరుగుతుందని తెలిపారు. వాటిని సీసీటీవీ కెమెరాల ద్వారా జిల్లా కేంద్రంలోని పోలీస్ కంట్రోల్ రూమ్ తో అనుసంధానం చేస్తూ నిరంతరం నిఘా కొనసాగించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ తెలిపారు.

అంతేకాకుండా గంజాయి రవాణా మార్గాలు గుర్తించి అక్కడ 11 డైనమిక్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి, వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని, అ ం చ ా గంజాయి రవాణా నేరాలకు పాల్పడుతున్న నిందితులపై కఠిన చర్యల్లో భాగంగా 27 మందిని గుర్తించి, వారిలో 7 గురిపై పి.డి.యాక్ట్ నమోదు చేయటం జరిగిందన్నారు. ఈ నేరాలకు పాల్పడుతున్న నిందితుల యొక్క 63 గ్రామాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, 241 మందిపై హిస్టరీ షీట్ లను తెరవడం జరిగిందన్నారు. గంజాయి పై నిరంతరం పటిష్టమైన నిఘా కొనసాగించడం తో పాటు టోల్ ఫ్రీ నెంబర్: 14500 కాల్ చేయడం ద్వారా మాదక ద్రవ్యాల సమాచారం తెలియజేయాలని బోర్డులను ఏర్పాటు చేసామని, 138 కాలేజీలు వద్ద, 17 జంక్షన్ వద్ద పెద్ద హెూర్డింగ్స్, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో సైతం గంజాయి వలన జరిగే నష్టాలు వివరిస్తూ పోస్టర్స్ ను అతికించడం, ప్రధాన మార్గాల్లో కూడా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశామన్నారు. 16 మండలాల్లో, 63 గ్రామాల్లో మండల, గ్రామ స్థాయిలో స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులతో యాంటీ డ్రగ్ కమిటీస్ ను ఏర్పాటు చేసామని, ఏపీఎస్ ఆర్టీసీ బస్సులలో, మొబైల్ ప్రచార వాహనం ద్వారా గంజాయి సేవించడం, విక్రయించడం, రవాణా చేయడం వలన జరిగే పరిణామాలు వివరిస్తూ పోస్టర్స్, పాంప్లెట్స్ పంపిణీ చేశామని వివరించారు. గంజాయి రవాణాకు పాల్పడే నిందితులు వారిలో మార్పు కల్పించే విధంగా అవగాహన కల్పిస్తూ ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలైన ప్రభుత్వ పథకాలు వివరించి, స్వయం ఉపాధి పొందేందుకు ప్రభుత్వ శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సోషల్ మీడియా, ప్రింట్ మీడియా ద్వారా అవగాహన కల్పిస్తూ మత్తు పదార్థాల రవాణా, విక్రయాలు, మాదక ద్రవ్యాలు సేవించడం వంటివి చేయకుండా జిల్లా పోలీసులు పటిష్టమైన చర్యలు తీసికున్నట్లు తెలిపారు. గంజాయి అక్రమ వ్యాపారం చేస్తున్న వారి ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే దిశగా ఇద్దరు నిందితులను గుర్తించి వారిపై చర్యలు ప్రారంభించామని, గంజాయి రవాణా, ఇతర మత్తు పదార్థాల సమాచారాన్ని ఇతర శాఖల ద్వారా తెలుసుకొని ఇతర జిల్లా, రాష్ట్రాలు, ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకోవడం జరుగుతుంది అని తెలిపారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించేందుకు, చికిత్స చేసేందుకు అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిలో 15 బెడ్లలు సిద్ధంగా ఉన్నట్లు తెలియచేసారు. అనకాపల్లి జిల్లాలో 2023వ సంవత్సరం ఇప్పటివరకు 207 కేసుల్లో 879 నిందితులను గుర్తించామని, వీరిలో 581 మందిని అరెస్టు చేసి 8,280 కేజీల గంజాయి (సుమారు దీని విలువ రూ!!లు కోటీ 70 లక్షలు పైగ ఉంటుంది), 106 వాహనాలు, 364 మొబైల్ ఫోన్లు, రూ.1,88,147/- నగదు స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, అసిస్టెంట్ కమిషనర్ జిఎస్టి ఆర్.ఎస్.వి.ప్రసాద్ ఐ.ఆర్.ఎస్., జాయింట్ డైరక్టర్ సెబ్ బి.విజయభాస్కర్, నర్సీపట్నం అదనపు ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్, కోస్ట్ గార్డు కమాండెంట్ గోవింద్ సరోన్, డి.ఆర్.ఓ దయానిధి, ఆర్డీవో నర్సీపట్నం హెచ్. వి. జయరాం, డి.ఎం అండ్ హెచ్.ఓ డాక్టర్ హేమంత్, వ్యవసాయ శాఖ జెడి మోహన్ రావు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి అజయ్ బాబు, అనకాపల్లి సబ్ డివిజన్ డిఎస్పీ వి.సుబ్బరాజు, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ కె.లక్ష్మణ మూర్తి, నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.రమణయ్య ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు

త్వరితగతిన జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ప్రక్రియ

విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ కార్యవర్గానికి వైవీ సుబ్బారెడ్డి హామీ

(విశాఖపట్నం, జనవరి 5) జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ప్రక్రియ త్వరితగతిన జరుగుతుందని ఉత్తరాంధ్ర జిల్లాల వైసీపీ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి వెల్లడించారు. ప్రభుత్వం వీలైనంత త్వరగా ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు కృషి చేస్తుందని విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ కార్యవర్గానికి ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జర్నలిస్ట్ హౌసింగ్ స్కీం లో భాగంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు అనుగా ఉన్న పలు ప్రాంతాల వివరాలను సొసైటీ కార్యవర్గం వైవి సుబ్బారెడ్డికి శుక్రవారం వివరించింది. ఇటీవల సొసైటీ ఆధ్వర్యంలో సేకరించిన పలు స్థలాల వివరాలను ఆయనకు తెలియజేశారు. ఈ సందర్భంగా వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటారని చెప్పారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియలో భాగంగా అనువైన స్థలాల అన్వేషించే కమిటీ లో ప్రతి జిల్లాలోనూ జర్నలిస్టులకు స్థానం కల్పించామని చెప్పారు. వీలైనంత వేగంగా ఈ ప్రక్రియను పూర్తిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ గౌరవ అధ్యక్షులు జి. జనార్ధన రావు, అధ్యక్షులు బి. రవికాంత్, సొసైటీ సలహాదారు ధవళేశ్వరం రవి కుమార్,ఆర్గనైజింగ్ సెక్రటరీలు పీఏ రావు,బొప్పన రమేష్,సహాయ కార్యదర్శిలు బందరు శివప్రసాద్, ఎం.చిట్టి బాబు,అనురాధ, తదితరులు పాల్గొన్నారు

సింగనబంద, నారాయణ రాజు పేట పంచాయతీ లలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

భీమునిపట్నం రూరల్, జనవరి 05, మేజర్ న్యూస్ : భీమిలి మండలం, సింగన బంద , మరియు నారాయణ రాజు పేట గ్రామాలలో జరిగే "వికసిత్ భారత్ సంకల్ప యాత్ర" కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కే.ఏం.సింగ్, డైరెక్టర్ డిపార్ట్మెంట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్, గవెర్నమెంట్ ఆఫ్ ఇండియా, మరియూ శ్రీ యస్. యన్. మిశ్రా డిప్యూటీ సెక్రెటరీ డిపార్ట్మెంట్ మినిస్ట్రీ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ ఆఫ్ ఇండియా మరియూ శ్రీనివాస్ సెర్ప్ డైరెక్టర్ హాజరై, కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పై అవగాహన కల్పించి, పేద ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టే పథకాలు ఏ విధంగా అందుచున్నాయో లబ్ధిదారులకు ముఖా ముఖి గా అడిగి తెలుసుకున్నారు. సేంద్రీయ ఎరువులతో వ్యవసాయం చేస్తున్న ఉత్తమ మహిళా రైతు శ్రీమతి గాడు భూదేవికి మరియూ శ్రీమతి కాళ్ళ సన్యాసమ్మ కి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్య క్రమములో ఎంపీపీ డి.వాసురాజు, గౌరవ జడ్పీటీసీ సభ్యులు గాడు వెంకటప్పడు , సింగన బంద సర్పంచ్ గాడు వెంకట నారాయణ , నారయణ రాజు పేట సర్పంచ్ కాదా సూర్య నారాయణ. గ్రామ ప్రజలు ను ఉద్దేశించి మాట్లాడం జరిగింది.ఈ కార్య క్రమం లో భీమిలి ఎంపీడీఓ డా. శ్రీమతి జానకీ, అగ్రికల్చర్ ఏ. డి. విజయ ప్రసాద్ , భీమిలీ ఏరియా కో ఆర్డినేటర్ కె .సత్యం నాయుడు, డీ పి యం శ్రీమతి వైదేహి, భీమిలి ఏ. పి.ఎమ్. బి. రంగా రావు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల డిమాండ్‌లు తక్షణం నెరవేర్చాలి టిడిపి యువ తేజం ఆడారి కిషోర్

అనకాపల్లి,జనవరి 5, మేజర్ న్యూస్: తమ హక్కుల సాధన కై పోరాటం చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తల సహేతుకమైన డిమాండ్లను తక్షణం పరిష్కరించాలని తెలుగు దేశం పార్టీ యువ తేజం ఆడారి కిషోర్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం అనకాపల్లి జిల్లా కేంద్రం లోని నాలుగు రోడ్ల కూడలి వద్ద అంగన్ వాడి కార్యకర్తలు చేపడుతున్న నిరసనకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాతృదేవోభవ, పితృదేవో భవ, ఆచార్య దేవోభవ అనే మంచి పదాల్లో రెండింటిని అంగన్వాడీలు తమ సేవల ద్వారా పిల్లలకు నిత్యం చేస్తున్నారన్నారు. అంగన్వాడీలంటే ఎందరో పిల్లలకు తల్లులని, చిన్న వయసులో విద్యనేర్పే గురువలని అన్నారు. అలాంటి సేవా దృక్పథానికి నిదర్శనంగా ఉన్న అంగన్వాడీలుని గౌరవంగా చూసుకోవాలన్నారు. భారత దేశంలో అత్యంత ఓర్పు, సహనం, శక్తి ఉన్నవాళ్లు మహిళలేనన్నారు. నిత్యం ఎంతో ప్రేమతో వాత్సల్యంతో పిల్లలకు పౌష్టికాహారం తినిపించే అంగన్వాడీలు సమ్మెకు దిగడం వలన..కేంద్రాలకు పిల్లలకు కూడా రావడం మానేశారన్నారు. అంగన్వాడీలు పనిచేయని వేరొకు ప్రత్యామ్నాయంగా ఉన్నా వీరిలా సేవలు మాత్రం చేయలేరనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. భారత దేశంలో గ్రామ స్థాయి నుంచి అన్ని ప్రభుత్వ సర్వే లు, సంక్షేమ పథకాలు పంపిణీ సహా అన్ని పనులూ కేవలం అంగన్వాడి లకే చెప్తారని, అలాంటిది వాళ్ళ కనీస డిమాండ్లను నెరవేర్చకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.ఈ రాక్షస పాలన లో ఏ ఒక్క ప్రభుత్వ విభాగం కూడాసంతృప్తి గా లేవని, ఏ ఉద్యోగికి సమయానికి జీతాలు కూడా రావడం లేదన్నారు. నాలుగున్నరేళ్ళ కాలం లో హామీలు అన్ని తుంగలోకి తొక్కారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో అనకాపల్లి మండల పరిధిలోని అంగన్ వాడి కార్యకర్తలు, ఆయాలు, అడారి కిశోర్ కుమార్ యువసేన ప్రతినిధులు పాల్గొన్నారు

ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టిన భీమిలి స్వతంత్ర అభ్యర్థి

భీమునిపట్నం మేజర్ న్యూస్ జనవరి 05 :పద్మనాభం మండలంలోని అయినాడ గ్రామం నుండి భీమిలి అసెంబ్లీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్న నాగోతి నాగమణి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలను కలిసి తమను పరిచయం చేసుకొని రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న తనకు మద్దతు నివ్వాలని ఆమె కోరారు. గ్రామాలే దేశానికి వెన్నుముకని ఆమె పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సమస్యలు పరిష్కారానికి ప్రాధాన్యతన ఇస్తానని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా నిరుపేదలైనటువంటి వృద్ధులకు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని చీరలు పంపిణీ చేశారు. బొచ్చ పేట, బీ ..తాళ్లవలస, కోరాడ, రేవిడి తదితర గ్రామాల్లో ఆమె ప్రచారం నిర్వహించారు.

జనసేన టీడీపీ ప్రభుత్వం చారిత్రాత్మక అవసరం

జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్

విశాఖపట్నం,జనవరి 5, మేజర్న్యూస్: నిజం గెలవాలి యాత్ర లో భాగంగా విశాఖ వచ్చిన టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి ని శుక్రవారం నోవోటల్ హెూటల్ లో జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ చోడవరం జనసేన ఇంచార్జ్ పి వీ ఎస్ ఎన్ రాజు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చారు.ఈ సందర్భంగా ఆమె నగరంలోని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆమెతో మూర్తి యాదవ్ మాట్లాడుతూ నిజం గెలవాలియాత్ర లో భాగంగా చంద్రబాబు అరెస్ట్ సమయంలో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించడం నారా కుటుంబ నిబద్ధత కు నిదర్శనమన్నరు. రాష్ట్రంలో ప్రస్తుతం టిడిపి జనసేన ప్రభుత్వం ఏర్పడటం చారిత్రాత్మకమైన అవసరమని అన్నారు జగన్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వలన ప్రజలు విసిగి వేసారిపోయి మార్పు కోరుకుంటున్నా సమయంలో టిడిపి జనసేన కలిసి పోటీ చేయడం హర్షినియమని ఆమెతో అన్నారు రాబోయే ఎన్నికలలో ఇరు పార్టీల నాయకులు కార్యకర్తలు

సమిష్టితో పని చేసి తద్వారా రాష్ట్రంలో ప్రజలకు సుభిక్ష పాలన అందజేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

విఎస్‌జి హెచ్‌లో వైద్యసేవలు మెరుగుపరచండి

: మంత్రి రాజశేఖర్

గాజువాక,జనవరి5 మేజర్ న్యూస్ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ జనరల్ హాస్పిటల్లో వైద్య సేవలు మెరుగుపరచాలని, ఉక్కు ఉన్నత యాజమాన్యం ఎటువంటి ఆంక్షలు లేకుండా మెడికల్ విభాగానికి బడ్జెట్ కేటాయించాలని, ప్రొక్యూర్ విభాగం వారు సహకారం అందించి సకాలంలో మందులు అందుబాటులో వుంచాలని ఐ ఎన్ టి యూ సి ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ కోరారు. శుక్రవారం వి ఎస్ జి 1హెచ్ విభాగాధిపతి డాక్టర్ కె.హెచ్ ప్రకాష్ మరియు డాక్టర్ సారంగి లను యూనియన్ నాయకులతో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి పలు అంశాలపై చర్చించారు. ఆసుపత్రిలో వైద్య సిబ్బంది తగ్గిపోతున్నారని మెరుగైన వైద్య సేవలకోసం తక్షణమే సిబ్బంది నియామకాలు చేపట్టాలని,రోగులకు కావలసినటువంటి మందులను అన్ని అందుబాటులో ఉంచాలని, రిఫరల్ హాస్పిటల్స్ విషయంలో కార్మికులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఆయా ఎంఓయూ హాస్పిటల్స్ కు సరైన మార్గనిర్దేశకాలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా విఎస్జిహెచ్ హెచ్ఓడి డాక్టర్ కె.హెచ్ ప్రకాష్ మాట్లాడుతూ రిఫరల్ హాస్పటల్స్ విషయంలో ఎటువంటి ఇబ్బందులు పడాల్సిన పనిలేదని, ఒకసారి క్రెడిట్ లెటర్ ఇష్యూ చేసిన తర్వాత ఎటువంటి డబ్బు చెల్లించకుండా పూర్తి వైద్యం చేయించుకోవచ్చని, కార్మికులకు సర్వీస్ ఇవ్వడం కోసం మా వైద్య సిబ్బంది పారామెడికల్ సిబ్బంది సిద్ధంగా ఉన్నామని, ఎటువంటి సహకారం అందించడానికైనా ముందుంటామని, మాకు కొన్ని ఆంక్షలు ఉన్నా వాటిని అధికమించి కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మేము కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కారు రమణ, గొందేసి ప్రభాకర్ రెడ్డి, కొమ్ము ప్రసాద్,మెడికల్ జగదీష్,డి మోహన్, గోపాలకృష్ణ, జెర్రిపోతుల మోహన్ కుమార్, సుదర్శన్, ప్రసాద్,నేహా,కుమార్,నాయక్ ,రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

ఆర్థిక పరమైన సమస్యలు పరిష్కరానికి శ్రీకారం

మంత్రి బొత్స సత్యనారాయణ

విశాఖపట్నం,జనవరి 5, మేజర్న్యూస్: ఆర్టీసీ ఉద్యోగులకు ఆర్థిక పరమైన సమస్యలు పరిష్కరించాటానికి చర్యలు తీసుకుంటామని మంత్రుల సబ్ కమిటీ సభ్యుడు, రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. ఆర్టీసీ వైఎస్సార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఆర్.దేవరాజులు, జి.శ్రీనివాసరావుల అధ్యర్యం లో రాష్ట్ర కమిటీ బృందం మంత్రి బొత్స సత్యనారాయణ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు అయిన కార్యాలయంలో తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులకు రావలసిన లీవ్ ఎన్ క్యాష్ మెంట్ పండుగలోపే త్వరితగతిన ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే ఇతర ఆర్థిక పరమైన అంశాలు పరిష్కరానికి కృషి చేస్తానని చెప్పారు. మంత్రిని కనిసిన వారిలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు టి.రాజేంద్ర, రాష్ట్ర కోశాధికారి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు జి.వి.రావు, రవిబాబు, జానీ, జి.రాధాకృష్ణ, ఉప ప్రధాన కార్యదర్శులు జి.పి.రావు, టి.రవి శంకర్, కమిటీ సభ్యులు పి.వి.రావు, ఎం.ఎస్.రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

నిజం గెలవాలి కార్యక్రమం

విశాఖపట్నం,జనవరి 5, మేజర్న్యూస్:నిజం గెలవాలి ఒక చారిత్రక అవసరం..టిడిపి యువనేత ఆడారి కిషోర్ ఉత్తరాంధ్ర జిల్లాల్లో నారా భువనేశ్వరి ఆధ్వర్యంలో జరుగుతున్న నిజం గెలవాలి కార్యక్రమం ఒక చారిత్రిక అవసరమని తెలుగుదేశం పార్టీ యువనేత, మిషన్ కర్షకదేవోభవ జాతీయ అధ్యక్షులు ఆడారి కిషోర్ కుమార్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు అరెస్టు వార్త విని మృతిచెందిన కుటుంబాలను విశాఖలో పరామర్శిస్తున్న నారాభువనేశ్వరిని ఆయన ఎస్టీబిఎల్ వద్ద మర్యాద పూర్వకంగా కలిశారు. ఒక మంచి కార్యక్రమం విశాఖజిల్లాలో చేపడుతున్నారని అన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఓట్లు దండుకోవడం అధికార పార్టీ అవసరమైతే..ప్రజలను ఆదుకోవడం, వారికి ధైర్యాన్ని ఇవ్వడం తెలుగుదేశం పార్టీకి కావాలని, ప్రజలతో ఎల్లప్పుడూ ఉండేది టిడిపి మాత్రమేనని అన్నారు. చంద్రబాబు అరెస్టు అయిన తరువాతన సేవ్ డెమోక్రసీ ఉద్యమం చేస్తున్న సమయంలో నారాభువనేశ్వరి ఇచ్చిన ప్రోత్సాహం మరువలేనిదన్నారు. ఈ

వయసులో కూడా ఆమె తమను నమ్ముకున్న కార్యకర్తల కోసం శ్రమకోర్చి తిరుగుతుండటం అభినందనీయమన్నారు. ఆమె స్ఫూర్తితో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని అన్నారు. తెలుగు ప్రజలంతా టిడిపీతోనే ఉన్నారని, అధికార పార్టీ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా, బెదిరింపులకు పాల్పడినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో ఆడారి కిషోర్ యువసేన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలు అర్హులందరికీ అందాలి

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి
- జిల్లాలో 2608 మందికి రూ.2.79 కోట్లు లబ్ధి
సంయుక్త కలెక్టర్ కె. కార్తీక్

పాడేరు:జనవరి 05,మేజర్ న్యూస్ :అర్హత ఉన్న ఏ లబ్దిదారు కూడా సంక్షేమపథకాలను మిస్ కాకుండా చూడాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలకు మన ప్రభుత్వం ఎప్పుడూ తోడుగా నిలబడుతుందని, అర్హత ఉండి సాంకేతిక కారణాలతో అందని వారికి పథకాన్ని వర్తింప చేయాలనే తలంపుతోనే ఈ మంచి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు.అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి అందని వారికి సిఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి శుక్రవారం తన క్యాంపు కార్యాలయం నుంచి బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమచేశారు. కార్యక్రమం ద్వారా 68,990 మంది అర్హులకు రూ.97.76 కోట్లను సీఎం జగన్ జమ చేశారు. ఇలా ఏటా రెండు పర్యాయాలు.. జనవరి-జూన్ మధ్య అందించిన సంక్షేమ పథకాలకు సంబంధించి ఏ కారణంతోనైనా మిగిలిపోయిన వారికి జూన్-జూలైలోను.. అలాగే, జూలై నుంచి డిసెంబర్ వరకు మిగిలిపోయిన వారికి డిసెంబర్ జనవరిలో సాయం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనని అన్నారు.తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి నవరత్నాలు - ద్వైవార్షిక నగదు మంజూరు కింద అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా సంక్షేమ పథకాలు అందని వారికి నగదు సీఎం చేతుల మీదుగా వారి ఖాతాల్లో జమ చేసే కార్యక్రమంలో జిల్లా నుంచి సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అర్హత ఉండి వివిధ కారణాలతో నవరత్నాలు అందని 2608 మందికి ఈ రోజు రూ. 2,79,42,000 లు వారి ఖాతాల్లో జమ కానున్నాయని అన్నారు. ఈబిసి నేస్తం, అమ్మఒడి, జగన్న చేదోడు, వై ఎస్ ఆర్ కళ్యాణ మస్తు, వాహన మిత్ర, తదితర పథకాలతో వారికి లబ్ది చేకూరుతుందని చెప్పారు. కొత్తగా మరో 1100 మందికి కొత్తగా వివిధ పెన్షన్లు మంజూరు చేసామని చెప్పారు.ఈ సమావేశంలో డిఆర్డిఎ పీడీ డి. మురళి, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

13 వ వార్డు లో పెన్షన్ అందజేసిన ఆర్ఎస్ నాయుడు

- ఆరిలోవ, జనవరి 5, మేజర్ న్యూస్ : జీవీఎంసీ 13వ వార్డు సచివాలయం -4, లో 17 వ బూత్ కన్వీనర్ డాక్టర్. ఆర్ఎస్ నాయుడు శుక్రవారం వాలంటరీలతో కలిసి లబ్ధిదారులకు వృద్ధాప్యం పెన్షన్ అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మేనిఫెస్టో లో ఉన్న నవరత్నాలలో మూడు వేల రూపాయలను అందజేస్తానని అన్న ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నా ముఖ్యమంత్రికి పెన్షన్ దారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 17వ బూత్ కన్వీనర్ డాక్టర్ ఆర్ఎస్ నాయుడు, సచివాలయం వాలంటరీలు పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

చిన్నాపురం జంక్షనులో గంజాయితో పట్టుబడ్డ అయిదుగురు వ్యక్తులు అరెస్టు.

పద్మనాభం,జనవరి 5, మేజర్ న్యూస్: మండలంలో చిన్నాపురం జంక్షనులో శుక్రవారం గంజాయితో పట్టుబడ్డ అయిదుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు పద్మనాభం మండల సి.ఐ.కె.సన్యాసినాయుడు చెప్పారు. సి.ఐ.అందించిన వివరాలు ప్రకారం ఒరిస్సా రాష్ట్రం చిత్రకొండ గ్రామం నుండి అరకు,దుంబ్రిగుడ, కోరాపుట్, హుకుంపేటలకు చెందిన కె.గోపాల్, ఎస్. బోరా, పి.వరప్రసాద్, జి.రామకృష్ణ, పి.రవిబాబులు సుమారు 120 కేజీల గంజాయిని కారుపై విశాఖపట్నం తరలిస్తుండగా పద్మనాభం మండలం చిన్నాపురం జంక్షనులో తనిఖీలు చేస్తన్న పద్మనాభం పోలీసులకు పట్టుబడ్డారు.దీని విలువ సుమారు ఆరు లక్షల రూపాయల ఉంటుందని సి.ఐ.చెప్పారు.అయితే గంజాయితో పట్టుబడ్డవారిని పద్మనాభం తహాశీల్దారు వేణుగోపాల వద్ద పోలీసులు హాజరు పర్చారు. దీంతో కేసు నమోదుచేసి గంజాయితో పట్టు బడ్డవారిని అరెస్టు చేసి రిమాండుకు పంపినట్లు పోలీసులు చెప్పారు.

సామయ్యవలస వద్ద గోస్తనీనదిలో పడి వ్యక్తి మృతి.

పద్మనాభం

వైయస్సార్ ప్రమాద బీమా అందజేత

నరసన్నపేట,జనవరి5(మేజర్న్యూస్):వైఎస్ఆర్ ప్రమాద భీమా అందజేసిన యువనాయకులుడాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య. నరసన్నపేట పట్టణంలో ముద్దాడ వీధికి చెందిన పల్లి అప్పన్న ఇటీవల ప్రమాదం కారణంగా మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకి (భార్య)పల్లి లక్ష్మికి స్థానిక పంచాయితీ

కృష్ణ చైతన్య,నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ బురల్లి శంకర్ అంద జేశారు.ఈకార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు పోన్నాన దాలినాయుడు, తంగుడు జోగారావు, పోలాకి ఎంపీపీ ముద్దాడ బైరాగి నాయుడు, వార్డ్ మెంబెర్ తమడాన బాలకృష్ణ పాల్గొన్నారు.

అనకాపల్లివాసికి నారాయణ వలస సంత

60 లక్షల 50 వేలకు దక్కించుకున్న సింహాచలం

కోటబొమ్మాలి జనవరి 5, మేజర్ న్యూస్:కోటబొమ్మాలి మండలం నారాయణ వలస వారాంతపు సంత అనకాపల్లి జిల్లా దేవరాపల్లికి చెందిన రొంగలి సింహాచలం 68 లక్షల 50 వేలకు దక్కించుకున్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన నారాయణ వలస వారాంతపు సంత వేలం పాట కార్యక్రమాన్ని స్థానిక ఎంపీడీవో కుప్పిలి ఫణీంద్ర కుమార్ నిర్వహించారు. ఈ వేలం పాట పాడెందుకు తర్ర గణపతి, రొంగలి

సింహాచలం ముందుకు రాగా, సర్కారు వారి పాటగా 6750000 రూపాయలు ఎంపీడీవో నిర్ణయించారు. వేలంపాట అనంతరం 6850000 కు ఖరారు చేశారు. ఇది ఏప్రిల్ 1, 2024 నుండి మార్చి 31, 2025 వరకు వర్తిస్తుందని ఎంపీడీవో తెలిపారు. గత సంవత్సరం గాను ఈ సంత విలువ 9005000 దక్కించుకున్నారు.ఈకార్యక్రమంలో సూపరిండెంట్ రాజేశ్వరమ్మ, నారాయణ వలస సచివాలయ కార్యదర్శి రుణీష, వేలంపాటదారులు, తదితరులు పాల్గొన్నారు.

వంశధార నిర్వాసీత గ్రామాల్లో కలమట బాబూష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ

కొత్తూరు,జనవరి(మేజర్న్యూస్)కొత్తూరు మండలంపరిధిలో గల నిర్వాసీత గ్రామాల్లో పాతపట్నం మాజీఎమ్మెల్యే కలమట వెంకటరమణ ఆధ్వర్యంలో శు క్రవారం బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ చేపట్టారు.గతంలో పార్టీకి దూరం గా ఉన్నావారు,అసంతృప్తి నేతలు,కార్యకర్తలు ఇండ్లకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలుస్తూ తనకు మద్దత్తు ఇవ్వాలని కోరుతున్నారు.ఇంటింటికివెళ్లి తెలుగుదేశం ఎన్నికలప్రణాళిక ను వివరిస్తు

ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేసిన అనంతరం రచ్చ బండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ దేశం పార్టీకి మద్దత్తు ఇచ్చి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.దేశం మిత్రపక్షం కలసి రాష్ట్రంలో ప్రభు త్వం ఏర్పాటుచేయడం ఖాయమ న్నారు. వైసీపీ ప్రభుత్వం పై అన్నిరంగాల ప్రజలు తీవ్ర అసంతృప్తి తో ఉన్నారని తెలుగుదేశంపార్టీని అధికారంలోనికి తీసుకొని రావడానికి సిద్ధంగా ఉన్నారని కలమట వెల్లడించారు.కలమట అద్వర్యంలో వంశధార నిర్వాసిత గ్రామమైన గూనభద్ర ఆర్ ఆర్ కాలనీ లో ఊరేగింపునిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షకార్యదర్శి లు పొత్తరకొండ మోహనరావు, గెడ్డవలసకమలాకరరావు, సర్పంచ్ లు అదపాక శంకరరావు,కొప్పర రామకృష్ణ , టంపల తిరుపతిరావు పలువురు దేశంపార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

చిన్నహరిశ్చంద్రపురం పాఠశాల ఆకస్మిక సందర్శన

కోటబొమ్మాలి,జనవరి5(మేజర్న్యూస్:వార్షిక తనిఖీలో భాగంగా చిన్న హరిశ్చంద్రపురం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలని ఎంఈఓ 1

ఎస్ అప్పల్రాజు, ఎంఈఓ 2 ఎల్ విశ్వ ప్రతాప్ సందర్శించారు. దీనిలో భాగంగా విద్యార్థుల పఠణా సామర్థ్యాలు, మధ్యాహ్న భోజన పథకాన్ని, పాఠశాల సౌచాలయాలు, పాఠశాల పరిసరాలు, పాఠశాల రికార్డ్స్ లను, ఉపాధ్యాయుల దినచర్య పుస్తకాలను, లెసన్ ప్లాన్లు, విద్య బోధన పద్ధతులను పరిశీలించి సంతృప్తివ్యక్తం చేశారు. అంతేకాకుండా పాఠశాల విద్యార్థులు అభివృద్ధి పథంలో నడిపేందుకు అవసరమైన సూచనలు సలహాలు ఇచ్చారు.

బెంచీలు వితరణ...

సంతబొమ్మాలి,జనవరి5(మేజర్న్యూస్): మండలం మరువాడ పంచాయతీ రెడ్డిక మరువాడ గ్రామానికి లిసామాజిక వేత్త సూరాడ దాసురాజులి రూ. 25వేలు సొంత సొమ్ము తో ఏడు బెంచీలను వితరణగా అందజేశారు. ఈ మేరకు శుక్రవారం లిసర్పంచ్ సూరాడ ధనలక్ష్మి, వైస్ సర్పంచి సుగ్గ సీతయ్య రెడ్డి, వార్డ్ మెంబర్ వసంత కుమార్ రెడ్డిలి ఆధ్వర్యంలో గ్రామంలో బెంచీలను

కూర్చుని సేదతీరేందుకు వెసులుబాటుగా గ్రామంలో పలుచోట్ల, అలాగే ఆలయం ఆవరణలో వీటిని అమర్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు దాసురాజుకు అభినందనలు తెలియజేశారు.

11 మద్యం బాటిల్స్ తో వ్యక్తి అరెస్టు

కోటబొమ్మాలి, జనవరి 5, మేజర్ న్యూస్:కోటబొమ్మాలి మండలం కొత్తపేట జంక్షన్ వద్ద మద్యం బాటిల్తో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని స్థానిక ఎస్సై షేక్ మహమ్మద్ అలీ తన పోలీస్ సిబ్బందితో పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే విధి నిర్వహణలో భాగంగా కొత్తపేట జంక్షన్ వద్ద పోలీసు సిబ్బందితో ఉన్న ఎస్సై ని చూసి అక్రమంగా మద్యం సీసాలను రవాణా చేస్తున్న కొత్తపేట ఇందిరానగర్ కాలనీకి చెందిన రామపాత్రుని లక్ష్మణరావు అనుమానాస్పదంగా సంచితో కనిపించడంతో ఆయనను చేదించి పట్టుకున్నారు. ఆ సంచిని చూసి తెరవగా అందులో 1680 రూపాయలు విలువ గల 11 మద్యం సీసాలు దొరకడంతో అతనిని ప్రశ్నించగా, తాను పండ్ల దుకాణం నిర్వహిస్తున్నానని, ఆదాయం సరిపోకపోవడంతో రెండో ఆదాయ మార్గంగా మద్యం బాట్లను కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నానని తెలిపాడు. దీంతో అతనిపై ఏపీఎక్సైజ్ చట్టం 2020 సెక్షన్ 34ఏ ప్రకారం అతని అదుపులో తీసుకొని కేసు నమోదు చేసామని ఎస్ఐ షేక్ మహమ్మద్ అలీ తెలిపారు. ఎస్ఐతో పాటుగా పోలీసులు కే గణేష్, సిహెచ్. దుర్గారావు లు ఉన్నారు.

నవరత్నాలు అర్హులందరికీ అందాలి

–ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి

– జిల్లాలో 2143 మందికి రూ.3.12 కోట్లు లబ్ధి

– కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

శ్రీకాకుళం,జనవరి5(మేజర్ న్యూస్):అర్హత ఉన్న ఏ లబ్దిదారు కూడా సంక్షేమపథకాలను మిస్ కాకుండా చూడాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలకు మన ప్రభుత్వం ఎప్పుడూ తోడుగా నిలబడుతుందని, అర్హత ఉండి సాంకేతిక కారణాలతో అందని వారికి పథకాన్ని వర్తింప చేయాలనే తలంపుతోనే ఈ మంచి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు.అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి అందని వారికి సిఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి శుక్రవారం తన క్యాంపు కార్యాలయం నుంచి బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమచేశారు. కార్యక్రమం ద్వారా 68,990 మంది అర్హులకు రూ.97.76 కోట్లను సీఎం జగన్ జమ చేశారు. ఇలా ఏటా రెండు పర్యాయాలు.. జనవరి–జూన్ మధ్య అందించిన సంక్షేమ పథకాలకు సంబంధించి ఏ కారణంతోనైనా మిగిలిపోయిన వారికి జూన్–జూలైలోను.. అలాగే, జూలై నుంచి డిసెంబర్ వరకు మిగిలిపోయిన వారికి డిసెంబర్ జనవరిలో సాయం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనని అన్నారు.తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి నవరత్నాలు – ద్వైవార్షిక నగదు మంజూరు కింద అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా సంక్షేమ పథకాలు అందని వారికి నగదు

సిఎం చేతుల మీదుగా వారి ఖాతాల్లో జమ చేస కార్యక్రమంలో జిల్లా నుంచి కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ జిల్లాలో అర్హత ఉండి వివిధ కారణాలతో నవరత్నాలు అందని 2143 మందికి ఈ రోజు రూ. 3,11,64,678 లు వారి ఖాతాల్లో జమ కానున్నాయని అన్నారు. ఈబిసి నేస్తం, అమ్మఒడి, కాపు నేస్తం, మత్స్యకార భరోసా, వాహన మిత్ర తదితర పథకాలతో వారికి లబ్ది చేకూరుతుందని చెప్పారు. కొత్తగా మరో తొమ్మిది వేల మందికి వివిధ పెన్షన్లు మంజూరు చేసామని చెప్పారు.

అన్న లేని లోటు తీర్చారు:

శ్రీకాకుళం నగరం చంపాగల్లి వీధికి చెందిన కనకం సాయి ప్రత్యూష ముఖ్యమంత్రికి జిల్లా నుంచి కృతజ్ఞతలు తెలిపి మాట్లాడారు. జగనన్న చేదోడు పథకం పథకం ద్వారా తనకు అందిన సహాయంతో ఒక చిన్న టైలరింగ్ షాపును నడుపుతున్నానని, భవిష్యత్తులో దాన్ని బోటిక్ స్థాయికి తీసుకెళ్లడం తన ఆశయమని చెప్పారు. తనకు జగనన్న కాలనీ ఇండ్ల స్థలం వచ్చిందని, త్వరలోనే దాని నిర్మాణం పూర్తి చేసుకుంటుందని, పేదల దేవుడు సీఎం అని కొనియాడారు. తనకు నిజంగా అన్న లేని లోటును తీర్చారని, మళ్లీ మళ్లీ సీఎంగా జగన్మోహన్ రెడ్డిని చూడాలని తామంతా కోరుకుంటున్నామని అన్నారు.

సమావేశంలో నరసన్నపేట శాసనసభ్యులు, మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, పాతపట్నం శాసనసభ్యులు రెడ్డి శాంతి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పిరియ విజయ, సుడా చైర్పర్సన్ కోరాడ ఆశాలత, పొందర కురాకుల, శ్రీశయన కార్పోరేషన్ ఛైర్పర్సన్లు రాజాపు హైమావతి, డి. పి.దేవ్, డిఆర్డిఎ పీడీ డి. విద్యా సాగర్, బీసీ కార్పొరేషన్ ఈడి గెడ్డమ్మ, సచివాలయాల నోడల్ అధికారి వాసుదేవ రావు తదితరులు పాల్గొన్నారు.

పెరటి కోళ్ళు పెంపకంతో అదనపు ఆదాయం

డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య

నరసన్నపేట,జనవరి 5(మేజర్న్యూస్):పెరటి కోళ్ళు పెంపకం ద్వారా స్వయం శక్తి సంఘాల మహిళలకు అదుపు ఆదాయం చేకూరుతుందని, లబ్ధిదారులందరూ పెరటి కోళ్ల పెంపకాన్నిసద్వినియోపరుచుకోవాలని రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇన్చార్జి, నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య పేర్కొన్నారు.శుక్రవారం ఉదయం వెలుగు కార్యాలయం వద్ద 40 మంది లబ్ధిదారులకు ఈ పెరటి కోళ్ల యూనిట్లను పంపిణీ చేశారు.వైయస్సార్ ప్రభుత్వం మహిళ అభ్యున్నతికి పాటుపడు తుందని,మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని అన్నారు.ఈకార్యక్రమంలో జడ్పిటిసి చింతు అన్నపూర్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు పోన్నాన దాలినాయుడు, సుడా చైర్మన్ కోరాడ ఆశాలత చంద్రభూషణ గుప్తా, నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ బూరల్లి శంకర్, వైస్ ఎంపీపీ పాగోటి రాజారావు

నాయుడు, మండల యువజన అధ్యక్షులు రావాడ గోవిందరావు, పట్టణ యువజన అధ్యక్షులు దండి జయప్రకాష్, ఎంపీటీసీ నేతింటి ఈశ్వరరావు, తో పాటు ఎంపీడీవో మధుసూదన్ రావు, ఏసీ, ఏపీవో, సిసి, సిఎప్ లు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు అడ్డగింత..

–ఫిర్యాదులపై పరిశీలన, సూర్య కథనాలపై స్పందన

–అక్రమ నిర్మాణాలను ఉపేక్షించము

–మేజర్ పంచాయితీ ఈ .ఓ సవర చిన్నారావు

నరసన్నపేట,జనవరి5(మేజర్న్యూస్): నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలోని శివనగర్ కాలనీ, జోగి చెరువు ప్రాంతంలో అక్రమ

నిర్మాణాలను అడ్డుకున్న మేజర్ పంచాయతీ ఈ.ఓ, సచివాలయ సిబ్బంది. జోగి చెరువు ప్రాంతంలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని వచ్చిన ఫిర్యాదు మేరకు శు క్రవారం సచివాలయ సిబ్బందితో నిర్మాణాలు చేపడుతున్న ప్రాంతాన్ని పరిశీలించిన ఈ ఓ సవర చిన్నారావు చెరువు గర్భంలో నిర్మాణాలు చేపట్టకూడదని, గ్రామపం చాయతీ అనుమతులు లేకుండా అక్రమ నిర్మా ణాలు చేపడితే చర్యలకు ఉపక్రమిస్తామని, అను మతి పత్రాలు ఉంటే చూపించాలని లేనియెడల నిర్మాణాలను నిలుపుదల చేయాలని నిర్మాణ దారులను హెచ్చరించిన నరసన్నపేట మేజర్ పంచాయతీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సవర. చిన్నారావు.ప్రభుత్వ స్థలాలను, చెరువులను ఆక్రమించుకోవడం నేరమని, ఆక్రమణకు గురైన

ప్రాంతంలో ఉన్న కర్రలను గ్రామపంచాయతీ సిబ్బంది సహాయముతో తొలగించారు. నరసన్నపే ఎట పట్టణ పరిధిలో పంచాయితీ అనుమతి లేకుండా నిర్మిస్తున్న నిర్మాణాలపై, ప్రభుత్వ స్థలాలలో ,చెరువు గర్భాలలో అక్రమ నిర్మాణాలపై పరిశీలన చేసి కఠిన చర్యలు తీసుకుంటామని మేజర్ పంచాయతీ ఈ.ఓ చిన్నారావు తెలియజేశారు.

రాజన్న బిడ్డ రాకతో కాంగ్రెస్కు పూర్వ వైభవం

డిసిసి ప్రధాన కార్యదర్శి డి. మధుసూదనరావు

నరసన్నపేట,జనవరి5(మేజర్న్యూస్):వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె శ్రీమతి షర్మిల ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినందనీయం ఆమె సముచితమైన నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తున్నానని డిసిసి ప్రధాన కార్యదర్శి దుప్పట్ల మధుసూదనరావుఅన్నారు.కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవ చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన వైట్కయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజానాయకుడిగా గుర్తింపు పొందారని ,అదే స్థాయిలో ఈ దేశానికి గాంధీ కుటుంబం నుండి రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే తన ధ్యేయంగా పనిచేశారు.కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో ఎంతో గుర్తింపు తీసుకొచ్చారు, ఆయన మరణాంతరం

వైయస్ వారసులుగా షర్మిలమ్మ రాజకీయ రంగ ప్రవేశం చేసి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కి తన వంతు కృషి చేశారు.రాహుల్ గాంధీ ప్రధానమంత్రి చేయడం తన తండ్రి ఆశయబాటను నేడు షర్మిల తాను చేపట్టారు. అదే క్రమంలో కాంగ్రెస్ పార్టీలో ఆమె చేరడం ఈ దేశ, రాష్ట్ర భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీతోనే పూర్వ వైభవం మరల వస్తుందని మా ఆశాభావం. బిజెపి ఇతర ప్రాంతీయ పార్టీల క్షుద్ర రాజకీయాలను తిప్పి కొట్టి ఈ రాష్ట్ర ప్రజల కోరిక నెరవేర్చడం కోసం మరల కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరడం మా అందరికీ చాలా సంతోషదాయకం కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ అరాచక పాలన అందమొందించడానికి ఇదే మంచి తరుణం కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం కి కాంగ్రెస్ పార్టీని వీడిన నాయకులు పునరాలోచించాలని తిరిగి కాంగ్రెస్ పార్టీకి రావాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాం 2024లో దేశంలోనూ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టిస్తుందని ఈ సందర్భంగా డిసిసి ప్రధాన కార్యదర్శి దుప్పట్ల మధుసూదనరావు తెలియజేశారు.

ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే

అంగన్వాడీల సమస్యలు పరిష్కారం కావడం లేదు

–ఇరవై రోజు గడచినా ఆరు లోపు పిల్లలకు పౌష్టి కాహారం లేదు

–అంగన్వాడీలను బెదిరిస్తే సమస్యకు పరిష్కారమా?

–దేశం పార్టీ మండల ప్రధానకార్యదర్శి గెడ్డవలస ధ్వజం

కొత్తూరు,జనవరి05(మేజర్న్యూస్) వైసీపీ ప్రభుత్వనిర్లక్ష్యం వల్ల నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీ లసమస్య పరిష్కారం కావడం లేదని దేశం సీనియర్ నేత మరియు మండల దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గెడ్డవలస కమలాకరరావు తీవ్ర స్థాయిలో ఆరోపించారు. తమ సమస్యలు పరిష్కరించాలని నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీ పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడనాడాలని అన్నారు. ఆరు సంవత్సరాలలోపు వయస్సు కలిగిన పిల్లలకు పౌష్టికాహారం అందక పోవడంవల్ల ఇబ్బందులు ఎదురకొంటున్న ప్రభుత్వం లో చలనం లేదన్నారు.విధుల్లో చేరాలని అంగన్వాడీ లకు హుకుం జారీ చేసి ప్రభుత్వం బెదిరిస్తోందని ఆయన ఆరోపించారు.అరకొర జీతాలతో కాలం వెళ్ళదీస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు ప్రభుత్వం అమలు చేస్తున్న ఆసరా, చేయూత వంటి సంక్షేమ పథకాలు అమలు చేయక పోవడం చాలా

భాధాకరమన్నారు. జగన్ పాదయాత్ర లో తెలంగాణ అంగన్వాడీ ల కంటే వెయ్యి రూపాయలు అదనం చెల్లిస్తామని ఇచ్చిన హామీ ని ఐదేళ్లు గడిచినా అమలు చేయకుండా మోసం చేశారని గెడ్డవలస ఆరోపించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పాతపట్నం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తుందని అన్నారు. వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక కార్య క్రమాలు దేశం పార్టీ విజయానికి దోహదపడతాయని అన్నారు. పాతపట్నం నుండి కలమట వెంక టరమణ అత్యధిక మెజార్టీ విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఐదేళ్లు కూడా ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదన్నారు.

నిర్దేశిత మెనూను అందజేయాలి..

–మౌలిక వసతులు కల్పనకు ప్రత్యేక దృష్టి సారించాలి

–డైరెక్టర్ ఆచార్య కొక్కిరాల వెంకట ధన బాలాజీ

ఎచ్చెర్ల, జనవరి 05 (మేజర్ న్యూస్):– నిర్దేశిత మెనూను అందజేయాలని డైరెక్టర్ ఆచార్య కొక్కిరాల వెంకట ధన బాలాజీ అన్నారు. రాజీవ్ గాంధీ సాంకేతిక వైజ్ఞానిక విశ్వవిద్యాలయం రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఐఐఐ లో డైరెక్టర్ కొక్కిరాల బాలాజీ శుక్రవారం ఉదయం ఆకస్మికంగా మెస్ సందర్శించారు. ఉదయం తయారుచేసిన అల్పాహారం పరిశీలించి సంతృప్తి

వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి అల్పాహారం చేశారు. విద్యార్థినీ విద్యార్థులకు అందజేసిన ఆహారం క్వాలిటీ విషయంలో యెక్కడా రాజీ పడవద్దుఅని ఐఐఐటి అధికారులను ఆదేశించారు.శ్రీకాకుళం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రామకృష్ణ ముని మరియు మెస్ కోఆర్డినేటర్లు ,తేజకిరణ్, లక్ష్మి నారాయణ,ప్రకాష్ రావు, మెస్ కమిటీ సభ్యులు మెస్ లను సందర్శించారు. ఆహారం తయారీకి వాడే అన్ని పదార్థాల నాణ్యత ను పరిశీలించారు. విద్యార్థులతో సమావేశం అయి వారి అభిప్రాయాలపై ఆరాతీశారు. అనంతరం మెస్ కమిటీతో సమావేశమై మాట్లాడుతూ మెరుగైన ఆహారం అందించడం ద్వారా విద్యార్థినీ విద్యార్థులు విద్యపై దృష్టి సారించే అవకాశం ఉందన్నారు. నాణ్యమైన ఆహారం అందించడం లో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశంపై పలు సూచనలు, సలహాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కేవీజీడీ బాలాజీ, ఓ.ఎస్.డి ఎల్.డి. సుధాకరబాబు, పరిపాలనఅధికారి మునిరామ కృష్ణ, డీన్ అకడమిక్స్ మోహన్ కృష్ణ చౌదరీ, డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ గేదెల రవి, ఫినాన్స్ ఆఫీసర్ డా. అసిరి నాయుడు, చీఫ్ వార్డెన్ నర్సింహాఅప్పడు, ఉద్యోగులు, సహచర ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

17 సూర్య
శ్రీకాకుళం

బస్ షెల్టర్ నిర్మాణానికి శంకుస్థాపన

నరసన్నపేట,జనవరి5(మేజర్న్యూస్):నరసన్నపే

గ్రామం జగనన్న కాలనీ జంక్షన్ వద్ద బస్ షెల్టర్ నిర్మాణానికి శుక్రవారం సాయంత్రం రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్, నరసన్నపేట నియోజకవర్గం యువ నాయ కులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య శంఖు స్థాపన చేశారు. జగనన్న కాలనీ వాసులకు ఈ బస్ షెల్టర్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.ఈకార్యక్రమంలో నరస న్నపేట జెడ్పీటీసీ చింతు అన్నపూర్ణ రామారావు,మేజర్ పంచాయతీ సర్పంచ్ బురల్లి శంకర్, పట్టణ పార్టీ అధ్యక్షులు పొట్నూరు సాయిప్రసాద్, ధర్మాన బువ్వాజీ, కనపల అరవింద్, కోటిపల్లి శ్రీనివాసరావు కల్లేపల్లి లక్ష్మణరావు, మానెం శివ నేతింటి సింహాచలం , కొంగరపు చెన్నారావు, తోపాటు జమ్ము వార్డు నెంబరు గ్రామస్తులు పాల్గొన్నారు.

జిల్లాలో క్రొత్తగా, 4958 కార్డులను మంజూరు

జాయింట్ కలెక్టర్ ఎం నవీన్

శ్రీకాకుళం, జనవరి 05(మేజర్ న్యూస్): జిల్లాలో క్రొత్తగా, 4958 కార్డులను మంజూరయ్యాయని జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా జిల్లాలో ప్రస్తుతం ఉన్న 6,70,325 కార్డుదారులకు ప్రతి నెలా బియ్యం మరియు నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.ద్వై వార్షిక పథకంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అర్హులై ఉండి, ఆగష్టు, 2023 నుండి డిసెంబర్ 2023 మధ్య క్రొత్త రైస్కార్డు మరియు కార్డు విభజన కొరకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరికి కొత్త బియ్యం కార్డులను మంజూరు చేయడం జరిగినది. క్రొత్తగా మంజూరు చేసిన కార్డుదారులకు జనవరి నెల నుండే బియ్యం మరియు ఇతర నిత్యావసర సరుకులను పంపిణీ జరుగుతుంది. కావున క్రొత్తగా కార్డులు మంజూరు అయిన కార్డుదారు లందరూ, ఈ విషయం గమనించి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేయబడుతున్న బియ్యం మరియు నిత్యావసర సరుకులను %వీణఖ% వాహనాల ద్వారా ఇంటివద్దనే పొందవలసినదిగా తెలియజేయడమైనదని జాయింట్ కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రోడ్లు లేక ప్రభుత్వ రేషన్ కు నానా ఇబ్బందులు

కొత్తూరు,జనవరి05(మేజర్న్యూస్)కొత్తూరు మండలం గొట్టిపల్లి పంచాయితీ పరిధిలో గల మారుమూల గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేక ప్రతీ నెల రేషన్ సరకులు తీసుకొని రావడానికి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని గిరిజన సంఘంజిల్లా అధ్యక్షులు నిమ్మక అప్పన్న ఆవేదన వ్యక్తం చేశారు.గొట్టిపల్లి పంచాయితీ పరిధి లో కొండల మీదనున్న ఆదివాసీ గిరిజన గ్రామాలు పెద్ద రోడ్డు సౌకర్యం కల్పించి నిత్యంరేషన్ తీసుకొని రావడానికి చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే మారుమూల గిరిజన గ్రామాలకు రోడ్లు నిర్మాణం చెపట్టనున్నట్లు ఎమ్మెల్యే అప్పట్లో ఇచ్చిన హామీ ఇంతవరకు నెం వేర్చలేదనిఆయన అన్నారు.ఆదివాసీ నేత అప్పన్న మాట్లాడు తూ ఈ మారుమూల గ్రామాలకు రహదారి సౌకర్యంలేకపోవడం వల్ల రేషన్ పంపిణీ చేసే వాహనం మీదకు రాక పోవడం వల్ల రేషన్ తీసుకోడానికి గిరిజనులు ఇక్కట్ల కు గురౌతున్నారని ఆయన ఆరోపించారు.ఈ ప్రాంత రోడ్లు సమస్య అస్పష్టత గానే ఉంది.అత్యవసర వైద్య పరిస్థితులు తలెత్తినప్పుడు ఆసుపత్రులకు వెళ్లలేక ప్రాణాలు పోయే సంఘటనలుఉన్నాయని నిమ్మక అన్నారు.ప్రభుత్వం తక్షణం చర్యలు రోడ్లకు మరామత్తులు చేపట్టాలని డిమాండ్చేశారు. ఈ కార్యక్ర మంలో సవరశ్రీను, సవర రాజమ్మిసవర జోయంతి,సవర చిన్న తదితరులు పాల్గొన్నారు.

రింగ్ మీ మొబైల్ షాప్ ప్రారంభోత్సవం

పలాస,జనవరి5(మేజర్న్యూస్)పలాస నియోజకవర్గం మందస మండలం బాలిగాం జంక్షన్ లో రింగుమీ మొబైల్స్ షాప్ ప్రారంభోత్సవం లో పాల్గొని రిబ్బన్ కట్ చేసిన తెలుగుదేశం పార్టీ పలాస నియోజకవర్గ ఇంచార్జి శ్రీమతి గౌతు శిరీష .అనంతరం బాలిగాం గ్రామంలో జరుగుతున్న గాయత్రీ మహాయజ్ఞం కార్యక్రమంలో పాల్గొన్న గౌతు శిరీష, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భావన దుర్యోధన, లబ్బ రుద్రయ్య, బమ్మిడీ కర్రయ్య,తమిరి భాస్కరరావు, ముడుముంచి నవీన్ కుమార్,మామిడి తాతారావు, రింగు మీ మొబైల్ అధినేత గున్న విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

మూడు వేలు పెన్షన్ ఇచ్చే రాష్ట్రం ఆంధ్రప్రదేశ్

పెన్షన్ పెంపు ఉత్సవాలలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు జనవరి 05(మేజర్ న్యూస్)దేశంలో మూడువేలు రూపాయలు పెన్షన్ ఇచ్చే మొట్టమొదటి రాష్ట్రంఆంధ్రప్రదేశే నని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతిఅన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం లోశుక్రవారం వృద్ధాప్యపు మరియు సామాజిక భద్రత పెంపు ఉత్సవం లో ఆమె ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయం గా జగన్పనిచేస్తున్నారని అన్నారు.మళ్లీ జగన్ ను అధికారంలోనికి తీసు

జగనన్న ఆరోగ్య సురక్షతో అందరికీ అందుబాటులో వైద్యం

- ఎంపీడీవో పైడితల్లి

గరుగుబిల్లి, జనవరి 5, మేజర్‌న్యూస్: జగనన్నఆరోగ్య సురక్ష కార్యక్రమముతో అందరికీ అందుబాటులో వైద్యంతో పాటు ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యముగా ఈ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం జరిగిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జి పైడితల్లి అన్నారు మండలంలోని పెద్దూరు సచివాలయం పరిధిలోని బురద వెంకటాపురం గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక వైద్య నిపుణులు వైద్య సహాయం నిమిత్తం వచ్చే వారికి తనిఖీలు నిర్వహించడంతో పాటు మందులను అందజేశారు. అదే విధముగా ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం చేపట్టిన బృహత్తర కార్యక్రమంపై అవగాహన కల్పించారు.అనంతరం ఎంపీ డీవో మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణేధ్యేయంగా ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తలపెట్టారన్నారు. ప్రజలు ఈకార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వంబడుగు బలహీన వర్గాల ప్రభుత్వమని పేదవారికి నాణ్యమైన వైద్యం ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమమును ప్రారంభించడం జరిగిందన్నారు. జగనన్న ఆరోగ్య సురక కార్యక్రమం లోభాగంగానిర్వహించినవైద్యశిబిరంలోవైద్యాధికారులు డాక్టర్ సంతోష్ కుమార్, వైద్యసేవలుఅందించారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు చింతల మల్లినాయుడు, వైద్య సిబ్బంది చింతాడ ఉదయకుమారి,సచి వాలయ సిబ్బంది గంట జనార్ధ నరావు,సీమల సాయికుమార్, పూడి మన్మధరావు,వాలంటీ ర్లు మర్రాపు నాగభూషణరా వుతదితరులు పాల్గొన్నారు.

కోలాటం, పార్లు దండాలు తో నిరసన తెలిపిన అంగన్వాడీలు

పాయకరావుపేట, జనవరి 5, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు చేపట్టిన సమ్మె ఈ రోజు తో ఇరవై ఐదు రోజుల కు చేరుకుంది. ఈ మేరకు పాయకరావుపేట లో ఈ రోజు అంగన్వాడీలు కోలాటం, పొర్లు దండాలు పెట్టి తమ నిరసన తెలిపారు. న్యాయం జరిగే వరకూ సమ్మె చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు, యూనియన్ నాయకులు నూకరత్నం, ఫణి, జ్యోతి, తులసి, సత్యవేణి పాల్గొన్నారు.

పాఠశాల దశ నుండే ఆహారం, ఆరోగ్యం పై విద్యార్థులకు అవగాహన అవసరం

- భాష్యం యోగా విద్య శిక్షణ కార్యక్రమంలో

-ఏపీ స్టేట్ యోగ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుల్లేటి సతీష్

చోడవరం, జనవరి 5, మేజర్‌న్యూస్: పాఠశాల దశ నుండే ప్రతి ఒక్కరికి ఆహారం, ఆరోగ్యం, వ్యాయామం పై అవగాహన కలిగే ఉండడం అవసరమని ఆంధ్రప్రదేశ్ స్టేట్ యోగ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, చోడవరం పతంజలి యోగా కేంద్రం నిర్వాహకులు పుల్లేటి సతీష్ అన్నారు. స్థానిక భాష్యం స్కూల్లో విద్యార్థులకు యోగ ఆసనాలపై అవగాహన, ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ కే సంతోష్ కుమార్ ఆధ్వ ర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో యోగా గురు సతీష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో చేపడుతున్న వ్యాయామ, యోగా విద్యపై ప్రధానోపాధ్యాయురాలు కావ్య విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. అనంతరం యోగా గురువు సతీష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోజువారి దినచర్యలో యోగా చేయడం ద్వారా మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, సంపూర్ణ ఆరోగ్యం పెంపొందించుకోవడంతోపాటు, శరీరాన్ని దృఢంగా మార్చుకోవచ్చు అని వివరించారు. అనంతరం యోగా గురువు సతీష్ ను భాష్యం ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్, ప్రధానోపాధ్యాయురాలు కావ్య ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులతో పాటు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

త్వరితగతిన అభివృద్ధి పనులు పూర్తికి చర్యలు

- మండల ఇంజనీరింగ్ అధికారి గౌరిశంకర్రావు వెల్లడి

- పెద్దూరులో పనులు పరిశీలించిన జెఈ గౌరిశంకర్రావు

గరుగుబిల్లి, జనవరి 5, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రస్తుతం చేప డుతున్న అభివృద్ధిపనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని మండల ఇంజనీరింగ్ అధికారి గోపి గౌరిశంకర్రావు వెల్లడించారు.మండల పరిధిలోని పెద్దూ రు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంజూరుఅయిన నిధులతో నిర్మాణం చేపడు తున్న కాలువల పనులను శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయనమాట్లా డుతూ పెద్దూరు గ్రామంలో ప్రస్తుతం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పక్కాకాలువల నిర్మాణం నిమిత్తం నిధులు మంజూర య్యాయన్నారు. ఈ మేరకు ప్రస్తుతం కాలువల పనులు చురుగ్గా జరుగుతున్నాయ న్నారు. అదేవిధంగా మిగిలిన గ్రామపంచాయతీలో జరుగుతు న్న అభివృద్ధి పనులను సకా లంలో పూర్తి చేసేందుకు చర్య లు చేపడుతున్నామని పేర్కొ న్నారు.ఈపరిశీలనలో గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ తెర్లి ఎల్లమునాయుడు,ఇంజనీ రింగ్ సిబ్బంది నెల్లి ఈశ్వరరావు తదితరులు ఉన్నారు.

రక్షిత మంచి నీటి పథకాలు క్లోరినేషన్

- పంచాయతీ కార్యదర్శి కోటేశ్వరరావు వెల్లడి

గరుగుబిల్లి, జనవరి 5, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామంలోని రక్షిత మంచినీటి పథకాలకు సంబం ధించి క్లోనేషన్ పనులు చేపడు తున్నారు. ఈ మేరకు గ్రామం లోని ఆయావీధులకు త్రాగు నీరు సరఫరానిమిత్తం రక్షిత మంచినీటి పథకాలను నిర్మా ణం చేపట్టారు.రక్షిత మంచినీటి పథకాలను ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేసేందుకు చర్యలు చేపడుతున్నామని గ్రామపంచా యతీ కార్యదర్శి ఉప్పల పెదకోటేశ్వరరావు తెలిపారు. రక్షిత మంచినీటి పథకాలు క్లోరినేషన్ తోపాటు సమీపంలో నీరునిలువ ఉండకుండా ఉండేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. రక్షితమంచి నీటి పథకాలను బ్లీచింగ్ పౌడర్ తో శుభ్రం చేయడం జరుగుతుందని కార్య దర్శి కోటేశ్వరరావు తెలిపారు. అదేవిధంగా గ్రామంలోని ఆయావీధుల్లోని పక్కాకాలు వల్లో పూడికలు తొలగిం చేందుకుచర్యలు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. గ్రామంలో పూర్తిస్థాయిలో పారిశుధ్యం మెరుగుపరచడం జరుగుతుందని తెలిపారు.

పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పలుపథకాలు అమలు

- ఎంపీపీరామారావు వెల్లడి

- రైతులు సద్వినియోగం చేసుకోవాలి

గరుగుబిల్లి, జనవరి 5, మేజర్‌న్యూస్: పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పలు పథకాలను అమలు చేయడం జరుగుతుందని ఈ మేరకు రైతులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ అధ్యక్షులు పురిటి రామారావు అన్నారు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పలు పథకాలకు సంబంధించిన బ్రోచర్లను ఎంపీపీ రామారావు, గ్రామపంచాయతీ సర్పంచ్ ఉరిటి నిర్మలలు శుక్రవారం విడుదలచేశారు.ఈసందర్భం గా జరిగిన సమావేశంలో ఎంపీపీరామారావు మాట్లా డుతూ పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో రైతులకు ఉపయోగపడే పలుపథకాలను ప్రభుత్వం అమలుచేయడం జరుగుతుందన్నారు.పశువుల కు కాలానుగుణంగా వచ్చే గొంతువ్యాపు,జబ్బవాపు తది తర వ్యాధులకు సంబంధించిన టీకాలను ఉచితంగా వేయడం జరుగుతుందన్నారు.ఈకార్యక్రమంలో గరుగుబిల్లి ఏరియా పశువైద్యశాల సహాయసంచా లకులు డాక్టర్ బి గణపతిరావు, మండల పశు సంవర్ధకశాఖ అధికారి డాక్టర్ ఎస్ సురేష్ కుమార్,జూనియర్ వెటర్నరీ అధికారి మంత్ర బుడ్డి శ్రీరాము లునాయుడు,పశు వైద్య సిబ్బం ది ఏ వెంకటి,పైడిరాజు,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

7న కొత్తపెంటలో దేవానంద స్వామి 24వ ఆరాధన మహోత్సవం

దేవరాపల్లి, జనవరి 5, మేజర్‌న్యూస్: మండలంలోని కొత్తపెంట గ్రామంలో ఈ నెల 7న (ఆదివారం) శ్రీ సద్గురు దేవానంద సరస్వతి మహారాజ్ వారి 24వ ఆరాధన మహోత్సవం జరుగుతుందని స్థానిక సర్పంచ్ రొంగలి వెంకట్రావు (నీలిమ), దేవానంద స్వామి ఆధ్యాత్మిక జీవన సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కర్రి దేముడు, పిఎస్ కె నర్సింగరావు శుక్రవారం ఒక ప్రకటనలో విలేకరులకు తెలిపారు. ఈ 24వ ఆరాధన కార్యక్రమము నకు దేశ విదేశముల నుండి స్వాము ల వారి శిష్యులు అభిమానులు భక్తులందరూ పాల్గొని సద్గురు దేవానంద చిన్న స్వామీజీని దర్శించి, పూజించి స్వామివారి అనుగ్రహం పొందురని తెలిపారు. ఈ కార్యక్రమమునకు సభాధ్యక్షులుగా స్వామి విష్ణు దేవానంద సరస్వతీ, ప్రధానోప న్యాసకులుగా వడ్లపూడి ఆనందాశ్రమ నుండి రామకృష్ణానంద, శ్రీను సిద్ధాంతి, స్వామి యోగానంద భారతి, మాత జ్యోతి శ్రీ పాల్గొంటారని వారు తెలిపారు. ఆదివారం ఉదయం నుండి సుప్రభాతం, పతావిష్కరణ జపధ్యానములు, నగర సంకీర్తన భగవద్గీత పారాయణం తదితర కార్యక్రమంలో జరుగుతాయి అన్నారు.

కేంద్ర మంత్రి పర్షోత్తమ్ రూపాలా నేడు జిల్లాలో పర్యటన

- చింతపల్లిలో మత్స్యకారులతో ముఖాముఖి

- కేంద్ర పథకాల అమలుపై ఆరా తీయనున్న కేంద్ర మంత్రి

విజయనగరం బ్యూరో, జనవరి 5, మేజర్‌న్యూస్: కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ అభివృద్ధి శాఖల మంత్రి పర్షోత్తమ్ రూపాలా శనివారం జిల్లాలో పర్యటించనున్నట్టు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. కేంద్ర మంత్రి జిల్లాలోని పూసపాటిరేగ మండలం చింతపల్లి గ్రామానికి శనివారం మధ్యాహ్నం 3.00 గంటలకు చేరుకొని సాగర పరిక్రమంలో భాగంగా అక్కడి మత్స్యకారులతో మాట్లాడి కేంద్ర ప్రభుత్వం మత్స్యకారులను ఉద్దేశించి అమలు చేస్తున్న పి.ఎం. మత్స్యవందన యోజన తదితర పలు పథకాల అమలు తీరును తెలుసుకుంటారని వెల్లడించారు. ఈ సందర్భంగా పలువురు మత్స్యకారులకు కిసాన్ క్రెడిట్ కార్డులను అందజేస్తారని పేర్కొన్నారు. రాష్ట్ర మత్స్య, పాడిపరిశ్రమ శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు కూడా యీ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

స్టాడింగ్ కమిటీ సమావేశం

విజయనగరం టౌన్, జనవరి 5, మేజర్‌న్యూస్: నగరపాలక సంస్థ సమావేశ మందిరంలోశుక్రవారం సాయంత్రం మేయర్ విజయలక్ష్మి అధ్యక్షతన స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 28 అంశాలు పొందుపరచగా వాటిలో ఒక్క అంశానికి తప్పా మిగతా 27 అంశాలకు, స్టాండింగ్ కమిటీ సభ్యులు ఆమోదం తెలిపారు. టెండర్ల ప్రక్రియ ఖరారైన వెంటనే పనులు పూర్తీ చేసే విధంగా చొరవ చూపాలని మేయరు విజయలక్ష్మి, ఫ్లోర్ లీడర్ ఎస్ వి వి రాజేష్ సమావేశాన్ని ఉద్దేశించి అన్నారు.అభివృద్ధి పనుల్లో పూర్తి పర్యవేక్షణ ఉండాలని చెప్పారు. ఈ సమావేశంలో కమిషనర్ ఆర్ శ్రీ రాముల నాయుడు, సహాయ కమిషనర్ ప్రసాద్ రావు, స్టాండింగ్ కమిటీ సభ్యులు పట్నాన పైడిరాజు, బోనెల ధనలక్ష్మి, పిన్నింటి కళావతి, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

25వ రోజుకు చేరుకున్న అంగన్వాడీల సమ్మె

సమ్మె శిబిరం వద్ద అంగన్వాడీల నిరసన

గరుగుబిల్లి, జనవరి 5, మేజర్‌న్యూస్: అంగన్వాడీలు చేపట్టిన సమ్మె 25 రోజుకు చేరుకున్న నేపథ్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని సమ స్యలు వద్ద అంగన్వాడీలు నిర సన వ్యక్తం చేశారు. ఈసదర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి బివిరమణ మాట్లా డుతూ ప్రభుత్వం రోజురోజుకు అంగన్వాడిల పట్లనిర్బంధాన్ని ప్రయోగించడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. ఇప్పటికైనా అంగన్వాడిల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం అంగన్వాడి ల సమస్యలు పరిష్కరించాలని లేని యెడల ఆందోళన కార్య క్రమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ మండలనా యకులు మర్రాపు సావిత్రి, కాత్యాయని, కృష్ణవేణి, టి లక్ష్మి పాల్గొన్నారు.

పిఎసిఎస్ ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ప్రారంభం

పాయకరావుపేట, జనవరి 5, మేజర్‌న్యూస్: పాయకరావుపేట పిఎసిఎస్ ఆధ్వర్యంలో మండలంలోని మంగవరం వద్ద పెట్రోల్ బంకును ఎమ్మెల్యే గొల్ల బాబురావు, డిసిసిబి చైర్మన్ కోలా గురువులు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహకార సంఘాలు బలోపేతం జరిగేందుకు వైసిపి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.పెట్రోల్ బంక్ లో వచ్చే లాభాలు సహకార సంఘం అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్ చిక్కాల రామారావు, జడ్పిటిసి లంక సూర్యనారాయణ, ఇసరపు తాతారావు, పిఎసిఎస్ చైర్మన్లు దేవవరపు రాజేష్ ఖన్నా, కే.సుందరలత, కోడా కోటేశ్వరరావు, వంగలపూడి రామారావు,గూటూరు రామ గోవిందు, పన్నీరు పాపారావు, పల్లెల వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

బంగారం, వెండిపై దృష్టి సారించే నాలుగు కొత్త ఫండ్ ఆఫర్‌లను విడుదల చేసిన టాటా అసెట్ మేనేజ్‌మెంట్

విశాఖపట్నం, జనవరి 5, మేజర్‌న్యూస్: టాటా అసెట్ మేనేజ్‌మెంట్ నాలుగు కొత్త స్కీమ్‌లను ప్రారంభించినట్లు వెల్లడించింది. వాటిలో 2 ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఈటిఎఫ్ లు) 2 ఫండ్ ఆఫ్ ఫండ్ (ఎఫ్ ఓ ఎఫ్) వున్నాయి. టాటా గోల్డ్ ఇటిఎఫ్ – ఓపెన్–ఎండెడ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్, బంగారం యొక్క దేశీయ ధరను ప్రతిబింబించటం ట్రాక్ చేయటం చేస్తుంది. ఈ ఎన్ఎఫ్ఓ 2 జనవరి 2024 నుండి 9 జనవరి 2024 వరకు తెరవబడుతుంది టాటా గోల్డ్ ఇటిఎఫ్ ఫండ్ ఆఫ్ ఫండ్– టాటా గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్‌లో పెట్టుబడి పెట్టే ఓపెన్–ఎండ్ ఫండ్ ఫండ్ పథకం. ఒక ఓపెన్–ఎండ్ ఎక్స్ఛే ంజ్ ట్రేడెడ్ ఫండ్, దేశీయంగా వెండి ధరను ప్రతిబింబిస్తుంది. ఎన్ఎఫ్ఓ 2 జనవరి 2024 నుండి 9 జనవరి 2024 వరకు తెరవబడుతుంది టాటా సిల్వర్ ఇటిఎఫ్ ఫండ్ ఆఫ్ ఫండ్ – టాటా సిల్వర్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్‌లో పెట్టుబడి పెట్టే ఓపెన్–ఎండ్ ఫండ్ ఆఫ్ ఫండ్ పథకం. ఎన్ఎఫ్ఓ 2 జనవరి 2024 నుండి 16 జనవరి 2024 వరకు తెరవబడుతుంది బంగారం మరియు వెండిలో పెట్టుబడి పెట్టడం అనేది పోర్ట్‌ఫోలియో యొక్క వైవిధ్యం మరియు దీర్ఘకాలిక స్థిర త్వం కోసం వ్యూహాన్ని అందించడం. కరెన్సీ విలువ తగ్గింపు, ద్రవ్యోల్బణం మరి యు మార్కెట్ అనిశ్చితులకు తట్టుకుని నిలబడే గోల్డ్ ప్రాముఖ్యత తో పాటుగా దా ని కొరత మరియు చారిత్రకంగా సురక్షితమనే దాని స్థితి, సంపదను సమర్థవంతంగా సంరక్షించడంలో మీకు సహాయపడుతుంది.

అనకాపల్లి బీసీ బాలుర గురుకులానికి ఫ్యాన్లు వితరణ

ఎస్.డి గ్రూప్స్ అధినేత కాండ్రేగుల శ్రీరామ్ ఔదార్యానికి పలువురు అభినందన

అనకాపల్లి, జనవరి 5, మేజర్ న్యూస్: అనకాపల్లి బీసీ సంక్షేమ శాఖ మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం కాండ్రేగుల శ్రీరామ్ సొంత నిధులతో ఫ్యాన్లు అందజేశారు. గురుకుల పాఠశాల లో ఫ్యాన్లు లేకపోవడంతో వేసవిలో ఉక్కపోత, ఇపుడు దోమల బెడదతో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను తన దృష్టికి తెచ్చిన వెంటనే ఫ్యాన్లను సమకూర్చిన కాండ్రేగుల శ్రీరామ్‌ను పాఠశాల ప్రిన్సిపాల్ డి వెంకటేశ్వర్లు, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ గంగాధర్ ప్రత్యేకంగా అభినందించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా కాండ్రేగుల శ్రీరామ్ మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా కీలకమమైనదని, గురువులను, తల్లిదండ్రులను గౌరవిస్తూ చిత్తశుద్ధితో సాధనచేస్తే, ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించ వచ్చాన్నారు. ప్రతి విద్యార్థి అనుకున్నది సాధించే వరకు లక్ష్యం వీడరాదన్నారు. అవకాశం ఉన్నంతవరకు మిగిలిన సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు అందివ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహేంద్ర పట్నాయక్, పీఈటీ మదన్ మోహన్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కోలాటమాడుతూ అంగన్వాడీల ఆందోళన



దుంబ్రిగుడ, జనవరి 5, మేజర్‌న్యూస్: సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీ కార్మికులు చేపడుతున్న సమ్మె శుక్రవారం 23వ రోజుకు చేరుకుంది ఈ సందర్భంగా మండల కేంద్రంలోని హైవే రోడ్డు యూనియన్ బ్యాంక్ జంక్షన్ వద్ద అంగన్వాడి కార్మికులు కోలాటం ఆడుతూ ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేశారు. తక్షణమే సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో అందరం ఉధృతం చేపడుతామని పెద్ద ఎత్తున అంగన్వాడి కార్మికులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కే కొండమ్మ , కె సత్యవతి, జీ పవిత్ర ,కార్మికులు హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

లోకల్ క్యాండిట్ కు ఇన్చార్జిగా నియమించాలని ర్యాలీ

దుంబ్రిగుడ, జనవరి 5, మేజర్‌న్యూస్: అరకు అసెంబ్లీ నియోజకవర్గంలో లోకల్ కేండిట్ కు వైసీపీ పార్టీ అధిష్టానం ఇన్చార్జిగా నియమించాలని ఆ పార్టీ నాయకులు శుక్రవారం మండలంలోని అరకు వారపు సంతలో భారీ ర్యాలీ నిర్వహించారు. నాన్ లోకల్ వద్దు లోకలే ముద్దు, బీసీ మాధవి గోబ్యాక్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ అరకు నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల్లో వైసిపి పార్టీకి మంచి నాయకత్వ నాయకులు ఉన్నప్పటికీ వేరే నియోజకవర్గం నుంచి ఎంపీ మాధవిని కేటాయించడం సరికాదని తక్షణమే ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి ఎంపీపీ నీలవేణి, హుకుంపేట జడ్పిటిసి ఆర్ మత్యులింగం ,వైసీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగాధర్ స్వామి, బి సింహాచలం, సిహెచ్ కృష్ణారావు, నైని సత్తిబాబు, రఘునాథ్, భాస్కరరావు, కోఆప్షన్ సభ్యులు మదిన కిరణ్ కోడా సింహాద్రి, ఆనంద్, అరకు, అనంతగిరి, దుంబ్రిగూడ, పెదబయలు ముంచగిపుట్టూ, హుకుంపేట మండలాల నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

స్థానిక ప్రాథమిక స్కూల్లో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్. ఎఫ్ ఐ

ఆధ్వర్యంలో టెన్త్ క్లాస్ మోడల్ నమునా పేపర్లు విడుదల

అచ్యుతాపురం, జనవరి 5, మేజర్‌న్యూస్: అచ్యుతాపురం మండలంలో స్థానిక ప్రాథమిక స్కూల్లో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టెన్త్ క్లాస్ మోడల్ నమూనా పేపర్లు విడుదల చేయడం జరిగింది. ఈ పేపర్లు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీ పాఠశాల ప్రాథమిక ఉపాధ్యాయురాలు పద్మావతి చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సెక్రెటరీ ఎం రమణ పాల్గొన్నారు వారు మాట్లాడుతూ విద్యార్థులకు పోటీ పరీక్షలు కాంపిటేటివ్ టైప్ అలవర్చడం కోసం ప్రతి సంవత్సరం ఇటువంటి మోడల్ నమూనా పరీక్షలు నిర్వహిస్తూ ఉంటాము పోరాటాలనే కాకుండా విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంచే విధంగా ఇటువంటి కార్యక్రమాలను ఎస్ఎఫ్ఐ గా చేపడుతున్నామని కావున విద్యార్థులు యాజమాన్యాలు ఉపాధ్యాయులు సహకరించి మరింత ఉత్సాహంగా ఇటువంటి పరీక్షలు జరపడానికి ప్రోత్సహిస్తారని కోరుకుంటున్నామన్నారు అదే విధంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీ మాట్లాడుతూ ఇటువంటి పరీక్షలు నిర్వహించడం వల్ల పదవ తరగతి విద్యార్థులకు భవిష్యత్తులో ఎటువంటి పోటీ పరీక్షలు ఎదుర్కోవడానికైనా సిద్ధంగా ఉంటారని అన్నారు ఈ కార్యక్రమంలో ఇతర ఎస్ఎఫ్ఐ నాయకులు అచ్యుతాపురం మండలంలో 400 మంది విద్యార్థులు ఈ పరీక్షలు హాజరయ్యారు.

పలువురికి మత్స్యకార కమిటిలో చోటు

- జాతీయ మత్స్యకార సంఘం ఉత్తరాంధ్ర ఇంచార్జిగా కోర్లయ్య

- రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా శ్రీనివాస్

నక్కపల్లి, జనవరి 5, మేజర్‌న్యూస్: జాతీయ మత్స్యకార సంఘం లో నక్కపల్లి మండలానికి పలువురుకు ప్రాధాన్యత కల్పించారు.మండలంలోని దొండవాక గ్రామానికి చెందిన మాజీ సొసైటి అధ్యక్షుడు పిక్కి కొర్లయ్యను ఉత్తారాంధ్ర ఇంచార్జిగా నియమించారు.అలాగే పేర్ల శ్రీనివాస్ కు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా అవకాశం ఇచ్చామనీ జాతీయ మత్స్యకార సంఘ రాష్ట్ర అధ్యక్షులు మోసా అప్పలరాజూ తెలిపారు. వీరు మత్స్యకార సమస్యలపై పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయమత్స్యకార సంఘ జిల్లా మహిళా అధ్యక్షురాలు, నక్కపల్లి జెడ్పిటిసి సభ్యురాలు గోసల కాసులమ్మ,జిల్లా అధ్యక్షుడు కొవిరి వెంకటేష్,వర్కింగ్ అధ్యక్షులు ఎం.జగ్గారావు,నియోజకవర్గ కన్వీనర్ పిక్కి కోదండరావు,మండల అధ్యక్షులు శివ,వర్కింగ్ అధ్యక్షులు ఎస్.అప్పలరాజు, డి.గోపి, బొంది శ్రీను పాల్గొన్నారు.

బొగ్గు లారీ బోల్తా డ్రైవర్ కి తప్పిన ప్రమాదం

జలుమూరు, జనవరి 5, మేజర్‌న్యూస్: జలుమూరు మండలం అంధవరం పంచాయతీ ఉప్పరపేట గ్రామం వద్ద శుక్రవారం బొగ్గు లారీ బోల్తా పడింది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు విశాఖపట్నం నుంచి ఛత్తీస్ ఘడ్ వెళ్తున్న బొగ్గు లారీ జమ్ము వద్ద నుంచి చల్లవానిపేట మీదగా పర్లాకిమిడి నుంచి వెళ్లాల్సి ఉండగా కోమర్తి జంక్షన్ వద్ద తోవ తప్పిపోయింది. ఉప్పరపేట వద్ద ఇటీవల వేసిన గ్రావెల్ రోడ్డు ఉండడంతో గురువారం పక్కకు ఒరిగిపోయింది. ఈ సమయంలో డ్రైవర్ దూకేయడంతో ప్రమాదం తప్పింది.